



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 133 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | బుధవారం 04 ఫిబ్రవరి 2026 | పేజీలు : 12 | వెల : 2/-


## అతిపెద్ద ప్రకృతి వ్యవసాయ క్షేత్రంగా

# ఆంధ్రప్రదేశ్



- ♦ వచ్చే ఐదేళ్లలో 50 లక్షల ఎకరాల్లో సాగు లక్ష్యం ♦ త్వరలోనే రాష్ట్రమంతటా శిక్షణా తరగతులు
- ♦ ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ ఏర్పాటు ♦ లంబసింగిలో కుంకుమ పువ్వు సాగుకు ప్రణాళికలు
- ♦ వ్యవసాయం, అనుబంధ శాఖలపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీని అతిపెద్ద ప్రకృతి వ్యవసాయ క్షేత్రంగా మార్చే కార్యక్రమానికి త్వరలో శ్రీకారం చుట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధికారులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 18 లక్షల మంది రైతులు.. 20 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు వచ్చారని అన్నారు. దీనిని సమర్ధవంతగా అమలు చేస్తూ... 2030-31 నాటికి 40 లక్షల మంది రైతులు, 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సాగు చేపట్టేలా చూడాలని స్పష్టం చేశారు. వ్యవసాయం, అనుబంధ శాఖలపై అధికారులతో సచివాలయంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రసాయన ఎరువుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని, దీంతో రైతులకు పెట్టుబడి వ్యయం తగ్గి, పంట ఉత్పత్తులకు అధిక ధర లభిస్తుందన్నారు. ప్రకృతి సాగు ఉత్పత్తుల నాణ్యత తెలిసేలా సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ సదుపాయం కల్పించాలన్నారు. అలాగే వ్యవసాయ విద్యార్థులు ప్రకృతి సాగు చేయడం ద్వారా దాని వల్ల వచ్చే ఫలితాలను స్వయంగా తెలుసుకునేలా చేయాలన్నారు. ప్రకృతి సాగుకు సంబంధించి ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ వంటివి ఈ ఏడాది ఏప్రిల్ కల్లా వచ్చేలా చూడాలని ఆదేశించారు. అలాగే జూన్ నాటికి రాష్ట్రమంతటా పూర్తి కావాలని ముఖ్యమంత్రి సూచించారు. సుభాష్ పాలేకర్‌తో రాష్ట్రమంతటా ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ తరగతులు నిర్వహిస్తామని సీఎం చెప్పారు. అంతర్జాతీయ, జాతీయ మార్కెట్లో ఏపీ వ్యవసాయ ఉత్పత్తుల వాటా అధికంగా ఉండేలా చూడాలన్నారు.

**ఎల్‌నినో ఎదుర్కొనేలా ప్రణాళికలు**

రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం కారణంగా రైతులు నష్టపోకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని... వర్షాభావ పరిస్థితులు నెలకొనే ప్రాంతాల్లో సంప్రదాయ పంటల స్థానంలో ప్రత్యామ్నాయ పంటలకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఏఐ ఆధారిత క్రాప్ అడ్వయిజరీ 'భారత్ విస్తార్' వంటి వాటిని రాష్ట్రంలోనూ వినియోగించుకోవాలన్నారు. రాయలసీమలో ఒకప్పుడు నీటి సమస్య ఉండేది... సమర్ధ నీటి నిర్వహణతో ఈ ఏడాది ఆ సమస్యను తీర్చాం... అన్ని రిజర్వాయర్లు నింపడంతో సాగునీటికి లోటు లేకుండా చేశామన్నారు. యూఎస్, ఈయూతో ట్రేడ్ ఒప్పందం నేపథ్యంలో రాష్ట్రం నుంచి రొయ్యలు, ఎండుమిర్చి, మామిడి, వరి, ప్రాసెస్డ్ ఫుడ్ ఎగుమతులు పెంచుకునేందుకు మరింత అవకాశం కలిగిందని అధికారులు వివరించగా..., అయితే నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా చూడాలని సీఎం అన్నారు.

**ఇకపై ఆక్వా సాగు నమోదు తప్పనిసరి**

ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కల్టివేషన్, ప్రాసెసింగ్, మార్కెటింగ్... ఇలా అన్ని అంశాలు అంతర్జాతీయ స్థాయిలో మిగతా .. 2లో..

### విమర్శలు ఎదురైనా..


# మా సహనమే గెలిపించింది

## ప్రధాని నరేంద్ర మోదీ



**విశ్వం వాయిస్ న్యూస్ :** అమెరికాతో భారత్ కుదుర్చుకున్న చారిత్రక వాణిజ్య ఒప్పందంపై ఎన్డీఏ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలపై ఎన్ని విమర్శలు వచ్చినా.. సహనంతో ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆ సహనమే ఇప్పుడు దేశానికి మంచి ఫలితాలను తీసుకువచ్చిందన్నారు. అగ్రరాజ్యంతో చేసుకుంటున్న ఈ ఒప్పందం అనుకూలమైన ఆర్థిక వాతావరణాన్ని సృష్టించిందని వెల్లడించారు. వాణిజ్య చర్చలపై ప్రభుత్వ స్థిరమైన వైఖరికి ఇది నిదర్శనమన్నారు. ప్రపంచ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల ఎన్నో దేశాలు వాణిజ్యపరంగా సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ.. భారత్ మాత్రం ప్రయోజనం పొందుతోందన్నారు. దేశంలో మిగతా .. 2లో..

# రాజమహేంద్రవరం శివారులో పెద్దపులి సంచారం..



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం సరిహద్దు గ్రామాల్లో పెద్దపులి సంచారం హడలెత్తిస్తోంది. ఇప్పటికే దాని జాడ కోసం అటవీ అధికారులు జల్లెడ పడుతున్నారు. తాజాగా రాజమహేంద్రవరం శివారు దివాన్ చెరువు వద్ద జాతీయ రహదారిపై పెద్దపులి కనిపించింది. పెద్దపులి సంచరిస్తున్న ఎక్స్‌క్లూజివ్ విజువల్స్ కెమెరాకు చిక్కాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

### మణిపుర్ నూతన సీఎంగా

# యుమ్నం ఖేమ్‌చంద్ సింగ్..



**విశ్వం వాయిస్ న్యూస్ :** మణిపుర్‌లో రాష్ట్రపతి పాలనకు ఏడాది పూర్తి కానున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. కొత్త సీఎంగా భాజపా నేత యుమ్నం ఖేమ్‌చంద్ సింగ్ ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు సమాచారం. మంగళవారం ఆయన భాజపా శాసన సభాపక్ష నేతగా ఎన్నికయ్యారు. అలాగే, మహిళా నేత నెమ్చా కిప్‌జెన్ ఉపముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. మణిపుర్ ప్రస్తుత శాసనసభ పదవీకాలం 2027 వరకు ఉంది. 2023 మే నుంచి జాతుల మధ్య ఘర్షణలతో మణిపుర్ అట్టుడికింది. 250 మందికిపైగా మృతి చెందగా.. వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. ఈ క్రమంలోనే గతేడాది ఫిబ్రవరిలో సీఎం బీరెన్ సింగ్ రాజీనామా చేయడంతో అక్కడ మిగతా .. 2లో..

### తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను

# కాపాడటం ప్రభుత్వ కర్తవ్యం

**శ్రీవారి ప్రసాదం నెయ్యి కల్తీని తీవ్రంగా పరిగణిస్తూ దోషులపై కఠిన చర్యలు**
**స్వల్పకాలిక పరిపాలనా కమిటీని ఏర్పాటు చేసి ఈ అంశాన్ని సమగ్రంగా సమీక్షిస్తాం**
**రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు కొలువైవున్న తిరుమల తిరుపతి దేస్థానం పవిత్రతను కాపాడటం ప్రభుత్వం ప్రథమ కర్తవ్యం అని, శ్రీవారి ప్రసాదం నెయ్యి కల్తీని తీవ్రంగా పరిగణిస్తూ దోషులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఈ అంశాన్ని సమగ్రంగా సమీక్షించి సత్వరమే తుది నివేదికను ప్రభుత్వానికిని సమర్పించేందుకు స్వల్పకాలిక పరిపాలనా కమిటీని ప్రభుత్వం నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్‌తో కలిసి మిగతా .. 2లో..

# ఏపీకి గేమ్ ఛేంజర్‌గా బుల్లెట్ రైళ్లు

- చెన్నై- కోల్‌కతా కారిడార్ నాలుగు లైన్లుగా నిర్మాణం
- శరవేగంగా దక్షిణ కోస్తా జోన్ కార్యాలయ పనులు
- ఏపీలోని రైల్వే ప్రాజెక్టులకు రూ.10,134 కోట్ల కేటాయింపు

రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తగా చేపట్టనున్న బుల్లెట్ రైళ్ల ప్రాజెక్టులు ఏపీకి గేమ్ ఛేంజర్ కానున్నాయని, ఇది రాష్ట్రానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. హైస్పీడ్ రైల్ కారిడార్లు అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయం గణనీయంగా తగ్గిపోతుందన్నారు. బుల్లెట్ రైళ్లలో హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా చెన్నైకి 2.55 గంటల్లో, హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల్లో, బెంగళూరు నుంచి చెన్నైకి 1.13 గంటల్లో చేరుకోవచ్చని మంత్రి వెల్లడించారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రాల వారీగా రైల్వే ప్రాజెక్టులకు జరిపిన కేటాయింపులను ఆయన సోమవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. హైస్పీడ్ రైల్ కారిడార్లు ఆర్థికవృద్ధి కారిడార్లుగా పనిచేస్తాయని.. విద్య, ఆరోగ్యం, వ్యాపార రంగాలను ప్రోత్సహిస్తాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుల తుది మిగతా .. 2లో..

### 4 నెలలుగా నిలిచిన ఒప్పందం..

# అకస్మాత్తుగా ఎలా ఖరారైందో..

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



**విశ్వం వాయిస్ న్యూస్ :** వాణిజ్య ఒప్పందం విషయంలో అమెరికా ఒత్తిడికి ప్రధాని మోదీ లొంగిపోయారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ ఒప్పందం ద్వారా రైతుల కష్టాన్ని అమ్మేశారని విమర్శించారు. "దాదాపు నాలుగు నెలలుగా నిలిచిపోయిన వాణిజ్య ఒప్పందం సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా ఎందుకు ఖరారైందో మనం అర్థం చేసుకోవాలి. ఈ విషయంలో ప్రధానిపై మిగతా .. 2లో..

### అమెరికాతో ఒప్పందం..

# భారత భవిష్యత్తుకు శుభసూచకం

### పీయూష్ గోయల్



**విశ్వం వాయిస్ న్యూస్ :** అమెరికాతో వాణిజ్య ఒప్పందం భారత ఉజ్వల భవిష్యత్తుకు ఒక శుభసూచకమని వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ ఒప్పందాన్ని ప్రధాని మోదీ కొలిక్కి తీసుకొచ్చారని, ఈ విషయంలో దేశమంతా ఆయనకు అభినందనలు చెబుతోందన్నారు. ఈ ఒప్పందంతో పేదలు, రైతులు, మిగతా .. 2లో..

### పెద్దపులి సంచారంపై

# ప్రజలు ఆందోళన చెందనక్కర్లేదు



- బోనులు, ట్రాప్ కెమెరాలు, డ్రోన్లతో అటవీశాఖ అప్రమత్తంగా ఉందని ప్రజలు, రైతులు జాగ్రత్తగా ఉండాలని మంత్రి దుర్గేష్ సూచన
- ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని ప్రజల రక్షణే తమ ప్రాధాన్యత అని మంత్రి దుర్గేష్ వెల్లడి

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం సమీపంలో పెద్ద పులి సంచారంపై ఆందోళన అక్కర్లేదని, పులిని బంధించేందుకు అటవీ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో ట్రాప్, డ్రోన్ కెమెరాలు, బోనులు ఏర్పాటు చేసినట్లు మంత్రి కందుల దుర్గేష్ ప్రజలకు సూచించారు. మంగళవారం కేబినెట్ అనంతరం మంత్రి దుర్గేష్ మిగతా .. 2లో..

# 'ఏఎస్‌సీ అర్జున్' ఆన్‌డ్యూటీ..

## ఇద్దరు నేరస్థుల్ని పట్టించిన రోబో



**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన హ్యూమనాయిడ్ రోబో 'ఏఎస్‌సీ అర్జున్' ఇద్దరు పాత నేరస్థులను పట్టించింది. మంగళవారం రైల్వే పోలీసులు తెలిపిన వివరాలివి. సోమవారం రాత్రి 8.10 గంటల మిగతా .. 2లో..

# పది, ఇంటర్‌లో ప్రతి విద్యార్థి పాసవ్వాలి

**100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం**
**తల్లిదండ్రులు లేని విద్యార్థులకు వేసవి సెలవుల్లోనూ వసతి, భోజన సౌకర్యం**
**మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** పది, ఇంటర్ పరీక్షల్లో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ప్రతి విద్యార్థి పాసవ్వాలని అన్ని హాస్టళ్లలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం వెలగపూడి మిగతా .. 2లో..

### ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై

# జనసేన కమిటీ సుదీర్ఘ విచారణ

**తిరుపతి, విశ్వం వాయిస్ న్యూస్ :** లైంగిక దాడి, మోసం ఆరోపణల నేపథ్యంలో రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌ను జనసేన త్రిసభ్య కమిటీ మంగళవారం సుదీర్ఘంగా విచారించింది. పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు కోడూరుకు వచ్చిన కమిటీ సభ్యులు రమాదేవి, శివశంకర్, వరుణ్.. నేరుగా స్థానిక రాజ్ రెసిడెన్సీలో ఎమ్మెల్యేతో భేటీ అయ్యారు. మధ్యాహ్నం 12 నుంచి రాత్రి 7 గంటల వరకు విచారణ కొనసాగింది. బాధితురాలు చేసిన ఆరోపణలు, వాట్సప్ చాటింగ్ వ్యవహారం, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులపై ఎమ్మెల్యేను మిగతా .. 2లో..

### చట్టాలను పాటించకపోతే..

# దేశం నుంచి వెళ్లిపోండి

### మెటాపై సుప్రీం ఆగ్రహం




**దిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రైవసీ పాలసీ విషయంలో వాట్సప్ మాతృ సంస్థ మెటాపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 'మీరు మా దేశ గోప్యతతో ఆడుకోలేరు. మా డేటాలోని ఒక్క అంకెను కూడా పంచుకోవడానికి మేం అనుమతించం. ఒకవేళ దేశ చట్టాలను పాటించకపోతే భారత్‌ను వీడి వెళ్లొచ్చు' అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు. 2021లో వాట్సప్‌లో మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## మా సహనమే గెలిపించింది

పారిశ్రామిక వృద్ధిని బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని మోదీ పేర్కొన్నారు. కొంతకాలంగా అమెరికాతో జరుగుతున్న వాణిజ్య చర్చల్లో అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. అయినప్పటికీ తమ ప్రభుత్వం వెనకడుగు వేయలేదన్నారు. గత దశాబ్దకాలంలో దేశంలో చాలా మార్పులు వచ్చాయని, పలు సంస్కరణలు మంచి ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందని.. ప్రపంచ వేదికలపై మన ప్రాబల్యం పెరిగిందని వెల్లడించారు. మరికొన్నేళ్లలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ తప్పకుండా నిలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు.

## అతిపెద్ద ప్రకృతి వ్యవసాయ క్షేత్రంగా ఏపీ

కోకో సిటీలో ఉండాలన్నారు. మామిడి, కోకో, జీడిమామిడి, కొబ్బరి తోటల్లో అంతర్ పంటల సాగుకు అవకాశాలు ఉన్నాయని... రైతుల్ని ఆ దిశగా ప్రోత్సహించాలన్నారు. అరటి ఉత్పత్తిలో దేశంలోనే రెండో స్థానంలో ఉన్నప్పటికీ... ఎగుమతుల విషయంలో వెనకబడ్డామని, ఎగుమతులపై దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే, స్థానిక గిరిజనుల భాగస్వామ్యంతో పీపీపీ విధానంలో లంబసింగిలో పెద్దఎత్తున కుంకుమపువ్వు సాగుకు ముందుకొచ్చే సంస్థలకు అనుమతి ఇవ్వాలన్నారు. ఆక్వా సాగు వివరాలను రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. పౌల్ట్రీ రంగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీలకు కోడిగుడ్ల సరఫరా కాంట్రాక్ట్‌ను రైతులకే ఇవ్వాలని సీఎం నిర్దేశించారు. వ్యవసాయం, అనుబంధం రంగాలకు సంబంధించి కేంద్ర పాలసీలకు అనుగుణంగా రాష్ట్ర పాలసీలు ఉండాలని చెప్పారు.

### పంటల ప్రాముఖ్యత తెలిసేలా ఫెస్టివల్స్

కుప్పంలో ఫ్లవర్ ఫెస్టివల్ నిర్వహించినట్టే మన పంటలకు సంబంధించి వివిధ ప్రాంతాల్లో పలు ఫెస్టివల్స్ నిర్వహణకు ఆలోచన చేయాలని, దీంతో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందన్నారు. లాజిస్టిక్ ఖర్చులు తగ్గించడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ విస్తృతం అవుతుందన్నారు. అవసరమైతే కేంద్రంతో మాట్లాడి మన వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ప్రత్యేక రైల్ బోగీలు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. హార్టీకల్చర్, ఆక్వాకు ఏపీ గమ్యస్థానంగా ఉందని... ఈ పంట, శాటిలైట్ సమాచారం ద్వారా దిగుబడి అంచనా వేసి, అందుకు అనుగుణంగా మార్కెటింగ్‌పై దృష్టి పెట్టాలన్నారు. ఫ్రూట్ కవర్లతో మామిడికి మంచి నాణ్యత-ధర వచ్చిందని, జామ, దానిమ్మ వంటి పండ్ల తోటలకు ఈ విధానాన్ని అనుసరించేలా చూడాలని సీఎం చెప్పారు. ఫుడ్ క్లస్టర్ల వారీగా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు ఎంవోయూ కుదుర్చుకున్న సంస్థలు త్వరితగతిన నెలకొల్పేలా సంప్రదింపులు జరపాలన్నారు. త్వరలో మామిడి ప్రాసెసింగ్ యజమానులతో సమావేశం నిర్వహించి, వారి సమస్యలు పరిష్కరిద్దామని సీఎం చెప్పారు.

### పీపీపీ విధానంలో ఫ్లవర్ మార్కెట్

మార్కెట్ యార్డులు ఉన్నచోట రైతు బజార్‌లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట రైతు బజార్లను ఆధునీకరించాలన్నారు. విజయవాడలో పీపీపీ విధానంలో ఫ్లవర్ మార్కెట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు. సమీక్షలో డిజి రైతు బజార్ యాప్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా కూరగాయలను ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసుకునే అవకాశం కలుగుతుంది. అలాగే ఫార్మ్ మిషనరీ కోసం ఏపీఏఐఎంఎస్ యాప్‌ను, కిసాన్ డ్రోన్ యాప్‌ను ప్రారంభించారు. రైతులు తమకు అవసరమైన ట్రాక్టర్లు, డ్రోన్లు, గడ్డికోత మిషన్లు, పవర్ టిల్లర్లు, బేలర్లను బుక్ చేసుకుని సేవలు పొందవచ్చు. రాష్ట్రంలో మొత్తం 9,512 యంత్రపరికరాలను ఇందుకు సిద్ధంగా ఉంచారు. ఇకపై రైతులే నేరుగా ఈ క్రాప్‌ను నమోదు చేసుకునే వెసులుబాటుపై వారికి అవగాహన కల్పించాలని, అలాగే వారి సందేహాలు నివృత్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కాపాడటం ప్రభుత్వ కర్తవ్యం

మంత్రి పయ్యావుల కేశవ్ పాత్రికేయులతో మాట్లాడుతూ నేడు జరిగిన క్యాబినెట్ సమావేశంలో అజండా అంశాలను ప్రక్కనబెట్టి మరీ తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) లడ్డు ప్రసాదంలో ఉపయోగించిన నెయ్యిలో జరిగిన కల్తీలపై ప్రత్యేక దర్యాప్తు బృందం సమర్పించిన నివేదికను సమగ్రంగా పరిశీలించడం జరిగిందన్నారు. ఈ నివేదిక, భారత సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సిబిఐ పర్యవేక్షణలో ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం ద్వారా సమర్పించబడినదన్నారు. సిట్ నుండి ప్రభుత్వానికి రెండు పత్రాలు అందాయని, వాటిలో ఒకటి ఇప్పటికే కోర్టులో దాఖలు చేయబడిన చార్జ్ షీట్, మరొకటి ప్రభుత్వానికి ప్రత్యేకంగా పంపిన 11 పేజీల గోప్య నివేదిక అని తెలిపారు. కోర్టు చార్జ్ షీట్‌ను అధికారికంగా కాగ్నిజెన్సు లోకి తీసుకున్న తర్వాతనే అది ప్రభుత్వానికి మరియు సంబంధిత కక్షిదారులకు అందుబాటులోకి రానుందన్నారు. క్యాబినెట్ ముందు ఈ నివేదికను ఉంచి, అందులో పేర్కొన్న ప్రధాన అంశాలు మరియు తేలిన లోపాలపై విస్తృత స్థాయిలో చర్చ జరిగిందన్నారు. ప్రభుత్వానికి అందిన నివేదిక ప్రకారం, నెయ్యి సరఫరా, టెండర్ నిబంధనల సడలింపు, నాణ్యత లోపాలు మరియు తప్పుడు పత్రాల సమర్పణ వంటి తీవ్రమైన అవకతవకలు చోటుచేసుకున్నట్లు తేలిందన్నారు. సిట్ నివేదిక ప్రకారం, 2019 తర్వాత టిటిడి నెయ్యి కొనుగోలు విధానంలో అనవసరమైన సడలింపులు చేయడం ద్వారా నాణ్యతకు విరుద్ధమైన సరఫరాలు జరగడానికి అవకాశం కల్పించబడిందన్నారు. టెండర్ నిబంధనల్లో రూ.250 కోట్ల టర్నోవర్ షరతును రూ.150 కోట్లకు తగ్గించడం, కనీస పాల ప్రొక్యూర్మెంట్ అనుభవం లేకున్నా అర్హత కల్పించడం వంటి చర్యలు ఉద్దేశపూర్వకంగా చేపట్టబడ్డాయని నివేదిక స్పష్టం చేసిందన్నారు. నెయ్యి నమూనాలను పరిశీలించిన **NDDB-CALF** ల్యాబ్ నివేదికలో పలు సస్పెక్టెడ్ అడల్ట్రెంట్స్ (కల్తీ పదార్థాలు) సోయాబీన్, సన్‌ఫ్లవర్, రేప్‌సీడ్, కాటన్‌సీడ్, ఫిష్ ఆయిల్, బీఫ్ టాలో, లార్డ్ మొదలైనవి ఉన్న అవకాశం ఉన్నట్లు తేలిందన్నారు. ఈ నివేదిక ఆధారంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ రోజు ప్రజా వేదికపై ఈ అంశాన్ని ప్రస్తావించారన్నారు. అదే విధంగా టెండర్ నిబంధనలు ఉద్దేశపూర్వకంగా సడలింపులకు గురయ్యాయని, 2022లో **CFTRI** ల్యాబ్ ఇచ్చిన హెచ్చరికలను పట్టించుకోలేదని, సుమారు రూ.58 లక్షల లీటర్ల వరకు కల్తీ నెయ్యి సరఫరా జరిగినట్లు ఈ నివేదికలో వెల్లడించడం జరిగిందన్నారు. టెండర్‌లో పాల్గొన్న కొంత మంది సంస్థల తప్పుడు పత్రాలు సమర్పించి అర్హత పొందినట్లు స్పష్టమైందన్నారు. నివేదికలో ఏ.వి. ధర్మారెడ్డి, అనిల్‌కుమార్ సింఘాల్, ఓ.బాలాజీ వంటి సీనియర్ అధికారుల పేర్లు ప్రస్తావించబడ్డాయన్నారు. వీరు టెండర్ నిబంధనలను సడలించడం మరియు నాణ్యత నియంత్రణలో విఫలమవడం ద్వారా బాధ్యత వహించాల్సినవారుగా సిట్ నివేదికలో పేర్కొనబడ్డారన్నారు. నివేదికలో పేర్కొన్న దోషులపై తగిన చట్టపరమైన మరియు పరిపాలనాత్మక చర్యలు తీసుకోవాలని క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే, భవిష్యత్తులో ఇలాంటి లోపాలు మరల జరగకుండా సంస్థాగత సంస్కరణలు, నాణ్యత నియంత్రణ వ్యవస్థ బలోపేతం చేపట్టాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ అంశాన్ని సమగ్రంగా సమీక్షించడానికి ఒక స్వల్ప కాలిక పరిపాలన కమిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ కమిటీ నిర్ణీత కాలవ్యవధిలో విచారణ పూర్తి చేసి తుది నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తుందని మంత్రి తెలిపారు. క్యాబినెట్‌లో ముఖ్యమంత్రి పేర్కొన్నట్లుగా, తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడటం ప్రభుత్వ పరమ కర్తవ్యమని, శ్రీవారి సేవలో ఏ భక్తుడి విశ్వాసం, భక్తి, పవిత్రత ఏ విధంగానూ దెబ్బతినకూడదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా, శ్రీవారి క్షేత్ర పవిత్రతను కాపాడుతూ దోషులపై కఠిన చర్యలు తీసుకోవడమే తమ ధ్యేయమని క్యాబినెట్ ఏకగ్రీవంగా అభిప్రాయపడినట్లు ఆయన తెలిపారు.

### తిరుమల నెయ్యి కల్తీపై క్యాబినెట్ లో సుదీర్ఘ చర్చ....మంత్రి కొలుసు పార్థసారధి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నేడు జరిగిన క్యాబినెట్ సమావేశంలో, ముందుగా నిర్ణయించబడిన అజెండా అంశాలన్నింటినీ పక్కన పెట్టి, కోట్లాది మంది హిందువుల మనోభావాలను గౌరవిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన అంశంపై సుదీర్ఘ చర్చ జరిగిందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవంగా భావించే శ్రీ వెంకటేశ్వర స్వామివారి సన్నిధిలో చోటుచేసుకున్న నెయ్యి కల్తీ ఘటనపై సిబిఐ సమర్పించిన నివేదికను ముఖ్యమంత్రి గారు సమావేశంలో ఉంచి, దాని పై సుమారు మూడు గంటలపాటు చర్చ నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామివారి పవిత్రతను కాపాడటం, హిందూ భక్తుల విశ్వాసాన్ని రక్షించటం ప్రభుత్వ ధర్మమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారన్నారు. సిబిఐ నివేదికలో పేర్కొన్న అంశాలపై ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చ జరగగా, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో సహా మంత్రులు అందరూ తమ తమ అభిప్రాయాలను వివరించారన్నారు. తిరుమల పవిత్రతను కాపాడేందుకు మరియు దోషులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని క్యాబినెట్ ఏకగ్రీవంగా అంగీకరించిందని మంత్రి తెలిపారు.

### రాజకీయ కోణంలో వక్రీకరించే ప్రయత్నాలను నిరసిస్తున్నాం... : మంత్రి నాదెండ్ల మనోహర్

తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతకు భంగం కలిగించిన నెయ్యి కల్తీ వ్యవహారంపై విస్తృత చర్చ నేటి క్యాబినెట్ సమావేశంలో జరిగిందని రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో సహా మంత్రులందరూ భక్తుల మనోభావాలను కాపాడే దిశగా స్పష్టమైన అభిప్రాయాలను వ్యక్తం చేశారన్నారు. ఈ అంశాన్ని రాజకీయ కోణంలో వక్రీకరించే ప్రయత్నాలను నిరసిస్తూ, ప్రజలకు వాస్తవాలను పారదర్శకంగా తెలియజేయాలనే నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. సమావేశానికి గౌరవ అడ్వకేట్ జనరల్‌ని ఆహ్వానించి చట్టపరమైన సలహాలు పొందడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి గారు భక్తుల విశ్వాసం దెబ్బతినకుండా ఉండేందుకు ప్రభుత్వం నిజాయితీగా వ్యవహరించాలనే దృఢసంకల్పాన్ని వ్యక్తం చేశారన్నారు. గత ప్రభుత్వ కాలంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అంశాలను బయటపెట్టి, ప్రస్తుతం ప్రభుత్వం నెయ్యి నాణ్యతపై పలు మార్లు ల్యాబ్ టెస్టులు నిర్వహిస్తూ పారదర్శకతతో చర్యలు తీసుకుంటోందని వివరించారు. భవిష్యత్తులో ఎవరు తప్పు చేసినా వారిపై కఠిన చర్యలు తప్పవని, శ్రీవారి పవిత్రతను కాపాడటమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని క్యాబినెట్ ఏకాభిప్రాయంగా నిర్ణయించిందని ఆయన తెలిపారు.

### సృష్టికి విరుద్ధంగా పాలు లేకుండా నెయ్యిని తయారు చేశారు.. : మంత్రి సత్యకుమార్ యాదవ్

తిరుమల తిరుపతి దేవస్థానం కల్తీ నెయ్యి విషయంలో భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా గత ప్రభుత్వ పాలకులు వ్యవహరించారని, రూ.250 కోట్ల అవినీతి కుంభకోణంతో పాటు పవిత్రతను నాశనం చేసినట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలంలో 2022లో సిఎఫ్టిఆర్ఐ ఇచ్చిన హెచ్చరికలను దాచిపెట్టి, టెండర్ నిబంధనల్లో ఉద్దేశపూర్వక సడలింపులు చేసి తెలియని సంస్థలకు అనుకూలం కల్పించారన్నారు. సృష్టికి విరుద్ధంగా అసలు పాలే లేకుండా రసాయనాలను ఉపయోగించి తయారు చేసిన నెయ్యిని ఉపయోగించడం ద్వారా భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆలయ పవిత్రతను దెబ్బతీసిన చర్యలు, అన్యమత ప్రచారం, డిక్లరేషన్ నిబంధనల ఉల్లంఘన, బ్రహ్మోత్సవాల సంప్రదాయాల పట్ల నిర్లక్ష్యం వంటి అంశాలు గత పాలనలో చోటుచేసుకున్నాయన్నారు. ప్రస్తుతం సిబిఐ ఇచ్చిన 11 పేజీల నివేదికపై విస్తృత చర్చ జరగగా, ఎవరు ఎంత పెద్ద స్థాయిలో ఉన్నా దోషులను ఉపేక్షించకూడదని క్యాబినెట్ ఏకగ్రీవంగా నిర్ణయంతీసుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు.

## ఏపీకి గేమ్ ఛేంజర్‌గా బుల్లెట్ రైళ్లు

ఎలైన్‌మెంట్ ఖరారు, డీపీఆర్ తయారీ జరుగుతోందని వెల్లడించారు. అహ్మదాబాద్-ముంబయి మధ్య తొలి ప్రాజెక్ట్ చేపట్టామని, ఇందులో అనుభవం సాధించడంతో రెండో దశలో దేశవ్యాప్తంగా ఏడు ప్రాజెక్టులు చేపట్టినట్లు చెప్పారు. ఈ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణిస్తాయని, ఇవన్నీ ఎలివేటెడ్ కారిడార్లు కావడంతో కింద ప్రజలు తిరిగేందుకు ఇబ్బందులు ఉండవని చెప్పారు. 2026-27 బడ్జెట్‌లో ఏపీలోని రైల్వే ప్రాజెక్టులకు రూ.10,134 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 2009-14 మధ్య కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి రాష్ట్రానికి ఏటా రూ.886 కోట్ల చొప్పున కేటాయింపులు ఉండగా, ఈసారి బడ్జెట్‌లో దానికంటే 11 రెట్లు అధికంగా నిధులు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు.

### ఏపీ, ఒడిశాల్లో 3,4 లైన్లు

కోల్‌కతా నుంచి చెన్నై వరకు ఉన్న మార్గమంతా నాలుగు లైన్ల కారిడార్‌గా మార్చనున్నాం. ఇందులో భాగంగా ఏపీ, ఒడిశాలో పూర్తిగా మూడు, నాలుగో లైన్లు నిర్మిస్తాం.

ప్రస్తుతం ఏపీలో రూ.92,649 కోట్ల ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆయా రైల్వే ప్రాజెక్టుల పనులు వేగంగా చేస్తున్నాం.

అమృత్ స్టేషన్ పథకం కింద ఏపీలో 73 స్టేషన్లలో పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయి. వీటిలో సూళ్లూరుపేట, రాయనపాడు, కాకినాడ టౌన్, మంగళగిరి, తుని స్టేషన్ల పనులు పూర్తయ్యాయి.

ప్రస్తుతం ఏపీ మీదుగా 8 జతల వందేభారత్ రైళ్లు, మరో 8 జతల అమృత్ భారత్ రైళ్లు నడుపుతున్నాం.

రాష్ట్రంలో 100 శాతం రైల్వే లైన్లు విద్యుదీకరణ చేశాం. 2014 తర్వాత నుంచి 1,949 కి.మీ. లైన్లు విద్యుదీకరించాం.

2014 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో దాదాపు 1,700 కి.మీ. మేర ట్రాక్స్ నిర్మించాం. ఇది శ్రీలంకలోని రైల్ నెట్‌వర్క్ కంటే ఎక్కువ.

ప్రమాదాలు నియంత్రించే కవచ్‌ను 130 కి.మీ. మేర ఏర్పాటు చేశాం. 2,507 కి.మీ.ల్లో ఏర్పాటుకు టెండర్లు, పనుల దశలో ఉన్నాయి. మరో 3,137 కి.మీ.ల్లో పనులు మంజూరు కావాల్సి ఉంది.

### వేగంగా రైల్వే జోన్ పనులు

విశాఖపట్నంలో దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయ పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కొత్త జోన్ ఏర్పాటైనప్పుడు వేరొక జోన్ నుంచి సిబ్బంది, కంట్రోల్, కమాండ్, టైమ్‌టేబుల్.. ఇలా అన్నీ మారతాయని, అనేక ఆపరేషన్ అంశాలు ఉంటాయని చెప్పారు. గతంలో కొత్త జోన్ కార్యాలయ పనులకు 3, 4 ఏళ్లు పట్టేదని, విశాఖలో జోన్ కార్యాలయ పనులు మాత్రం శరవేగంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ వివరాలను ఎప్పటికప్పుడు కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడికి తెలియజేస్తున్నామన్నారు.

### గంటలో అమరావతి నుంచి హైదరాబాద్

హైస్పీడ్ రైల్ కారిడార్లు సిద్ధమై, బుల్లెట్ రైళ్లు పరుగులు పెడితే.. కేవలం గంటలోనే అమరావతి నుంచి హైదరాబాద్ చేరుకోవచ్చు. అమరావతి నుంచి చెన్నైకి రెండు గంటల్లో వెళ్లిపోవచ్చు.

కర్నూలు నుంచి హైదరాబాద్‌కు 45 నిమిషాల్లో చేరుకోవచ్చు. కర్నూలు నుంచి బెంగళూరుకు 80 నిమిషాల ప్రయాణమే.

అనంతపురం నుంచి హైదరాబాద్‌కు 90 నిమిషాలు, అనంతపురం నుంచి బెంగళూరుకు కేవలం 45 నిమిషాల్లో చేరుకోవచ్చు.

చెన్నై- బెంగళూరు కారిడార్‌లో చిత్తూరు నుంచి చెన్నైకు 30 నిమిషాలు, చిత్తూరు నుంచి బెంగళూరుకు 45 నిమిషాలు ప్రయాణిస్తే చేరుకోవచ్చు.

## అకస్మాత్తుగా ఎలా ఖరారైందో..

తీవ్ర ఒత్తిడి ఉంది. అమెరికాలో వ్యాపారవేత్త అదానీపై కేసు వంటి వ్యవహారాలు దీనికి కారణం. వాణిజ్య ఒప్పందం విషయంలో ప్రధాని రాజీ పడ్డారు. రైతుల కష్టాన్ని, మొత్తం దేశాన్నే అమ్మేశారు" అని రాహుల్ విమర్శలు చేశారు. అంతకుముందు భారత సైన్యం మాజీ అధిపతి ఎం.ఎం.నరవణె రాసిన ఆత్మకథలోని అంశాలపై లోక్‌సభలో రెండో రోజూ గందరగోళం కొనసాగింది. ప్రభుత్వం తనను మాట్లాడనివ్వడం లేదని రాహుల్ ఆరోపించారు. చరిత్రలో మొదటిసారి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడేందుకు ఓ ప్రతిపక్ష నేతకు అనుమతి ఇవ్వలేదన్నారు. ఎం.ఎం.నరవణె రాసిన ఆత్మకథను ఉటంకిస్తూ తాను ప్రస్తావించిన అంశాలతో కూడిన కథనం ప్రతిని రాహుల్ ధ్రువీకరించారు. స్పీకర్ ఆదేశాలను గుర్తుచేస్తూ.. ఆ కథనం కాపీని అథెంటికేట్ చేసినట్లు చెప్పారు. ఎంపీలు ఏదైనా డాక్యుమెంట్‌ను ధ్రువీకరించాలంటే.. తమకు తెలిసినంత వరకు అందులోని విషయాలు సరైనవేనని పేర్కొంటూ సంతకం చేసిన కాపీని సమర్పించాల్సి ఉంటుంది.

## యుమ్నం ఖేమ్‌చంద్ సింగ్..

రాష్ట్రపతి పాలన విధించిన విషయం తెలిసిందే. బీరెన్ సింగ్ రాజీనామాతో ఏడాది కాలంగా సీఎం పోస్టు ఖాళీగా ఉండటంతో... తాజా పరిణామాల నేపథ్యంలో కొత్త సీఎంగా ఖేమ్‌చంద్ బాధ్యతలు చేపట్టేందుకు రంగం సిద్ధమవుతోంది. మణిపుర్ అసెంబ్లీలో మొత్తం 60 స్థానాలు ఉన్నాయి. ప్రస్తుతం 37 మంది భాజపా ఎమ్మెల్యేలు ఉన్నారు. నేషనల్ పీపుల్స్ పార్టీ నుంచి ఆరుగురు, కాంగ్రెస్, నాగా పీపుల్స్ ఫ్రంట్‌ల నుంచి ఐదుగురు చొప్పున, కుకీ పీపుల్స్ అలయన్స్ నుంచి ఇద్దరు, జేడీయూ నుంచి ఒకరు, ముగ్గురు స్వతంత్రులు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. ఒక స్థానం ఖాళీగా ఉంది.

## భారత భవిష్యత్తుకు శుభసూచకం

యువత, మత్స్యకారులకు అపారమైన అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. దేశ ప్రయోజనాల విషయంలో రాజీపడకుండా.. పోటీదారులతో పోలిస్తే భారత్ మెరుగైన ఒప్పందాన్ని సాధించిందన్నారు. "అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై పార్లమెంటులో ప్రకటన చేద్దామని భావించాను. కానీ.. రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ గందరగోళ పరిస్థితులను సృష్టించింది. ఈ ఒప్పందంపై దేశాన్ని తప్పుదోవ పట్టించేందుకు ఆయన యత్నిస్తుండటం విచారకరం. దేశ ప్రగతితో ఆయనకు ఎలాంటి సంబంధం లేదు. ఈ ఒప్పందంలో మన దేశ వ్యవసాయ, పశు సంవర్ధక, పాడి పరిశ్రమల ప్రయోజనాలను ప్రధాని మోదీ పరిరక్షించారు. ట్రంప్‌తో ఉన్న సత్సంబంధాల కారణంగా రెండు దేశాల మధ్య మంచి ఒప్పందం కుదిరింది. ప్రతీకార సుంకాలను విధించింది అమెరికానే కాబట్టే.. సుంకాల తగ్గింపునకు సంబంధించిన ప్రకటన కూడా ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ నుంచే వచ్చింది. ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన తుది వివరాలను ఖరారు చేస్తున్నాం. త్వరలో సంయుక్త ప్రకటన విడుదల చేస్తాం" అని వెల్లడించారు.

## ప్రజలు ఆందోళన చెందనక్కర్లేదు

ఈ విషయమై జిల్లా అటవీ శాఖ అధికారితో ఫోన్ లో మాట్లాడారు. పులి సంచారానికి సంబంధించిన తాజా సమాచారాన్ని అడిగి తెలుసుకుని పరిస్థితిని పర్యవేక్షించారు. గత కొన్ని రోజులుగా తొర్రేడు, సీతానగరం సమీపంలో పులి సంచరిస్తుందని, దాని ఆనవాళ్లు గుర్తించామని, త్వరలోనే పట్టుకుంటామని అధికారి చెప్పారన్నారు. గతంలో ఇదే ప్రాంతంలో ఒకసారి పులి సంచారం చేసిందని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. తగిన జాగ్రత్తలు తీసుకొని త్వరితగతిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలను అప్రమత్తం చేసేందుకు తక్షణమే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వెంటనే సంబంధిత ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అటవీ శాఖ పులిని పట్టుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని ఈ సందర్భంగా పెద్దపులి పట్టుబడేంత వరకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఒంటరిగా వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లొద్దని, రాత్రి సమయాల్లో పశువుల పాక చుట్టూ ఎక్కువ కాంతినిచ్చే దీపాలు ఏర్పాటు చేసుకోవాలని మంత్రి దుర్గేష్ సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని, ప్రజల రక్షణే తమ ప్రాధాన్యత అని మంత్రి దుర్గేష్ తెలిపారు. త్వరితగతిన పులిని పట్టుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నట్లు మంత్రి దుర్గేష్ ప్రజలకు భరోసానిచ్చారు.

## 'ఏఎస్‌సీ అర్జున్' ఆన్‌డ్యూటీ..

సమయంలో స్టేషన్ ప్రాంగణంలో రోబో విధుల్లో ఉంది. నేరస్థుల వివరాలు అప్‌లోడ్ చేసి ఉండడంతో... స్టేషన్‌లో సంచరించే అనుమానితుల ఫొటోలు తీసి, ముఖ ఆధారిత గుర్తింపు ద్వారా సరిపోల్చుతుంది. అలా ఇద్దరు అనుమానితులను గుర్తించి... సీసీ టీవీ ఫుటేజీ వివరాలను సిబ్బంది, హెడ్‌కానిస్టేబుల్ బీఎస్ నారాయణకు అందించింది. ఆయన వెంటనే సబ్‌ఇన్‌స్పెక్టర్ వి.కీర్తిరెడ్డి, నేర నియంత్రణ సిబ్బందిని అప్రమత్తం చేశారు. దీంతో పోలీసులు స్పందించి పాతనేరస్థులైన శివ, బంగారును అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఎలాంటి ప్రయాణ టికెట్ లేదని నిర్ధారించారు. వారిపై రాయగడ పోలీస్‌స్టేషన్ పరిధిలో అనేక కేసులు ఉన్నట్టు గుర్తించారు. వారిపై కేసు నమోదు చేసి, రాయగడ పోలీసులకు సమాచారం అందించారు. ఈ సందర్భంగా రైల్వే డీఆర్‌ఎం లలిత్‌బోహ్రా మాట్లాడుతూ... పాత నేరస్థుల్ని గుర్తించడంలో ఏఐ ఆధారిత రోబో సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు.

## దేశం నుంచి వెళ్లిపోండి

గోప్యతా విధానానికి సంబంధించిన ఓ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. తమ వాణిజ్య ప్రయోజనాల కోసం వాట్సప్ వినియోగదారుల డేటాను మెటాతో పంచుకుంటోందని.. ఇది దోపిడీ కిందకే వస్తుందని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ.. మెటాను హెచ్చరించారు. కొన్నిసార్లు మెటా విధానాలను అర్థం చేసుకోవడానికి తాము కూడా ఇబ్బందిపడతామన్నారు. ఒకసారి తనకు ఓ వైద్యుడు వాట్సప్‌లో మందుల ప్రిస్క్రిప్షన్ పంపితే.. దానికి సంబంధించిన ప్రకటనలే ఫోన్‌లో కనిపించాయన్నారు. ఇక దేశంలోని లక్షలాదిమంది పేద, చదువురాని ప్రజలు ఈ విధానాలను ఎలా అర్థం చేసుకుంటారని ప్రశ్నించారు. 2021 జనవరిలో వాట్సప్ కొత్త ప్రైవసీ పాలసీని తీసుకొచ్చింది. దీని ప్రకారం.. యూజర్లు వాట్సప్ బిజినెస్ అకౌంట్లతో జరిపే సంభాషణకు సంబంధించిన సమాచారాన్ని ఫేస్‌బుక్‌తో పంచుకొనేందుకు అనుమతి లభిస్తుంది. కొత్త పాలసీకి అంగీకరించని వారి ఖాతాలను రద్దు చేస్తామని తొలుత హెచ్చరించింది. కానీ, దీనిపై తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తమైంది. ఇది వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమేనని అభ్యంతరాలు వచ్చాయి. దీనిపై జోక్యం చేసుకొన్న కేంద్ర ప్రభుత్వం వెంటనే పాలసీ అమలును నిలిపివేయాలని ఆదేశించింది. ఐటీ చట్టంలోని నిబంధనలకు ఈ కొత్త పాలసీ పూర్తి విరుద్ధంగా ఉందని తేల్చి చెప్పింది.

## పది, ఇంటర్‌లో ప్రతి విద్యార్థి పాసవ్వాలి

సచివాలయంలో సోషల్ వెల్ఫేర్ డీడీలతో మంత్రి జూమ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసే అంశంపై మంత్రి సమీక్ష చేశారు. ముందుగా గత ఏడాది పరీక్ష ఫలితాలను జిల్లాల వారీగా జిల్లాల వారీగా మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అన్ని హాస్టల్స్ లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి, అందుకనుగుణంగా యాక్షన్ ప్లాన్ రూపొందించి విద్యార్థులను సన్నద్ధం చేయాలి. విద్యార్థులు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో గుర్తించి వారికి ట్యూటర్ల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. విద్యార్థుల చేత రైజింగ్ స్టార్, షైనింగ్ స్టార్ పుస్తకాలు చదివించాలి. విద్యార్థులకు వార్డెన్ లు కెరీర్ గైడెన్స్ ఇవ్వాలి, ఎంసెట్, ఐఐటీ నీట్ కి దరఖాస్తు చేయించాలి. తల్లిదండ్రులు లేని విద్యార్థులకు వేసవి సెలవుల్లోనూ ప్రతి జిల్లాలో ఒక చోట వసతి, భోజన సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టాలి. మెనూ, వార్డెన్ ల పనితీరు, పారిశుద్ధ్య నిర్వహణపై ఐవిఆర్ఎస్ ద్వారా విద్యార్థుల నుంచి అభిప్రాయాల సేకరిస్తున్నాం. విద్యార్థుల సంతృప్తి పెంపే లక్ష్యంగా వార్డెన్ల పనితీరు, పారిశుధ్య నిర్వహణ ఉండాలి. విద్యార్థుల ఆరోగ్యం భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో ఔట్సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా శానిటేషన్ వర్కర్స్ నియమిస్తున్నాం. అన్ని హాస్టల్లలో ఆర్వో ప్లాంట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. పీఎం అజయ్ కింద రాష్ట్రంలో 26 నూతన హాస్టళ్లు నిర్మిస్తున్నాం. నిర్మాణ పనుల్ని డీడీలు పర్యవేక్షించాలని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అధికారుల్ని ఆదేశించారు. ఈ సమీక్షలో సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ IAS బి.లావణ్య వేణి, అన్ని జిల్లాల డిప్యూటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## జనసేన కమిటీ సుదీర్ఘ విచారణ

కమిటీ సభ్యులు ప్రశ్నించారు. ఎమ్మెల్యే శ్రీధర్ తన వాదనను కమిటీ ముందు సవివరంగా వినిపించారు. ఎమ్మెల్యేనే కాకుండా పార్టీలో క్రియాశీలకంగా ఉన్న సుమారు 40 మంది ఎంపిక చేసిన నాయకులు, కార్యకర్తలను కమిటీ పిలిపించి విచారించింది. ఎమ్మెల్యే ప్రవర్తన, తాజా పరిణామాలపై వారి నుంచి సమాచారం సేకరించింది. విచారణ అనంతరం బయటకు వచ్చిన ఎమ్మెల్యే శ్రీధర్ మీడియాతో మాట్లాడారు. 'నాపై వచ్చిన ఆరోపణలకు, అసెంబ్లీ సమయంలో జరిగిన వాట్సప్ చాటింగ్‌పై కమిటీకి పూర్తి వివరణ ఇచ్చా. పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటా. నమోదైన కేసులను చట్టపరంగానే ఎదుర్కొంటా'నని స్పష్టం చేశారు.

# ఎడిటర్ వాయిస్

## 'సేన'కు సుస్థీ.. ఎందుకిలా..?

జనసేన పార్టీకి సుస్థీ చేసిందా? నాయకులు స్పందించడం లేదా? అధినేత ముందుకు వస్తే తప్ప.. నాయకులు రియాక్ట్ కావడం లేదా? అంటే.. ఔననే సమాధానమే వినిపిస్తోంది. జనసేన పార్టీకి సుస్థీ చేసిందా? నాయకులు స్పందించడం లేదా? అధినేత ముందుకు వస్తే తప్ప.. నాయకులు రియాక్ట్ కావడం లేదా? అంటే.. ఔననే సమాధానమే వినిపిస్తోంది. గత కొన్నాళ్లుగా కూడా ఈ వ్యవహారం చర్చకు వస్తోంది. జనసేనలో తీవ్ర అసంతృప్తి రాజ్యమేలుతోందని.. నాయకులు ఎవరికి వారు గా వ్యవహరిస్తున్నారని కూడా వాదన వినిపిస్తోంది. ముఖ్యంగా పార్టీ కీలక నాయకుడు బొలిశెట్టి సత్యనారా యణ కూడా ఇటీవల పార్టీ పరిస్థితిపై స్పందించారు.

నాయకుల మధ్య సమన్వయ లోపం కనిపిస్తోందన్నారు. అదేసమయంలో పార్టీని ముందుకు తీసుకువెళ్లే క్రమంలోనూ నాయకులు సహకరించడం లేదన్నారు. దీనికి ప్రధాన కారణం నామినేటెడ్ పదవుల్లోనూ ప్రభుత్వంలోనూ తమకు ఆశించిన విధంగా ప్రాధాన్యం దక్కడం లేదన్నది బొలిశెట్టి చెప్పిన మాట. ఈ దిశగా కార్యాచరణ చేపట్టాల్సిన అవసరం కూడా ఉందన్నారు. అయితే.. ఇది ఇప్పట్లో సాధ్యమయ్యేనా? అనేది ప్రశ్న.

ఇక, తాజాగా పవన్ కల్యాణ్ సైతం నాయకులు, మంత్రులపైనా ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తు తం జరుగుతున్న పరిణామాలపై ఎందుకు స్పందించడం లేదని వ్యాఖ్యానించారు. అన్నీ తానే చూసుకోవాలంటే.. సాధ్యమేనా అని కూడా నిలదీశారు. అయితే.. వాస్తవానికి ఆది నుంచి కూడా జనసేన నాయకు లు పవన్ చెప్పినప్పుడే స్పందిస్తున్నారు. ఎందుకంటే.. గతంలో పార్టీ చెప్పకుండా స్పందించిన సమ యంలో వివాదాలు కొని తెచ్చుకున్నట్టు అయింది.

ఈ క్రమంలోనే పవన్ ఆదేశాల మేరకు.. పార్టీ ఇచ్చిన ప్రకటన మేరకు మాత్రమే నాయకులు రియాక్ట్ అవు తున్నారు. ఈ పరిణామాలకు తోడు క్షేత్రస్థాయిలో కూటమి పార్టీల మధ్య కలివిడి కూడా అంతంత మాత్రం గానే ఉంది. దీంతో క్షేత్రస్థాయి పరిస్థితిలోనే నాయకుల మధ్య స్థిరమైన పాలిటిక్స్ నడవడం లేదు.



ఈ వ్యవహారాన్ని ముందుగా చక్కదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడు మాత్రమే జనసేనలో నాయకులు యాక్టివ్ అవుతారని పరిశీలకులు చెబుతున్నారు.

ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# క్రైమ్ వాయిస్

## జగిత్యాలలో రోడ్డు ప్రమాదం.. నలుగురి మృతి



**జగిత్యాల, విశ్వం వాయిస్ న్యూస్ :** ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడిన ప్రమాదంలో నలుగురు వ్యవసాయ కూలీలు మృతి చెందిన ఘటన జగిత్యాల జిల్లాలో మంగళవారం రాత్రి జరిగింది. వ్యవసాయ కూలీలు పసుపుకోతకు వెళ్లి తిరిగి వస్తుండగా.. మల్లాపూర్ మండలం ముగిలిపేట వద్దకు రాగానే ట్రాక్టర్ అదుపుతప్పి నీటి గుంతలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు కూలీలు మృతి చెందగా, పలువురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

### తల, మొండెం వేరు..

## యువకుడి మృతిపై అనుమానాలు

**ఆకివీడు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన ఆకివీడు మండలంలోని కుప్పనపూడి శివారు తాళ్లకోడులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆకివీడుకు చెందిన నమ్మి రాంబాబు (22), తన అమ్మమ్మ సింహాచలంతో కలిసి నివాసం ఉంటున్నాడు. పెయింటింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆకివీడులో ఉంటూ తాళ్లకోడులో ఇల్లు నిర్మించుకుంటున్నాడు. ఈ క్రమంలో కొత్తగా నిర్మిస్తున్న ఇంట్లో లైట్లు వేసి ఉన్నాయని సమీపంలో ఉండేవారు సమాచారం ఇవ్వడంతో మంగళవారం సింహాచలం కొత్త ఇంటికి వెళ్లి తలుపు తీసి చూడగా అక్కడ మొండెం, తల వేరైపోయిన స్థితిలో రాంబాబు మృతదేహం ఉంది. పక్కనే చీర వేలాడుతూ కనిపించింది. మృతదేహం కుళ్లిపోయి దుర్వాసన వస్తోంది. దీంతో మృతుడి అమ్మమ్మ పోలీసులకు సమాచారం అందించింది. ఘటనాస్థలాన్ని సీఐ జగదీశ్వరరావు, ఎస్సై హనుమంత నాగరాజు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాంబాబు గత నెల 14 నుంచి కనిపించట్లేదని సింహాచలం పోలీసులకు తెలిపారు. దీంతో రాంబాబు ఆత్మహత్య చేసుకున్నాడా? లేదా ఎవరైనా అతడిని హత్య చేశారా? అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

### కుటుంబంతో సహా..


## హైకోర్టు లాయర్ ఆత్మహత్యాయత్నం



**రాంచీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కుటుంబంతో సహా ఝార్ఖండ్ హైకోర్టు లాయర్ ఆత్మహత్యకు యత్నించిన ఘటన రాంచీలోని అశోక్ నగర్‌లో చోటుచేసుకుంది. ఈ ఘటనలో చార్టర్డ్ అకౌంటెంట్ అయిన ఆమె కుమారుడు మరణించగా.. లాయర్, ఆమె కుమార్తె పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఝార్ఖండ్ హైకోర్టులో లాయర్‌గా విధు లు నిర్వహిస్తున్న స్నేహ అఖౌరి తన కుమారుడు, కుమార్తెతో అశోక్‌నగర్‌లో నివసిస్తున్నారు. ఆమె కుమారుడు మిహిర్ కోల్‌కతాలో చార్టర్డ్ అకౌంటెంట్‌గా ఇటీవలే ఉద్యోగంలో చేరగా.. కుమార్తె రాంచీలోని ఓ పాఠశాలలో చదువుకుంటోంది. ఇటీవల కోల్‌కతా నుంచి రాంచీకి వచ్చిన మిహిర్ సోమవారం తమ ఇంట్లో ఉరివేసుకోగా.. లాయర్, ఆమె కుమార్తె విషం తీసుకొని ఆత్మహత్యకు యత్నించారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకొన్న పోలీసులు ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా మిహిర్ అప్పటికే మృతిచెంది ఉన్నాడు. అపస్మారక స్థితిలో ఉన్న లాయర్‌ను, ఆమె కుమార్తెను పోలీసులు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉంది. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు. ఆర్థికసమస్యల కారణంగానే లాయర్ కుటుంబం ఆత్మహత్యకు యత్నించినట్టు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పోలీసులు వెల్లడించారు.

## అనంతపురం జిల్లాలో దారుణం..

### అంగన్వాడీ టీచర్, కుమారుడి హత్య



**శింగనమల, విశ్వం వాయిస్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. శింగనమల మండలం తరిమెలలో అంగన్వాడీ టీచర్ యల్లమ్మ(38), ఆమె కుమారుడు చిన్నా (22) హత్యకు గురయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లప్ప అనే వ్యక్తికి ఇద్దరు భార్యలు ఉన్నారు. అతడి రెండో భార్య యల్లమ్మ. ఆమె అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తున్నారు. నల్లప్ప ఇటీవల మృతి చెందడంతో ఆస్తి విషయంలో ఆయా కుటుంబాల మధ్య తీవ్ర స్థాయిలో తగాదాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో మొదటి భార్య కుమారులే యల్లమ్మ, ఆమె కుమారుడిని హత్య చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం శింగనమల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

### సర్పంచి పదవిపై వ్యామోహం..

## కన్నబిడ్డపై కర్కశం

### ముగ్గురు పిల్లలుంటే పోటీ చేయలేనని ఓ కుమార్తెను హత్య చేసిన తండ్రి



**ఎడపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** సర్పంచి పదవిపై కాంక్ష.. అతన్ని కర్కోటకుడిగా మార్చింది. ముగ్గురు పిల్లలు ఉంటే పోటీలో నిలిచేందుకు అర్హత కోల్పోతానని భావించి.. ఓ చిన్నారిని నీటిలో పడేసి హత్యకు పాల్పడ్డాడు. సోమవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి ఠాణాలో సీపీ సాయిచైతన్య ఈ కేసు వివరాలను వెల్లడించారు. ఎడపల్లి మండలం ఏఆర్పీక్యాంపు శివారులో గత నెల 29న డి46 సాగునీటి కాల్వలో ఓ బాలిక మృతదేహం తేలియాడుతూ కనిపించింది. శరీరంపై గాయాలు ఉండటంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాలిక చిత్రాన్ని సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయగా.. కానిస్టేబుల్ సుధీర్ పోస్టును మహారాష్ట్రలోని ముఖేడ్ తాలూకా కెరూర్ గ్రామంలో ఉంటున్న అతని బంధువులు చూసి గుర్తుపట్టారు. పోలీసులు అక్కడికి వెళ్లి విచారణ చేపట్టగా.. దిగ్భ్రాంతికర విషయాలు తెలిశాయి. కెరూర్‌కు చెందిన పాండురంగకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. గ్రామంలోనే క్షౌర వృత్తి చేస్తుంటాడు. త్వరలో పంచాయతీ ఎన్నికలు జరగనుండటంతో సర్పంచిగా పోటీ చేయాలని ఆశపడ్డాడు. అయితే మహారాష్ట్రలో నిబంధనల ప్రకారం.. ముగ్గురు పిల్లలు ఉంటే ఎన్నికల్లో పోటీకి అనర్హులవుతారని, ఒక బిడ్డను తనకు ఇచ్చేయాలని ప్రస్తుత గ్రామ సర్పంచి షిండే గణేశ్ పాండురంగకు సూచించాడు. దీంతో అతను తన కుమారుడి జనన ధ్రువీకరణపత్రంలో షిండేకు జన్మించినట్లుగా మార్పులు చేసి దత్తత ఇచ్చేయాలని ప్రయత్నించాడు. ఇందుకు పుణె కార్పొరేషన్ కార్యాలయానికి సైతం వెళ్లినా పని కాలేదు. దీంతో ఒక బిడ్డను చంపేసి తప్పిపోయినట్లుగా చెప్పి పోటీ చేయాలని భావించాడు. పథకం ప్రకారం తన పెద్దకుమార్తె ప్రాచి(6)ని ద్విచక్రవాహనంపై కెరూర్ నుంచి సుమారు 60 కి.మీ. దూరంలోని ఏఆర్పీక్యాంపు శివారుకు తీసుకొచ్చాడు. ఆమె ప్రాథేయపడుతున్నా వినకుండా నిర్దాక్షిణ్యంగా డి46 కాల్వలో పడేసి వెళ్లిపోయాడు. ఒకసారి ముగ్గురు పిల్లలు పుట్టిన తరువాత వారు చనిపోయినా, తప్పిపోయినా ఎన్నికల్లో అనర్హులేనని పూర్తి నిబంధనలు తెలుసుకోకుండా అభంశుభం తెలియని కుమార్తెను కడతేర్చాడు. నిందితులు పాండురంగ, షిండే గణేశ్‌లను అదుపులోకి తీసుకుని రిమాండుకు తరలించామని సీపీ వెల్లడించారు

# ఒక్కసారి సాగుతో డబుల్ లాభం.. కిసాన్ వాయిస్ తక్కువ పెట్టుబడి.. భారీ ఆదాయం..

## గింజలు లేని టమాటాలు ఇప్పుడు మన దగ్గరే ఉత్పత్తి



బీహార్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతులకు ఒక పెద్ద బహుమతిని అందించింది. విశ్వవిద్యాలయం అభివృద్ధి చేసిన కొత్త విత్తన రహిత టమోటా రకం ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉంది. అత్యంత ఎక్కువ డిమాండ్, రోజూ వంటల్లో ఉపయోగించే కూరగాయ ఏది అంటే టక్కున చెప్పే పేరు టమాట. దేశీయ మార్కెట్లో సాధారణ టమోటా కంటే గింజలు లేని వాటినే ఎక్కువగా ఇష్టపడతారు. ఎందుకంటే వినియోగదారులు వీటిని కట్ చేసుకోవడం సులభం కాబట్టి. అందుకే ప్రాసెసింగ్ పరిశ్రమలో దీని ఉపయోగం ఎక్కువగా ఉండటం వల్ల వాటిని సాగు చేస్తున్నారు. ఈ విత్తన రహిత టమోటా రకం మరొక ప్రధాన లక్షణం దాని ఎక్కువ కాలం నిల్వ ఉండటం. ఇది రైతులకు చాలా ప్రయోజనకరంగా ఉందని నిరూపించబడుతోంది. సాధారణంగా టమోటాలు త్వరగా చెడిపోతాయి. దీని కారణంగా రైతులు తక్కువ ధరకు పంటను అమ్మవలసి వస్తుంది. కానీ దీూఖ అభివృద్ధి చేసిన ఈ కొత్త రకాన్ని 8 నుండి 10 రోజుల వరకు సులభంగా సురక్షితంగా ఉంచవచ్చు. ఇది మార్కెట్ పరిస్థితి ,దాని ధరను పరిగణనలోకి తీసుకుంటే రైతులకు సరైన సమయంలో తమ పంటను విక్రయించే అవకాశాన్ని ఇస్తుంది. అందుకే రైతులు ఇప్పుడు ఈ టమోటాను రెట్టింపు లాభదాయక టమోటా అని పిలుస్తున్నారు. ఈ రకం ధర పరంగా కూడా రైతులకు ఉపశమనం కలిగించింది. సాధారణ టమోటాల ధర ఎల్లప్పుడూ హెచ్చుతగ్గులకు లోనవుతుండగా, ఈ విత్తన రహిత టమోటాలు ఇతర రకాల కంటే ఎక్కువ ధరలకు అమ్ముడవుతున్నాయి. రాబోయే కాలంలో ప్రాసెసింగ్ యూనిట్లు, సాస్ , కెచప్ తయారీ కంపెనీలు అలాగే సూపర్ మార్కెట్ గొలుసులలో దీని డిమాండ్ పెరుగుతుందని మార్కెట్ నిపుణులు అంటున్నారు. దీనికి విత్తనాలు లేనందున, ప్రాసెసింగ్ సులభం అవుతుంది. దీని వల్ల రైతులకు మంచి ధరలు లభిస్తాయి. అనేక జిల్లాల్లో దీని ప్రయోగాత్మక సాగు ఫలితాలు చాలా ప్రోత్సాహకరంగా ఉన్నాయి.


BAU శాస్త్రవేత్తల ప్రకారం విత్తన రహిత టమోటా రకం వేడి , తేలికపాటి చలి కాలంలో మంచి దిగుబడిని ఇవ్వగలదు. దీని మొక్కలు బలంగా ఉంటాయి. అధిక వ్యాధి నిరోధకతను కలిగి ఉంటాయి. 45 నుండి 60 రోజుల మొక్కలను సాగు కోసం నాటడానికి మంచివిగా భావిస్తారు. సరైన నీటిపారుదల, సమతుల్య ఎరువులు, సాధారణ పర్యవేక్షణతో, రైతులు ఎకరానికి మంచి ఉత్పత్తిని పొందవచ్చు.

## రైతులను ఆకర్షిస్తున్న పొట్టేళ్ల పెంపకం..!



వ్యవసాయ రంగంలో సంప్రదాయ, వాణిజ్య పంటలతో పాటు పాడిపరిశ్రమ, పశుపోషణ వైపు రైతుల ఆసక్తి వేగంగా పెరుగుతోంది. తక్కువ పెట్టుబడితో స్థిరమైన ఆదాయం పొందాలనే లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పుడు పొట్టేళ్ల పెంపకం లాభదాయకమైన వ్యాపారంగా మారుతోంది. పాడి పరిశ్రమ తర్వాత అత్యంత లాభాలు ఇచ్చే రంగంగా గొర్రెలు, పొట్టేళ్ల పెంపకం రైతులను ఆకర్షిస్తోంది. సీజన్‌తో సంబంధం లేకుండా పొట్టేళ్ల మాంసానికి ఏడాది పొడవునా డిమాండ్ ఉండటం ఈ వ్యాపారానికి ప్రధాన బలంగా మారింది. పెద్ద ఫార్ములే కాదు, ఊర్లలోనే తక్కువ స్థలంలో షెడ్ ఏర్పాటు చేసుకుని లక్షల రూపాయల ఆదాయం పొందుతున్న రైతులు ఇప్పుడు ఎంతోమంది కనిపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సహజంగానే మేత లభించడం వల్ల ఆహార ఖర్చు తగ్గి లాభాలు మరింత పెరుగుతున్నాయి. వనపర్తి జిల్లా కేంద్రానికి సమీపంలో కొల్లాపూర్ వెళ్లే రహదారిపై వనపర్తికి చెందిన శ్యామ్ సుందర్ ఇదే అవకాశాన్ని అందిపుచ్చుకున్నారు. పొట్టేళ్ల పెంపకాన్ని వ్యాపారంగా మలుచుకుని మంచి ఆదాయం పొందుతున్నారు. ప్రస్తుతం ఆయన వద్ద దాదాపు 150 పొట్టేళ్లు ఉండగా, వాటిని జాగ్రత్తగా సంరక్షిస్తూ సమయానికి ఆహారం, నీరు అందిస్తున్నట్లు తెలిపారు. సరైన బరువు వచ్చిన తర్వాత లైవ్ వెయిట్‌కు కిలో రూ.440 చొప్పున విక్రయిస్తూ లాభాలు గడిస్తున్నట్లు చెప్పారు. పొట్టేళ్ల పెంపకాన్ని ప్రారంభించేవారు ముందుగా సరైన స్థలాన్ని ఎంపిక చేసుకోవాలని శ్యామ్ సుందర్ సూచిస్తున్నారు. చిత్తడిగా కాకుండా పొడిగా ఉండే ప్రదేశంలో షెడ్ ఏర్పాటు చేయడం చాలా ముఖ్యం. నీటి సౌకర్యం అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. ప్రారంభంలో కొంత పెట్టుబడి అవసరమైనా, కాలక్రమేణా లాభాలు భారీగా వస్తాయని ఆయన అనుభవంతో చెబుతున్నారు. గొర్రెల పెంపకంలో సరైన మెళకువలు పాటిస్తే తక్కువ కాలంలోనే ఆదాయం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి 30 గొర్రెలకు కనీసం రెండు మగ గొర్రెలను ఉంచడం మంచిదని, సంతానోత్పత్తిలో సమస్యలు ఉన్న గొర్రెలను మంద నుంచి తొలగించాలన్నారు. వ్యాధులు రాకుండా సమయానికి వ్యాక్సిన్లు వేయించడం, వైద్యుల సలహాలు తీసుకోవడం చాలా అవసరమని సూచించారు. నాణ్యమైన రకమైన గొర్రెలను కొనుగోలు చేయడం, సరైన సంరక్షణ తీసుకోవడం ద్వారా పొట్టేళ్ల పెంపకాన్ని లాభదాయక వ్యాపారంగా మార్చుకోవచ్చని శ్యామ్ సుందర్ తెలిపారు. వ్యవసాయంపై ఆధారపడే రైతులకు ఇది స్థిరమైన ఆదాయ మార్గంగా మారుతుందని, కష్టపడితే ఈ రంగంలో మంచి భవిష్యత్తు ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

# విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం, 04 ఫిబ్రవరి 2026


www.viswamvoice.com

# పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయండి

## వైసిపి సంస్థాగత నిర్మాణ సమావేశం...

**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం విజయ ఫంక్షన్ హాల్ నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ రౌండ్ టేబుల్ సమావేశం ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అబ్జర్వర్లుగా కానుమూరి సునీల్, వై.నాగార్జున యాదవ్, అసెంబ్లీ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీను పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి రానున్న రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయపథం పై నడపడానికి తీసుకోవలసిన విధి విధానాలపై సుదీర్ఘ చర్చలు జరిపారు. సలహాలు సూచనలు తీసుకున్నారు . గ్రామ స్థాయి నుండి జిల్లా రాష్ట్ర స్థాయి వరకు నియమించే కమిటీలు పై ప్రత్యేక చర్చ జరిగింది. నియోజవర్గంలో తోట త్రిమూర్తులు




ఉండడం మీ నియోజకవర్గానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. పార్టీలో పదవులు పొందిన వారు పూర్తిస్థాయిలో పార్టీ విజయానికి కృషిచేయాలని వక్తలు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు కర్రి పాపారాయుడు, దూలం వెంకన్నబాబు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల అనుబంధ విభాగాల ప్రతినిధులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్స్, వార్డు, గ్రామ పార్టీ ఇన్చార్జులు, వైస్ చైర్మన్, సర్పంచులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల విశ్వాసాన్ని పెంపొందించేలా పనిచేయండి

## మండపేట టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన ఈస్ట్ జోన్ డీఎస్పీ

**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట టౌన్ పోలీస్ స్టేషన్‌ను తూర్పుగోదావరి జిల్లా ఈస్ట్ జోన్ డిఎస్పి శ్రీవిద్య మంగళవారం సందర్శించి స్టేషన్ రికార్డులు, విధి నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న పలు రిజిస్టర్లు, కేసుల పురోగతి, ఫిర్యాదుల స్వీకరణ విధానం తదితర అంశాలను డీఎస్పీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులు ఎప్పటికప్పుడు నవీకరించి, నూతన క్రిమినల్ చట్టాలకు అనుగుణంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా ప్రతి కేసును తీసుకొని విచారణ చేపట్టాలని, ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని ఆదేశించారు. సీఐ సురేష్ తో పాటు పోలీస్ సిబ్బందితో పరస్పర సంభాషణ నిర్వహించిన డీఎస్పీ విధి




నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి తగు సూచనలు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని పెంపొందించేలా పనిచేయాలని, స్టేషన్ పరిధిలో నేరాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని డీఎస్పీ సూచించారు. పోలీస్ స్టేషన్ ఆధునీకరణ కృషికి , సీసీటీవీ నిఘా వ్యవస్థ పట్ల సి ఐ సురేష్ ను అభినందించారు.

స్థానిక సంస్థలు ఎన్నికల దృష్ట్యా

# గ్రామ కమిటీలకు దిశ నిర్దేశం

**-మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు**



**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలంలో ఎమ్మెల్యే శిరీష దేవి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు గోళ్ల చంటి బాబు ఆధ్వర్యంలో దేవారం, కచ్చులూరు గ్రామ కమిటీ ప్రెసిడెంట్ కారం రమేష్ దొర కొనతుల కోటేశ్వరరావు, అధ్యక్షతన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు మాట్లాడుతూ దేవీపట్నం మండలంలో ప్రతి కార్యకర్త స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని మండలంలో ప్రతి పంచాయతీలో వార్డు మెంబర్ నుండి ప్రెసిడెంట్ ఎంపీటీసీ జడ్పిటిసి వరకు తెలుగుదేశం పార్టీ గెలిపించుకోవాలని అలాగే పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తల్లికి వందనం మహిళకు ఉచిత దీపం పథకం శ్రీ శక్తి పథకం వృద్ధులకు 4 వేల రూపాయల పెన్షన్ వికలాంగులకు 6000 పెన్షన్ ఇలా ఎన్నో పథకాలు మన కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని కార్యకర్తలకు దశనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ ముచ్చు వీర వెంకట సత్యనారాయణ, ఇందుకూరుపేట సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబురావు, మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు, తెలుగు యువత అధ్యక్షులు జొన్నల శ్రీనివాస్ కుమార్, ఐ టి డి పి అధ్యక్షులు అంజిరెడ్డి, టిడిపి అధ్యక్షులు కుటుంబ రెడ్డి, సీనియర్ నాయకుల రేలంగి రాంబాబు ,తెలుగు యువత ఉపాధ్యక్షులు వంశీ, మండల కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ దొమ్మటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పూసం భాగ్యలక్ష్మి, బూత్ కన్వీనర్ రామకృష్ణ దొర, సెక్రెటరీ కారం సీత, మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొమరం పెద్ద, మండల కార్యదర్శి కొనతుల చిట్టిబాబు, గ్రామ కమిటీ కార్యదర్శి లక్ష్మణరావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# రేల పండుగ వాయిదా : ఏపీ ఆదివాసీ జేఏసి

**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలంలోని బోడిగూడెం, పరగాసానిపాడు, డి.రావిలంక ఆర్ అండ్ ఆర్ కాలనీలలో ఉన్న ప్లేగ్రౌండ్ వద్ద ఈ నెల 6,7 తేదీలలో నిర్వహించ తలపెట్టిన రేల (పండూం) పండుగ రంప ఆదిమ తెగల సాంస్కృతిక సమ్మేళనం కార్యక్రమం అనివార్య కారణాల వలన వాయిదా వేయటం జరిగిందని ఆదివాసీ జేఏసీ నాయకులు



తెలిపారు. ఈ కార్యక్రమం మరల ఎప్పుడు నిర్వహించడం అనేది మీడియా ద్వారా తెలియజేస్తామని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు. కాబట్టి గ్రామ పెద్దలు, కళాకారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళలు, యువతీ యువకులు విద్యార్థులు మొదలైన వారు రేల పండుగ వాయిదా విషయాన్ని గమనించగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరావు మొదలైనవారు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలను

# ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి

## వానపల్లి, బిళ్లకుర్రు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ సమావేశాలు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు కొత్తపేట మండలంలోని వానపల్లి మరియు బిళ్ళకుర్రు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ సమావేశాలు నిర్వహించారు. వానపల్లి గ్రామంలో నూకల వీరన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామాభివృద్ధి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు. గ్రామంలోని సమస్యలను సమగ్రంగా గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు. అదేవిధంగా బిళ్ళకుర్రు గ్రామంలో వాకాడ చిన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కూడా గ్రామ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని, ప్రజలతో నిరంతరం అనుసంధానమై ఉండాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ రెండు సమావేశాల్లో సర్పంచ్ పల్లి భీమారావు, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి, జిల్లా టీడీపీ మీడియా కన్వీనర్లు రెడ్డి శ్రీను, మండల టీడీపీ అధ్యక్షులు గనిశెట్టి వీరేష్, కంఠం శెట్టి శ్రీనివాసరావు, బూసి భాస్కర్ రావు, ప్రధాన కార్యదర్శి కడలి బీమా తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామస్థాయి సమస్యలపై దృష్టి సారిస్తూ, ప్రజలకు మరింత చేరువగా ఉండి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సమావేశాల్లో నాయకులు పిలుపునిచ్చారు.

ఆలమూరులో

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

## ఆరుగురు అరెస్ట్, రూ.11,320 నగదు స్వాధీనం



**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీకృష్ణ పర్యవేక్షణలో రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఆలమూరు పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఆలమూరు ఎస్సై నరేష్ కుమార్, సిబ్బంది శుక్రవారం ఆలమూరు గ్రామంలోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయం సమీపంలోని ఏటిగట్టు ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో అక్కడ రహస్యంగా పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ.11,320 నగదు, 52 పేక ముక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా జూదం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీస్ యంత్రాంగం హెచ్చరించింది. ప్రజలు ఇటువంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించింది.

## మోమోస్ పెట్టి..

# నగలు కొట్టేశారు

**రూ.85 లక్షల ఆభరణాల కాజేత**

**దేవరియా, విశ్వం వాయిస్ న్యూస్ :** మోమోస్ అంటే ఆ అబ్బాయికి ఎంతో ఇష్టం. ఎన్ని పెట్టినా హాయిగా లాగించేస్తాడు. ఈ అమితమైన మక్కువే ఆ ఇంటికి ఓ సమస్యను తెచ్చిపెట్టింది. రూ.85 లక్షల విలువైన నగలు పోగొట్టుకునేందుకు కారణమైంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని దేవరియాకు చెందిన బాలుడు ఏడో తరగతి చదువుతున్నాడు. మోమోలు తినేందుకు తరచూ ఓ దుకాణానికి వెళ్లేవాడు. ఆ అబ్బాయి జిహ్వాచాపల్యాన్ని దుకాణంలోని ముగ్గురు వ్యక్తులు గుర్తించారు. 'నీకు కావాల్సినన్ని మోమోలు ఉచితంగా ఇస్తాం. అయితే నువ్వు దుకాణానికి వచ్చినప్పుడల్లా మాకు మీ ఇంట్లోని బంగారు నగలు తెచ్చివ్వాలి.. సరేనా..' అని మాయ చేశారు. ఆ పిల్లాడు సరేనన్నాడు. ఇంకేముంది... పెద్దలకు తెలియకుండా ఇంట్లోని బీరువా తెరిచి చేతికి అందిన ఆభరణాన్ని తీసుకోవడం... దుకాణంలో ఇచ్చేయడం... మోమోస్ తినడం.. ఇలా సాగింది. ఓ రోజు బాలుడి ఇంటికి అతని అత్త వచ్చారు. శుభకార్యానికి వెళ్లేందుకు ఆభరణాలు పెట్టుకుని ఇస్తానని బాలుడి కుటుంబసభ్యులను అడిగారు. వారు బీరువాలోని నగల పెట్టెను తెరిచి చూశారు. అందులో నగలు కనిపించక పోవడంతో నిర్ఘాంతపోయారు. పిల్లాడిని అడిగేసరికి... తాను నగల్ని మోమోస్ దుకాణంలోని వారికి ఇచ్చినట్లు అసలు విషయాన్ని చల్లగా చెప్పేశాడు. ఈ ఉదంతంపై వారణాసిలోని గుడిలో పూజారిగా పనిచేస్తున్న ఆ బాలుడి తండ్రి విమ్లేశ్ మిశ్రా పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఓ యువతి, మరో యువకుడిని అరెస్టు చేశారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నాడు.

# జిల్లా స్వచ్ఛంద సేవా సంస్థల కార్యవర్గ సమావేశం

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా స్వచ్ఛంద సేవా సంస్థల నూతన కార్యవర్గ సమావేశం ఈ నెల 4వ తేదీన ఈదరపల్లి గ్రామంలోని సావిత్రిబాయి పూలే మహిళా, మరియు శిశు అభివృద్ధి సంఘ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లాలోని



వివిధ ప్రాంతాల నుంచి సుమారు 30 మంది స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన సామాజిక కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. జిల్లా పూర్తి స్థాయి సమావేశం నిర్వహించే వరకు తాత్కాలికంగా జిల్లా అధ్యక్షుడిగా కొంకి రాజామణి, కార్యదర్శిగా యార్లగడ్డ సురేష్‌లను ఎన్నుకున్నారు. అనంతరం స్వయంకృషి సంస్థ అధినేత కోన కృష్ణమూర్తి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల స్వచ్ఛంద సేవా సంస్థల అధ్యక్షులు బొర్రా విజయ్‌కుమార్ నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కొంకి రాజామణి మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం నిర్వహించిన ప్రభుత్వ స్వచ్ఛంద సేవా సంస్థల సమన్వయ కార్యక్రమాన్ని (జీఓ-ఎన్‌జీఓ) రద్దు చేయడం దురదృష్టకరమన్నారు. ప్రజా సేవా కార్యక్రమాలు సమర్థవంతంగా సాగాలంటే ఆ కార్యక్రమాన్ని తిరిగి పునరుద్ధరించాలని కోరారు. ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లను కలిసి స్వచ్ఛంద సేవా సంస్థల సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. త్వరలోనే జిల్లా స్థాయి పూర్తి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల స్వచ్ఛంద సేవా సంస్థల అధ్యక్షుడు బొర్రా విజయ్‌కుమార్, స్వయంకృషి సంస్థ అధినేత కోన కృష్ణమూర్తి, పి. శేషారత్నం, డా. బి.ఆర్. అంబేద్కర్ బాబు జగజీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు వై. సురేష్‌కుమార్, న్యూ జెరూషలేం సంఘం అధ్యక్షుడు గుడాల గిరీష్, స్పందన పీపుల్ వెల్ఫేర్ సంఘం అధ్యక్షుడు డి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేళంగి గ్రామదేవత సత్తెమ్మ తల్లిని

# దర్శించుకున్న యువ నాయకుడు సందీప్



**కాకినాడ రూరల్ (కరప), విశ్వం వాయిస్ న్యూస్ :** కరప మండలం వేళంగి గ్రామంలో రెండేళ్లకు ఒకసారి గణేశుల, కుంచే వారి ఇలవేల్పు అయినా గ్రామ దేవత సత్తెమ్మతల్లి జాతర మహోత్స వాలను ఆలయ కమిటీ వారు,వారి కుటుంబ సభ్యులు, భక్తులు అంగరంగ వైభవంగా గారడీలు, డప్పులు, తీన్మార్, బాణసంచా కాల్పులతో జరుపుతారు. గారెడి పోటీలను ఏర్పాటు చేసి విన్నర్ కు బహుమతులను ఇస్తారు. ఈ జాతర మహోత్సవము గ్రామంలో ఇప్పటికీ సుమారుగా 16వ జాతర మహోత్సవం. మంగళవారం కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ గారి తనయుడు రూరల్ జనసేన యువ నాయకుడు పంతం సందీప్ ఆలయ కమిటీ మరియు గ్రామంలో ఉన్న జనసేన నాయకులు గరగ జెమి, పార్టీ గ్రామ అధ్యక్షుడు పైడి కొండల ప్రసాద్, కూటమి నాయకుల ఆహ్వానం మేరకు వేళంగి గ్రామం విచ్చేసి కాపుల వీధిలో ఉన్న శ్రీ సత్తెమ్మ తల్లిని దర్శించుకున్నారు.. కమిటీ వారిని ఆలయ ప్రత్యేకతలు అడిగి తెలుసుకున్నారు. గణేశుల బాబురావు స్వామి మొదలుపెట్టిన అమ్మవారి జాతర మహోత్సవమును ఆయన మరణాంతరం కుమారులు, కాపుల వీధిలో ఉన్న అమ్మవారి భక్తులు కలిసి చేస్తారని చెప్పారు,సందీప్ రాకపట్ల ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. ఆయన వెంట కరప మండల జనసేన పార్టీ అధ్యక్షులు బండారు మురళి, ఏఎంసీ చైర్మన్ ముద్రగడ రమేష్, ఏఎంసి డైరెక్టర్ తెలుగుదేశం సీనియర్ నాయకులు మేడిశెట్టి పట్టాభి, పండు, యండమూరి సర్పంచ్ మారెళ్ళ శివ, జనసేన నాయకులు, మోకన అశోక్ కుమార్, కంచి తేజ గణేష్, వాసంశెట్టి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌పై

# వివిధ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం

**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ పరిధిలో కాకినాడ జిల్లా నుంచి నూతనంగా చేపట్టాల్సిన వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌పై జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. పరిశ్రమ, మున్సిపల్ కార్పొరేషన్, పర్యాటక, ఆర్ అండ్ బి, పశుసంవర్ధక, మత్స్య, వైద్య ఆరోగ్యం,




ఉద్యాన, జాతీయ రహదారులు తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ వర్టికల్స్ ప్రాజెక్టులో భాగంగా విశాఖపట్నం, చుట్టుపక్కల ఉన్న 9 జిల్లాలతో విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా కాకినాడ జిల్లాలో పరిశ్రమ, మున్సిపల్ కార్పొరేషన్, పర్యాటక, ఆర్ అండ్ బి, హౌసింగ్ , పశుసంవర్ధక, మత్స్య, వైద్య ఆరోగ్యం తదితర శాఖల్లో ప్రస్తుతం చేపట్టిన, భవిష్యత్తులో చేపట్టబోయే నూతన ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్.గణపతి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ రమణారెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడీ డా.కె.కృష్ణమూర్తి, ఆర్ అండ్ బీ ఎస్‌ఈ జి.కాంతు, మత్స్య శాఖ ఏడి కె.కరుణాకర్, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, హౌసింగ్, ఉద్యాన ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వ వాయిస్
VISWAMVOICE TELUGU DAILY
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
బుధవారం, 04 ఫిబ్రవరి 2026
www.viswamvoice.com





రాబోయే జాతరలు, మహాశివరాత్రి సందర్భంగా

# పటిష్ట భద్రతా ఏర్పాట్లు : ఎస్పీ రాహుల్ మీనా



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రాబోయే జాతరలు, మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ముమ్మిడివరం పోలీస్ స్టేషన్ పరిధిలోని చెయ్యేరు గున్నేపల్లె గ్రామంలో వెలసిన శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి జాతర ఏర్పాట్లను ఎస్పీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తుల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, అత్యవసర సేవలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సత్తెమ్మ తల్లి జాతర సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అమలాపురం డీఎస్పీ టి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, ముమ్మిడివరం సీఐ మోహన్ కుమార్, ఎస్సై జ్వాలా సాగర్‌లకు ఆదేశించారు. అదేవిధంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఐ.పోలవరం మండలం మురుమల్లు శ్రీ వీరేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. భైరవపాలెం భైరవ స్వామి ఆలయం, కుండలేశ్వరం శివాలయం వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, ఆయా ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి బందోబస్తును పర్యవేక్షించాలని ఐ.పోలవరం ఎస్సై రవీంద్ర బాబు, కాట్రేనికోన ఎస్సై అవినాష్‌లకు ఆదేశాలు జారీ చేశారు. మగసాల తిప్ప వద్ద జల రవాణా వినియోగించే భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పడవ ప్రయాణ సమయంలో తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు ధరించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ, ప్రజల భద్రతే పోలీసు శాఖ ప్రథమ ప్రాధాన్యత. పండుగలు, జాతరల సమయంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీసు యంత్రాంగం నిరంతరం అందుబాటులో ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమలాపురం డీఎస్పీ టి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, ముమ్మిడివరం సీఐ మోహన్ కుమార్, సంబంధిత మండలాల ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మపాల్‌ని ఘనంగా సన్మానించిన వక్కలంక బుల్లియ్య



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మ పాల్ నిఎన్టీఆర్ యువసేన అధ్యక్షుడు ఒక్క లంక బుల్లయ్య తరపున సన్మానిస్తున్న పూలమాలతో సాలువతో మంగళవారం ఆయన నివాస గృహంలో ఘనంగా చందన సత్తిబాబు సన్మానించారు.

# సౌర్యకి అక్షయ సంస్థ ఆర్ధిక సహాయం



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట మండలం మందపల్లి గ్రామానికి చెందిన సౌర్య అనే 9 నెలల బాలుడికి పచ్చకామెర్లు వచ్చి లివర్ ఇన్ఫెక్షన్ వచ్చిలివరు ట్రాన్స్లేషన్ చేయాలని వైద్యులు చెప్పారని 30 లక్షలు వరకు ఖర్చు అవుతుంది అని చెప్పటంతో వాళ్ల ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం కారణంగా అక్షయ సేవా సంస్థను సహాయం కోరగా సంస్థ నుంచి10000. సంస్థ సంస్థ సభ్యులు ద్వారా వారి ఫ్రెండ్స్ ద్వారా 35000 మొత్తం 45000 రూపాయలు సంస్థ సభ్యుల ద్వారా సౌర్య మేనమామకి ఇవ్వడం జరిగిందిఅని తెలియజేసారు. దీనికి సహకరించిన సభ్యులందరికీ వాళ్ల మిత్రులకి అక్షయ సంస్థకు సౌర్య కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

# రాజముద్ర ఈ-కేవైసీతో పాస్‌పుస్తకాల పంపిణీ వేగవంతం

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజముద్ర ఈ-కేవైసీ పూర్తి చేసిన పట్టాదారు పాస్‌పుస్తకాలను ఫిబ్రవరి 9లోపు పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ రెవెన్యూ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి. జయలక్ష్మి అమరావతి నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో కలిసి రెవెన్యూ క్లినిక్లు, పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ, భూముల రీసర్వే పురోగతి, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, ప్రజా స్పందన ఫోన్ సేవల ద్వారా సంతృప్తి స్థాయిలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా లక్ష్యాలను సాధించేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. రెవెన్యూ క్లినిక్లు ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తూ భూసంబంధిత సమస్యలు, పెండింగ్ దరఖాస్తులు,

**ఫిబ్రవరి 9లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచన**




వివాదాలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సౌకర్యం, పారదర్శకత పెంచడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. రీసర్వే పూర్తైన గ్రామాల్లో ఫిబ్రవరి 2 నుంచి 9 వరకు గ్రామసభల ద్వారా రాజముద్ర ఈ-కేవైసీ పూర్తి చేసిన పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేయాలని తెలిపారు. లోపాలు సరిచేసి, కచ్చితత్వంతో కూడిన పాస్‌పుస్తకాలను పారదర్శకంగా పంపిణీ చేయాలన్నారు. అవసరమైతే ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తూ రోజువారీ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. భూముల రీసర్వే ప్రక్రియలో మ్యుటేషన్, ఫీల్డ్ మ్యాప్ బుక్ నవీకరణలను వేగవంతం చేయాలని, డిజిటల్ భూ రికార్డులను ఖచ్చితంగా నిర్వహించాలని సూచించారు. నీటి వినియోగదారుల సంఘాల ప్రతినిధుల బాధ్యతలను పెంచి, సాగునీటి ట్యాంకులు, చెరువుల నిర్వహణలో వారు చురుకుగా పాల్గొనేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత గడువులోనే పరిష్కరించి మళ్లీ తెరపైకి రాకుండా చూడాలని ఆదేశించారు. ప్రజా స్పందన ఫోన్ సేవల ద్వారా ప్రజల సంతృప్తి స్థాయిలను మెరుగుపర్చాలని, రెవెన్యూ సేవల్లో వేగం పెంచాలని సూచించారు. ఈ అంశాలపై క్షేత్రస్థాయి అధికారులు ప్రతిరోజూ నివేదికలు సమర్పించాలని తెలిపారు. ప్రజా సంతృప్తే సేవల నాణ్యతకు ప్రమాణమని పేర్కొన్న జిల్లా కలెక్టర్, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను నిర్ణీత కాలంలో పూర్తి చేసి, జిల్లాలో రెవెన్యూ సేవల్లో వేగం, నాణ్యత, పారదర్శకత పెంచుతూ సుపరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలని సూచించారు.

# రావులపాలెం గర్ల్స్ హై స్కూల్ పూర్వపు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** రావులపాలెం గర్ల్స్ హైస్కూల్లో 1996 సంవత్సరం నుండి 2003 సంవత్సరం వరకు పనిచేసిన ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం అప్పటి స్కూల్ అసిస్టెంట్ ఇప్పటి ప్రధానోపాధ్యాయులు శ్రీమతి భోగి జ్ఞానేశ్వరి వారి అధ్యక్షతన 25 మంది ఉపాధ్యాయ ఉపాధ్యాయినీలతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అప్పటి విద్యా కమిటీ చైర్మన్ ప్రస్తుత జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీల సంయుక్త చైర్మన్ రావులపాలెం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోతంశెట్టి కనికి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సమావేశంలో పోతంచెట్టి కనకి రెడ్డి మాట్లాడుతూ అప్పటి ఉపాధ్యాయులు ఎంతో విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించారని ఆ రోజుల్లో పనిచేసిన ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధం మరువురానిదని ఆ స్ఫూర్తిని ప్రస్తుత ఉపాధ్యాయులందరూ నేర్చుకోవాలని ఇప్పుడు ప్రధానోపాధ్యాయులుగా జ్ఞానేశ్వరి ఇదే పాఠశాలలో 1996వ సంవత్సరంలో మొదటి స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్‌గా సర్వీసులో చేరి ప్రస్తుతం ప్రధానోపాధ్యాయులుగా ఇక్కడే పదవీ విరమణ కాలంలో వచ్చినందుకు చాలా ఆనందదాయకమని తెలియజేశారు. ఉపాధ్యాయులందరూను అప్పటి చైర్మన్ పోతంశెట్టి కనకిరెడ్డి ప్రస్తుత చైర్మన్ కోట సోమేశ్వరరావును ఘనంగా సన్మానించారు. అప్పటి ప్రధానోపాధ్యాయులు ఏఎల్ నారాయణ మాట్లాడుతూ ఈ 25 మంది ఉపాధ్యాయులు నావద్ద పనిచేసినందుకు చాలా సంతోషంగా ఉందని ఇలా కలుసుకోవడం చాలా ఆనందదాయకంగా ఉందని ఇంతటి సంతోషకరమైన రోజు నా సర్వీసులో లేదని అందరూ ఉపాధ్యాయులకు వారి ఆనందాన్ని పంచారు. ప్రస్తుత చైర్మన్ సోమేశ్వరరావు అప్పటి పని చేసిన ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషిచేసారని వీరందరూ స్ఫూర్తిగా ప్రస్తుత ఉపాధ్యాయులు పనిచేయాలని తెలియజేశారు. పిలిచిన వెంటనే వచ్చిన రిటైర్డ్ అయినటువంటి ప్రస్తుతం పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయులం దరికీ ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి ధన్యవాదాలు తెలియజేశారు.

# మార్చి 31లోగా నరేగా అనుసంధాన అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**ఎంజీఎన్ఆర్ఈజీఎస్ చీఫ్ క్వాలిటీ కంట్రోల్ అధికారి బి.గోపీచంద్**

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉపాధి హామీ పథకంతో అనుసంధానంగా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రత్యేకతను సంతరించుకుని పూర్తయ్యేలా చర్యలు తీసుకుని, ఆయా వసతులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎంజీఎన్ఆర్ఈజీఎస్ చీఫ్ క్వాలిటీ కంట్రోల్ అధికారి బి. గోపీచంద్ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో 385 గ్రామపంచాయతీల పరిధిలో నరేగా అనుసంధానంతో చేపట్టిన అభివృద్ధి మెటీరియల్ కాంపోనెంట్ పనుల పురోగతి, పెండింగ్ అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూ.60 కోట్ల మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో చేపట్టిన పనులను మార్చి 31లోగా పూర్తి చేసి, బిల్లులను ఆన్‌లైన్‌లో సమర్పించాలని స్పష్టం చేశారు. ప్రతి గ్రామపంచాయతీలో సగటున 20 అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఇప్పటివరకు ఉద్యాన ప్లాంటేషన్, గృహ నిర్మాణ పనులు మినహా జిల్లావ్యాప్తంగా సుమారు 9,200 పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాల వారీగా పెండింగ్ పనుల్లో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలపై సమీక్ష చేసి, తగిన పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించారు. పేదలకు ఉపాధి కల్పించడమే కాకుండా గ్రామాల్లో ఆస్తుల సృష్టికి దోహదపడేలా 'వికసిత్ భారత్




గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అజీవికా మిషన్ (గ్రామీణ్)' (వీబీ జీ రామ్ జీ) పథకాన్ని నరేగా తరహాలో అమలు చేయాలని గోపీచంద్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం గత డిసెంబర్‌లో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకానికి ప్రత్యామ్నాయంగా ఈ నూతన పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. రానున్న ఆర్థిక సంవత్సరం నుంచి ఈ పథకం అమల్లోకి రానుందని చెప్పారు. కొత్త మార్గదర్శకాలతో గతంతో పోలిస్తే పేదలకు 25 రోజులు అదనంగా ఉపాధి కల్పించే అవకాశం లభించిందన్నారు. రైతులు, వ్యవసాయ పనులకు ఇబ్బందులు కలగకుండా నిబంధనలు రూపొందించడం వల్ల కూలీలకూ, రైతులకూ మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. నరేగా కంటే జీ రామ్ జీ పథకంలో మరిన్ని పనులు చేపట్టేందుకు అవకాశం ఉందని, సోలార్ లైటింగ్ వ్యవస్థల ఏర్పాటును కూడా ఈ పథకం పరిధిలోకి తీసుకువచ్చినట్లు వివరించారు. వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా గ్రామీణాభివృద్ధికి ఈ పథకం కీలకమని, వికసిత్ భారత్ 10 సూత్రాల అమలుకు జీ రామ్ జీ స్కీం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. గోకులాల నిర్మాణం, ప్లాంటేషన్, పశుగ్రాసం సాగు ద్వారా ఉపాధి కల్పించవచ్చని అన్నారు. అలాగే జల్ జీవన్ మిషన్, అమరజీవి జలధార వంటి పథకాలతో అనుసంధానం చేయవచ్చని పేర్కొన్నారు. పాఠశాలలు, ఆసుపత్రులు, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు, కమ్యూనిటీ సెంటర్ల నిర్మాణం లేదా మరమ్మతుల ద్వారా గ్రామాల్లో ఆస్తుల విలువను పెంచవచ్చన్నారు. గ్రామసభల్లో చేపట్టాల్సిన పనులపై ఆమోదం తీసుకుని, పనుల నిర్వహణ తేదీలను గ్రామస్థుల సూచనలతో ఖరారు చేసి నోటీపై చేయాలని సూచించారు. జీ రామ్ జీ పథకం కింద చేపట్టే అన్ని పనులను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని స్పష్టం చేశారు. ఈ పథకంలో అవినీతికి తావు లేకుండా జియో రిఫరెన్సింగ్, బయోమెట్రిక్, జియో స్పేషియల్ టెక్నాలజీ ద్వారా పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధి కల్పనతో పాటు ఆస్తుల సృష్టికి పీఎం గతి శక్తితో అనుసంధానం చేయడం ద్వారా గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ మధుసూదన్, పంచాయతీ రాజ్ ఎస్పీపీ రామకృష్ణారెడ్డి, ఏపీడీలు, ఎంపీడీవోలు, పంచాయతీ రాజ్ డీఈలు, ఏఈలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యం

**పాఠశాలల్లోనే ఉచిత కంటి పరీక్షలు**

**అమలాపురం హైస్కూల్‌లో ఉచిత అద్దాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆనందరావు**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి ఆరో గ్యంగా ఉండి చదువులో రాణించాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని అమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం పట్టణం లోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళ వారం ప్రభుత్వం తరపున విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యలో నాణ్యత పెంపుతో పాటు విద్యార్థుల శారీరక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. కేవలం సిలబస్ మార్పులకే పరిమితం కాకుండా, చదువు కావాలి, ఆరోగ్యం ఉండాలి' అనే నినాదంతో పాఠశాల స్థాయిలోనే కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన విద్యార్థులకు ఉచితంగా అద్దాలు పంపిణీ చేసేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారని తెలిపారు. మంత్రి లోకేష్ చొరవతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా మేలు జరుగుతోందని చెప్పారు. కంటి చూపు సమస్యల వల్ల విద్యార్థులు పాఠ్యాంశాలను సరిగా గమనించలేరని, ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రమం తప్పకుండా అద్దాలు ధరించి చదువులో ప్రతిభ కనబరచాలని సూచించారు. కంటి ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు విద్యార్థులు ఆకుకూరలు, క్యారెట్, గుడ్లు వంటి పోషకాహారాన్ని తీసుకోవాలని అన్నారు. గంటల తరబడి సెల్‌ఫోన్లు చూడటం వల్ల కంటి కండరాలు దెబ్బతింటాయని హెచ్చరించారు. చదువుకు అవసరమైనప్పుడు తప్ప మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, కళ్లను తరచూ చల్లని నీటితో కడుక్కోవాలని సూచించారు. కంటి మసక లేదా నొప్పి వంటి సమస్యలు వచ్చిన వెంటనే ఉపాధ్యాయులకు లేదా తల్లిదండ్రులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయ బృందం, కూటమి నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ నేతలుకు మద్దతుగా

# ముద్రగడకు కులం గుర్తుకొస్తుందా..



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** చంద్రబాబు నాయుడుపై ద్వేషంతోనే ముద్రగడ లేఖలు రాస్తున్నారు.వైసీపీ నేతలుకు మద్దతుగానే ముద్రగడకు కులం గుర్తుకొస్తుంది మరి పవన్ కళ్యాణ్ భార్యను, తల్లిని అవమానించినప్పుడు ఆయనకు కులం గుర్తు రాదు అసూయతో కాకుండా వాస్తవాలను గుర్తించి ఇకనైనా ముద్రగడ పద్మనాభం తన వైఖరిని మార్చుకోవాలి.రాష్ట్రంలో ప్రతి సమస్యను కులం కోణంలో చిత్రీకరించి కులవైశమ్యాలను రెచ్చగొట్టాలని వైసిపి చేస్తున్న పన్నాగంలో భాగంగానే ముద్రగడ పద్మనాభం చంద్రబాబు నాయుడు కి లేఖలు రాస్తుంటారు అని ఆయన వైఖరి చూస్తుంటే అర్థమవుతుంది.కులం పేరు చెప్పి తన ఇమేజిని పెంచుకోవడం తప్ప ఆయన కులస్తుల అభ్యున్నతిని ఎప్పుడు కోరుకోలేదు.పవన్ కళ్యాణ్ ని విమర్శించినప్పుడు ఆయనకి కులం గుర్తు రాదు తెలుగుదేశం, బిజెపి, జనసేనలో ఉన్న నాయకులుపై వైసీపీ నేతలు ఆవాకులు చవాకులు పేలుతున్నప్పుడు ఆయనకు కులం గుర్తుకురాదు కేవలం జగన్మోహన్ రెడ్డి ప్రాపకం కోసం, పరితపించడం కోసం వైసిపి పక్షాన కులం కార్డుతో ముందుకు వస్తున్నారు.దేశంలో వివిధ రాష్ట్రాల్లో చంద్రబాబు నాయుడు కి వస్తున్న పేరు ప్రతిష్టలు చూసి అసూయతో, ద్వేషంతో బాబుఘ ఇమేజ్ ని దెబ్బతీయాలని పదేపదే ముద్రగడ లేఖలు రాస్తున్నారు.ఆయన ఎన్ని లేఖలు రాసిన పద్మనాభ రెడ్డి ని ప్రజలు పట్టించుకునే పరిస్థితి లేదు రాజకీయ పార్టీ నాయకుడిగా విమర్శించండి కులం అడ్డం పెట్టుకుని మాట్లాడటం మానండి అని కోరుకుంటున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి, కంఠం శెట్టి శ్రీను కొత్తపేట మండల పార్టీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కడలి భీమేశ్వరరావు, క్లస్టర్ ఇంఛార్జ్ బూసి భాస్కర రావు, పల్లి ఏసు, తెలుగు యువత నిమ్మకాయల చిన్నయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

7ఆలయాల నిర్మాణానికి

# రూ.75లక్షలు మంజూరు : ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషితో నియోజకవర్గంలో పలు ఆలయాల నిర్మాణానికి టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ నిధులు మంజూరు మొత్తం 7ఆలయాల నిర్మాణానికి రూ.75లక్షలు మంజూరు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషితో నియోజకవర్గం లోని వివిధ గ్రామాల్లో శ్రీ రామాలయాల నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా అందించే నిధులు మంజూరుకొత్తపేట మండలంలో రెండు గ్రామాలకు.కొత్తపేట మండలంలో రెండు గ్రామాలకు గంటిలో శ్రీరామాలయం నిర్మాణానికి రూ.10 లక్షలు, మద్దెల మెరక గ్రామం ఎస్సీ కాలనీలో శ్రీ రామాలయం నిర్మాణానికి రూ.10 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి. గంటిలో శ్రీరామాలయం నిర్మాణానికి రూ.10 లక్షలు,మద్దెల మెరక గ్రామం ఎస్సీ కాలనీలో శ్రీ రామాలయం నిర్మాణానికి రూ.10 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి. అయ్యాయి. మూడు మండలాల్లో 7 రామాలయాల నిర్మాణానికి గాను మొత్తం రూ.75లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఇందులో ఆత్రేయపురం మండలంలో రెండు గ్రామాలకు. వద్దిపర్రులో శ్రీ రామాలయం నిర్మాణానికి రూ.10 లక్షలు,మెర్లపాలెంలో శ్రీ కోదండ రామాలయం నిర్మాణానికి రూ.10 లక్షలు,రావులపాలెం మండలంలో మూడు గ్రామాలకు గోపాలపురం శ్రీ రామాలయం నిర్మాణానికి రూ.10 లక్షలు దేవరపల్లి (గెడ్డం వారిపాలెం)లో శ్రీరామాలయం నిర్మాణానికి రూ.10 లక్షలు, .లక్ష్మీపోలవరం బీసీ కాలనీలో శ్రీ కోదండ రామాలయం నిర్మాణానికి రూ.15లక్షలు, మంజూరు అయ్యాయి.

శ్రీ వెంకటేశ్వర స్వామి నిత్య అన్నప్రసాదానికి

# రూ.50116/- విరాళం



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరిన కోరికలు తీరుస్తూ కొంగుబంగారంగా విరాజిల్లుతోన్న వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి రావులపాలెం వాస్తవ్యులు విఘ్నేశ్వర లారీ ట్రాన్స్పోర్ట్ అధినేత అడపా గోవిందరావు వారి కుమారుడు, కుమార్తె అడపా వరుణ్ బాలాజీ, చి. శశిరేఖా మరియు వారి కుటుంబ సభ్యులు వెంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి రూ.50,116 విరాళంగా సమర్పించారు.ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ భక్తి భావంతో స్వామివారి సేవలో భాగస్వాములు కావడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. భక్తుల ఆకాంక్షలు నెరవేరేలా నిత్య అన్నప్రసాద కార్యక్రమం కొనసాగుతుండటం శుభప్రదమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా దర్శనానంతరం ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామి చిత్ర పటాన్ని తీర్థప్రసాదాలు అందజేశారు.గోవిందరావు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# 2026-27 బడ్జెట్ ప్రతులను తగులబెట్టి అంగన్‌వాడీల నిరసన

## 12న అఖిల భారత రాస్తా, రైల్ రోకోకు తీర్మానం - సంపూర్ణ సమ్మె విజయానికి భారీ సమీకరణలు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 26 లక్షల మంది అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులతో సహా దాదాపు ఒక కోటి మంది సిబ్బందికి 2026-27 కేంద్ర బడ్జెట్‌లో ఏ విధమైన కేటాయింపులు చేయకపోవడం అఖిల భారత అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమాఖ్య తీవ్రంగా ఖండించింది. అంగన్వాడీ, మధ్యాహ్నం భోజన పథకం, జాతీయ ఆరోగ్య సంస్థ ప్రాథమిక సేవల పథకాలకు మౌలిక సదుపాయాలు, సేవల నాణ్యతకు కేటాయింపులపై బడ్జెట్ మౌనంగా ఉంది. మునుపటి కేటాయింపులకు అదనంగా కొత్తగా ఈ 2026-27 కేంద్ర బడ్జెట్‌లో ఏ విధమైన కేటాయింపులు చేయలేదని అంగన్వాడీలు ఆరోపిస్తున్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద శంఖవరం మండలం అంగన్వాడీలు మంగళవారం సాయంత్రం నిరసన, ధర్నాలను నిర్వహించి ఆందోళన చేసారు. కోటనందూరు - కత్తిపూడి రహదారిపై బైఠాయించారు. ఈ బడ్జెట్ కార్పొరేట్ రంగాలకు అనుకూలం. ప్రజలకు, అంగన్‌వాడీ కార్మికులు, ఇతర స్కీమ్ వర్కర్లకు వ్యతిరేకమంటూ ఆరోపిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ బడ్జెట్ ప్రతులను తగులబెట్టారు. కొన్ని గంటలపాటు రోడ్డు రవాణాకు అంతరాయం కలిగించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు, ఆశా కార్యకర్తలు, మధ్యాహ్నం భోజన పథకం సిబ్బంది అందరూ కలిసి 12 నా దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను నిర్వహించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా అఖిల భారత అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమాఖ్య ప్రతినిధులు ఉద్యమకారులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్మిక చట్టాల ప్రకారం అందరు కార్మికులకు కనీస వేతనాలు అందిస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్న భారత కేంద్ర ప్రభుత్వం తన వాటాగా అంగన్‌వాడీ కార్యకర్తలకు నెలకు కేవలం రూ. 2,700, అంగన్‌వాడీ సహాయకులకు నెలకు రూ.1,350 వేతనంగా చెల్లిస్తోంది. 2018 నుండి సామాన్య ప్రజలకు ఆహారం, ఆరోగ్యం విద్య వంటి ప్రాథమిక సేవలను అందించే ఈ గ్రామీణ స్థాయి కార్మికుల వేతనంలో ఎటువంటి పెరుగుదల లేదు. 2018 నుండి ఆశా కార్యకర్తలకు నెలకు కేవలం రూ.1200, మధ్యాహ్నం భోజన పథకం కార్మికులకు నెలకు రూ. 600 చెల్లిస్తున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు సామాజిక భద్రత, పింఛను లేదు. గ్రాట్యుటీని మంజూరు చేయాలని 2022లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కూడా ప్రభుత్వం ఇంకా అమలు చేయలేదు. అయితే స్థిర కాల ఉద్యోగులకు కూడా గ్రాట్యుటీ మంజూరు చేస్తున్నట్లు కేంద్రం చెబుతోంది. ఆశా వర్కర్ల వేతనాన్ని నెలకు రూ.2,000 నుండి రూ. 3,500 కి (రాష్ట్ర వాటాతో సహా) పెంచుతున్నట్లు మార్చి 2026లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రకటించింది. కానీ ఈ బడ్జెట్‌లో ఎటువంటి కేటాయింపులు లేదా ప్రకటన చేయలేదని వక్తలు ఆరోపించారు. 2009 నుండి, మిడ్ డే మీల్ కార్మికుల వేతనం నెలకు రూ.1000 (రాష్ట్ర వాటాతో సహా) తక్కువగా ఉంది. 2026-27 సంవత్సరానికి సక్షమ్ అంగన్‌వాడీ పోషణ్ 2.0 కోసం బడ్జెట్ కేటాయింపులు రూ. 23,100 కోట్లు. గత సంవత్సరం బడ్జెట్ రూ. 21,960 కోట్లు. గత సంవత్సరం బడ్జెట్ ప్రసంగంలో దాదాపు 8 కోట్ల మంది పిల్లలు, 2 కోట్ల మంది గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు అనుబంధ పోషకాహారాన్ని అందించే ఈ పథకానికి "పోషకాహార నిబంధనల కోసం వ్యయ నిబంధనలను పెంచుతామని" ఆర్థిక మంత్రి ప్రకటించారు. అనుబంధ పోషకాహార వ్యయ నిబంధనలను చివరిగా 2017లో సవరించారు. గత ఏడాదిలో ఒక్క పైసా కూడా పెంచలేదు. ఇప్పుడు అమలు నివేదిక 16 ఆర్థిక కమిషన్ అంచనాలో దీనిని మరింత చర్చించాల్సి ఉందని చెబుతోంది. రూ.1,140 కోట్ల పెరుగుదలను ఖర్చు నిబంధనలను పెంచడానికి ఉపయోగించి నప్పటికీ, అది పిల్లలకి 38 పైసలు అవుతుంది. ద్రవ్యోల్బణాన్ని పరిగణన లోనికి తీసుకుంటే పెరుగుదల రద్దు అవుతుంది. ఇది మోసం తప్ప మరొకటి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ పథకం 2025లో 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. 3.38 లక్షలకు పైగా అంగన్‌వాడీ కేంద్రాలకు స్వచ్ఛమైన తాగునీరు లేదు. 4.61 లక్షల కేంద్రాలకు మరుగుదొడ్ల సౌకర్యాలు లేవు. గత నాలుగు సంవత్సరాల్లో 2022 బడ్జెట్‌లో 14 లక్షల్లో రెండు లక్షల 'సాక్షమ్ అంగన్వాడీలు' నిర్మించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది, దాదాపు 60,000 అంగన్‌వాడీలను మాత్రమే ఉన్నతీ కరించారు. డిజిటలైజేషన్ అని పిలిచే మొబైల్ ఫోన్లను అందించడానికి, భర్తీ చేయడానికి ఎటువంటి కేటాయింపులు లేవు. ముఖ ఆధారిత హాజరు పేరుతో అవసరమైన వారిని మినహాయిస్తూ ఉన్నారు. స్కీమ్ వర్కర్ల పని పరిస్థితులను మెరుగు పరుస్తామని కేంద్ర క్యాబినెట్ మంత్రులు డిసెంబర్ 2025లో స్కీమ్ వర్కర్ల భారీ మిలిటెంట్ పోరాటం - కేంద్ర మంత్రుల ఘెరావ్ సందర్భంగా వాగ్దానాలు చేసారు. ఈ బడ్జెట్లో ఆ వాగ్ధానాలు ఏవీ నెరవేర్చ లేదు. 12 న పూర్తి సమ్మె, భారీ సమీకరణలు, రాస్తా రోకో రైల్ రోకో నిరసన ఉద్యమం ద్వారా మన బలాన్ని చూపించాలని, దీనిని స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు జరిగిన అతిపెద్ద సార్వత్రిక సమ్మెగా మార్చాలని, ఈ నిరవధిక సమ్మెతో మరింత తీవ్ర పోరాటాలకు సిద్ధంగా ఉండాలని అఖిల భారత అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమాఖ్య ప్రతినిధులు పిలుపును ఇచ్చారు.

పొగాకు రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు

# ప్రోత్సహించేందుకు కేంద్రం చర్యలు

### రాజమండ్రి ఎన్ఐఆర్‌సిఏ ద్వారా పోగాకు రైతులకు సాంకేతిక పరిజ్ఞానం
### ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖిత పూర్వక పూర్వక సమాధానం



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని గణనీయంగా తగ్గించాలనే సంకల్పంతో దేశ వ్యాప్తంగా పొగాకు సాగు చేస్తున్న రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి రామనాథ్ ఠాకూర్ వెల్లడించారు. ఈ మేరకు కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు మరో తొమ్మిది రాష్ట్రాల్లో పొగాకు పంట సాగువుతుందని, దేశవ్యాప్తంగా పొగాకు వాడకాన్ని తగ్గించేందుకు రాష్ట్రాల సహకారంతో అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, పొగాకు నాణ్యత, ఉత్పాదకత పెంపు, పొగాకులో హానికర పదార్థాల తొలగింపు ద్వారా ఎగుమతులను ప్రోత్సహించేందుకు తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో గల నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఆన్ కమర్షియల్ అగ్రికల్చర్ ద్వారా రైతులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిస్తున్నట్లు తెలిపారు. దీంతోపాటు ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద పంటల వైవిద్యేకరణ కార్యక్రమం ద్వారా పొగాకు రైతులుకు ప్రత్యామ్నాయ పంటలవైపు ప్రోత్సహించేందుకు అవసరమైన ఆర్థిక సహాయం అందించడంతో పాటు, సామర్థ్యాభివృద్ధి, మార్కెట్ అనుసంధానాల కోసం కేంద్ర ప్రభుత్వం తగిన నిధులు విడుదల చేసి వినియోగిస్తున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించినట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

మోహన్ బాబుపై

# క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

### మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేయాలి
### విద్యాశాఖ హోం శాఖ మంత్రులు వెంటనే స్పందించాలి



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కాకినాడ నగర కమిటీ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లాలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న మోహన్ బాబు యూనివర్సిటీ పై చర్యలు తీసుకోవాలని పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా నాయకులను మోహన్ బాబు యూనివర్సిటీ గూండాలు కిడ్నాప్ నిరసిస్తూ బాలజీ చెరువు సెంటర్లో నిరసన తెలియజేసి అనంతరం మోహన్ బాబు యూనివర్సిటీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు సి.హెచ్ లోవరాజు, ఎమ్.గంగా సూరిబాబు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో సినీ నటుడికీ చెందినటువంటి మోహన్ బాబు యూనివర్సిటీ లో అధిక పీజులకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ దశల వారి పోరాటాన్ని నిర్వహిస్తుంది. అందులో భాగంగా తిరుపతి కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజేయడానికి వెళుతున్న ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా కార్యదర్శి అక్బర్ ను, జిల్లా ఉపాధ్యక్షులు వినోద్ ను మోహన్ బాబు యూనివర్సిటీ కి సంబంధించిన కిరాయి గుండాలు 20 మంది కలెక్టర్ ఆఫీస్ ఎదురుగానే ఎస్ఎఫ్ఐ నాయకులు కిడ్నాప్ చేసి తీసుకెళ్ళిపోవడం దుర్మార్గం అని అన్నారు. యూనివర్సిటీలో అధిక ఫీజులు వసూలు చేస్తుంటే అనేకసార్లు ఫిర్యాదులు ఇచ్చిన పట్టించుకోలేదని విమర్శించారు. కళాశాలలో జరిగే దోపిడీలను ప్రశ్నిస్తే ఎస్ఎఫ్ఐ నాయకులు కిడ్నాప్ చేసి ఇప్పటికే వారిని పట్టుకోకపోవడం దుర్మార్గమన్నారు. పట్టించుకోవాల్సినటువంటి విద్యాశాఖ హోమ్ శాఖ మంత్రులు వెంటనే స్పందించి ఎస్ఎఫ్ఐ నాయకులు క్షేమంగా తీసుకురావాలని డిమాండ్ చేశారు. మోహన్ బాబు యూనివర్సిటీ పై జరిగే అన్యాయాలు అక్రమాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు కిడ్నాప్ చేయించినటువంటి మోహన్ బాబు పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికీ ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి టి రాజా మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహా కార్యదర్శి సంజయ్, కాకినాడ నగర కార్యదర్శి సత్యం, కాకినాడ నగర నాయకులు గమినివేలు, మణికంఠ, తేజశ్రీ , సాయి కిషోర్, తేజ తదితరులు పాల్గొన్నారు.

హౌస్‌హోల్డ్ సర్వేతో పాటు

# ఆస్తి పన్ను వసూలు చేయాలి

### రెవెన్యూ అధికారులకు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ ఆదేశాలు



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ నగరంలో హౌస్ హోల్డ్ సర్వే నిర్వ హణతో పాటు ఆస్తి పన్ను వసూలును సమాంత రంగా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ రెవెన్యూ శాఖ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలోని సమావేశ హాల్లో నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగం అధికారులతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థకు పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్ను బకాయిల వసూలుపై సమగ్రంగా చర్చించారు. నగరంలో మొండి బకాయిలు ఉన్న పన్ను దారుల నివాస ప్రాంతాలకు ప్రత్యక్షంగా వెళ్లి వారిని కలవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. మొండి బకాయిదారుల నుంచి పూర్తిస్థాయిలో పన్నులు వసూలు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. నిర్ణయించిన గడువులోగా 100 శాతం ఆస్తి పన్ను వసూలు లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రక్రియలో వార్డు సచివాలయాల అడ్మిన్ కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ లక్ష్యాలను సాధించాలని, బాధ్యతాయుతంగా పనిచేయాలని కమిషనర్ అధికారులకు సూచించారు. అలాగే యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను కూడా పూర్తిస్థాయిలో నిర్వహించాలని ఆదేశించారు. సర్వే కోసం ఇంటింటికి వెళ్లే సమయంలోనే సంబంధిత ఇంటి ఆస్తి పన్ను వివరాలను పరిశీలించి పెండింగ్ ఉంటే వెంటనే పన్ను వసూలు చేయాలని స్పష్టం చేశారు. నగర అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ఆస్తి పన్నుల వసూలు ఎంతో కీలకమని, రెవెన్యూ పెరుగుదలతో నగరపాలక సంస్థ మరింత సమర్థవంతంగా సేవలు అందించగలదని కమిషనర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ కే.శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా

# వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలి

### వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్యే వనమాడి ఫిర్యాదు



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నాయకులు అంబటి రాంబాబు, జోగు రమేష్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) మంగళ వారం కాకినాడలోని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ప్రజాప్రతినిధులు వ్యక్తిగత దూషణలకు పాల్పడటం సరికాదన్నారు. సీఎం చంద్రబాబు ప్రతిష్ఠను దిగజార్చేలా చేసిన వ్యాఖ్యలపై తక్షణమే కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను వనమాడి కోరారు. పోలీసులు ఫిర్యాదును స్వీకరించి ఈ విషయంపై విచారణ చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు మల్లిపూడి వీరు, బచ్చు శేఖర్, పలివెల రవి అనంత కుమార్, తుమ్మల సునీత, అమన్ జైన్, గదుల సాయిబాబు, కొల్లాబత్తుల అప్పారావు, చింతలపూడి రవి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో ఐసిడిఎస్‌కి నిధులు పెంచాలి

### కాకినాడ రూరల్ ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట బడ్జెట్ పత్రాలు దగ్ధం




**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఐసిడిఎస్ కు నిధులు పెంచాలని నిరసిస్తూ కాకినాడ రూరల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట బడ్జెట్ పత్రాలు దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రూరల్ ప్రాజెక్ట్ అధ్యక్షులు వీరవేణీ, సిఐటియు కాకినాడ రూరల్ మండల కార్యదర్శి టి రాజా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ కు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఐ సి డి ఎస్ గత 50 సంవత్సరాలుగా ఉన్న కేంద్ర ప్రభుత్వం నిధులు పెంచి బలోపేతం చేసే విధంగా కాకుండా నిధులు తగ్గిస్తూ నిర్వీర్యం చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నారు విమర్శించారు. అంగన్వాడీలకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీమ్ వర్కర్ల జీతాల పెంచడం లేదన్నారు. అంబానీ, ఆదాని వంటి సంస్థలకు రాయతీలు ఇస్తూ సామాన్య ప్రజలపై భారాలు వేస్తున్నారన్నారు. ఐసిడిఎస్ ఏర్పడి నేటికీ 50 ఏళ్లుపూర్తవుతున్న కనీసం అంగన్వాడి సెంటర్ల అభివృద్ధికి కనీస సౌకర్యాలకు నిధులు కేటాయించకపోవడం దారుణం అన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12 తేదీన జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నూకరాజు, త్రిమూర్తులు, అంగన్వాడి సెక్టార్ నాయకులు వరలక్ష్మి, కనకమహాలక్ష్మి, రాజేశ్వరి, సత్యవేణి, భవాని, ఆచారత్నం, నాగజ్యోతి, లక్ష్మి, తనుజ తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థాన భూములను స్వాహా చేస్తున్న ప్రైవేట్ వ్యక్తులు

### మాజీ కార్పొరేటర్ ఎంజికే కిషోర్ కుమార్ ఆగ్రహం



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక జగన్నాధపురం శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ సర్వేశ్వర స్వామివారి ఆలయ భూముల్లో అక్రమ షాపులను నిలుపుదలచేయాలంటే మాజీ కార్పొరేటర్ ఎం.జి.కె. కిషోర్ ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవస్థానానికి చెందిన 200 గజాల ఖాళీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆలయం పునర్నిర్మాణ నేపథ్యంలో ఇటువంటి చర్యల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతీయడమే కాక శతాబ్ద చరిత్ర గల ఆలయాలను అప్రతిష్టపాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఇరుకుగా ఉన్న రోడ్డుపై భవిష్యత్తులో రోడ్డు విస్తరణ ప్రణాళికలో ఉన్న నేపద్యంలో ఇటువంటి నిర్మాణాలు చేపట్టడం దేవాలయ భవిష్యత్తుక లేక ప్రైవేట్ వ్యక్తుల జేబులు నింపడానికా అని పేర్కొన్నారు. ఈ ఆలయం గతంలోఅయ్యప్ప స్వామి, లక్ష్మీ నరసింహం స్వామి, సుబ్రహ్మణ్య స్వామి ఆలయాలు నిర్మాణాలు చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. ప్రతి ఏడాది అయ్యప్ప భక్తులు ఈ ఆలయంలో ఇరుముడి కట్టించుకోవడం జరిగేదని, ఆలయం లేకపోవడం వలన అయ్యప్ప భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేటు వ్యక్తులతో కలిపి షాపు లు నిర్మాణం చేసి దేవాదాయ శాఖ నిర్లక్ష్యంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు దీనిని ఎట్టి పరిస్థితిలో అడ్డుకుంటామని పేర్కొన్నారు.

# విద్యార్ధులకు ఉచిత కళ్లజోళ్ల పంపిణీ



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లా అంధత్వ నివారణా కార్యక్రమంలో బాగంగా, కాకినాడ జిల్లాలో ఉన్న వివిధ పాఠశాలలలో విద్యార్ధులకు ఆప్తాలమిక్ ఆఫీసర్ లచే కంటి పరీక్షలు నిర్వహించగా, 3800 మంది విద్యార్ధులకు దృష్టి లోపం గుర్తించి, కళ్ళజోళ్ళు కొరకు సిపారసు చేయబడ్డారు. ఈ విద్యార్థులు అందరికి జిల్లా అంధత్వ నివారణా కార్యక్రమంలో బాగంగా ఉచిత కళ్ళజోళ్ళను అందించే ప్రక్రియను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జె.నరసింహా నాయక్ ఛాంబర్‌లో ప్రారంభించి, విద్యార్ధులకు కళ్ళజోళ్ళను అందించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జె.నరసింహా నాయక్ మాట్లాడుతూ విద్యార్ధులు అందరూ క్రమం తప్పకుండ కంటి పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వం వారు ఉచితంగా అందిస్తున్న కళ్ళజోళ్ళను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం డిఎంవో డాక్టర్ ఐ.ప్రభాకర్, పి.ఒ.ఆర్.బి.యస్.కె. డాక్టర్ అరుణ, లోజిల్లా అందత్వ నివారణ మేనేజర్ డాక్టర్ వి.శ్రీవిద్య, పెద్దాపురం దివిసినల్ పి.ఒ. డాక్టర్ ప్రశాంతి, డా.కమల్నాద్. ఆప్తాలమిక్ ఆఫీసర్లు చంద్రశేఖర్, యోగేశ్వరి, గంగ మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

పిఠాపురంలో మహాశివరాత్రికి భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లను

# పరిశీలించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ బిందు మాధవ్



**పిఠాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ నెల 13 నుంచి 18 వరకు పిఠాపురం పాదగయ క్షేత్రం శ్రీ కుక్కుటేశ్వర స్వామి దేవస్థానంలో జరగనున్న శివరాత్రి ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించి జిల్లా అధికారి యంత్రాంగం నుంచి చేపట్టాల్సిన ఏర్పాట్లపై మంగళవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి బిందు మాధవ్, పాడా, మున్సిపాలిటీ, రోడ్డు భవనాలు, దేవాలయ, ధర్మదాయ, రెవిన్యూ, మత్స్య, వైద్య ఆరోగ్యం, ఆర్డబ్ల్యూఎస్ అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో కలిసి ఆలయ ప్రదేశాలను పరిశీలించారు. శివరాత్రి సందర్భంగా పిఠాపురం పాదగయ క్షేత్రంలోని కుక్కుటేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులు స్నానాల ఘట్టం, దర్శన మార్గాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, భోజన ఏర్పాట్లు, బందోబస్తు, విద్యుత్ సరఫరా, వైద్య శిబిరాలు ఏర్పాటు, సాధారణ ప్రజలు, విఐపిల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, బారికేడ్ల ఏర్పాటు, భక్తుల రద్దీని నియంత్రించేందుకు క్యూలైన్లు, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శాఖ వారిగా చేపట్టాల్సిన పనులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల13 నుంచి 18 వరకు శివరాత్రి ఉత్సవాల సందర్భంగా పిఠాపురం పాదగయ క్షేత్రానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరుకానున్నారన్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా శాఖల ద్వారా చేపట్టాల్సిన పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట ఏఎస్పీ మానీష్ పాటిల్ దేవరాజ్, పాడా పీడీ ఎ.శ్రీనివాసరావు, పిఠాపురం కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం ఈవో జగన్మోహన్ శ్రీనివాస రావు, ఆర్ అండ్ బీ ఎస్ఈ జీ.కాంతు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎండీ మతీన్, పిఠాపురం మున్సిపల్ కమిషనర్ కనకారావు, పిఠాపురం తహసీల్దార్, ఎంపీడీవో, వైద్య ఆరోగ్యం, అగ్నిమాపక, పోలిస్ శాఖల ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్

బుధవారం, 04 ఫిబ్రవరి 2026
www.viswamvoice.com





# రాజకీయ నాయకుల ఇళ్ళు తగలబెట్టడం దారుణం

**మాజీ మంత్రుల ఇళ్ళపై ఇలాంటి దాడి ఎప్పుడూ చూడలేదు - రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయి : ముద్రగడ పద్మనాభం**
**బాధితులను నిందితులు చేస్తున్న కూటమి ప్రభుత్వం : చెల్లుబోయిన వేణు - పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడం సరికాదు : తోట త్రిమూర్తులు**
**జైలులో అంబటి రాంబాబుతో ములాఖత్ అయిన వైసీపీ నేతలు**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో మాజీ మంత్రులపై ఈ రకమైన దాడి తన 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎపుడు చూడలేదని కాపు ఉద్యమ నేత ముద్యగడ పద్మనాభం విమర్శించారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండులో ఉన్న వైసీపీ నాయకుడు,మాజీ మంత్రి అంబటి రాంబాబును మంగళవారం ముద్రగడ, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ములాఖత్ ద్వారా కలిశారు.అనంతరం జైలు బయట వారు మీడియాతో మాట్లాడారు.ముద్రగడ మాట్లాడుతూ, రాజకీయ నాయకుల ఇళ్ళు తగలబెట్టడం.. చాలా దారుణమని,బాధగా ఉందని ఇది మంచి సంప్రదాయం కాదని అన్నారు. బూతులు తిట్టే విధానం రాజకీయాల్లో ఎప్పుడు చూడలేదని,ఎదుటి వ్యక్తిని రెచ్చగొట్టడం ఎపుడు చూడలేదని అన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి కలవలేదని సారీ చెప్తే ఆయన గౌరవం పెరిగి ఉండేదని ముద్రగడ వ్యాఖ్యానించారు. చాలా సీనియర్ ముఖ్యమంత్రిని అని చెప్పుకుంటున్నారు కానీ అది జరగడం లేదని,చంద్రబాబు మీలో మార్పు రావాలి, కాని ఆ మార్పు ఎప్పటికీ రాదని అన్నారు. మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ఆటవిక పాలన సాగుతోందని, రాష్ట్రంలో కొత్త పోకడని తీసుకొచ్చారని, బాధితుల ముద్దాయి అవుతున్నారని, ఇది ప్రజాస్వామ్యంలో ఎక్కడా లేదని విమర్శించారు. లడ్డూ కల్తీ నెయ్యి అనే విషయంలో వాస్తవం లేదని, జంతు కొవ్వు కలవలేదని అంబటి రాంబాబు మాట్లాడారు.. సిబిఐ చార్జి షీట్లో పేర్కొన్న అంశాన్ని ఆయన ప్రస్తావించారని, ఆవు కోవ్వు కలిసిందని పోస్టర్లు సంస్కృతి తీసుకొచ్చారని,దీన్ని ప్రశ్నించినందుకు అంబటి రాంబాబుపై దాడి చేయిస్తారా. అని ప్రశ్నించారు. అంబటి రాంబాబుపై ఒక మహిళా ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు చంద్రబాబుకు వినపడలేదా అని అన్నారు. దాడి చేసిన వారికి పోలీసు అధికారులు వత్తాసు పలకడం తప్ప.. కాకి యూనిఫామ్ వల్ల రక్షణ ఉందా అనే అనుమానం కలుగుతోందని వేణు అన్నారు. మహిళలు ఇంట్లో ఉన్నారటని చూడకుండా దాడి చేసిన విధానం ప్రజలు గమనించారని,పట్టపగలు ప్రజాస్వామ్యం ఖూని అయిందనడానికి ఇంతకంటే సాక్ష్యం ఏం కావాలని ఆయన మండిపడ్డారు.మాజీ మంత్రికి ఇవ్వాల్సిన ప్రోటోకాల్ అంబటికి సెంట్రల్ జైల్లో పాటించడం లేదని ఆరోపించారు.రేపటి నుంచి సినిమా చూపిస్తానని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడటం ఎలా చూడొచ్చని ఆయన విమర్శించారు.ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ అంబటి రాంబాబు ఇంటిపై దాడి సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని ఆరోపించారు.ఇలా దాడులు చేయడం మంచి సంస్కృతి కాదని ఆయన హితవు పలికారు.సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,రుడా మాజీ చైర్ పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, నక్కా శ్రీనగేష్, అడపా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో కల్తీ నెయ్యి కాదు

## చంద్రబాబు కల్తీ రాజకీయం మానుకో..

**- హిందువుల మనోభావాలు గాయపర్చిన ఈ ప్రభుత్వం ప్రజలకు క్షమాపణలు చెప్పాలి: వైస్సార్సీపీ మైనార్టీ నాయకులు**



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం రూరల్ స్థానిక బొమ్మూరులో వైస్సార్సీపీ జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వైస్సార్సీపీ జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహమ్మద్ హమీద్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర పరిస్థితి ఎమర్జన్సీ ని తలపించే విధంగా ఉందని, రాష్ట్ర ప్రజలు త్వరగా ఎన్నికలోస్తే బాగుండును వైస్సార్సీపీ పట్టంకట్టే విధంగా ఆలోచిస్తున్నారని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలుచేయడంలో దృష్టి పెట్టకుండా వైస్సార్సీపీని భూస్తాపితం చేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు కూటమి ప్రభుత్వం ఆలోచనలు సాగుతున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఏమి సందేశం ఇస్తుందో తెలియచేయాలన్నారు. తిరుపతి శ్రీవారి లడ్డు ప్రసాదం విషయంలో సుప్రీం కోర్ట్ లడ్డు ప్రసాదం లో జంతువుల కొవ్వు కలవలేదని చెప్పిన ఉదంతంలో ప్రజలను పక్కదోవ పట్టించడానికి వైస్సార్సీపీ నాయకులు, మాజీ మంత్రి అంబటి రాంబాబును అరెస్ట్ చేయడం, మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటిపై పెట్రోల్ బాంబు దాడి వంటి చర్యల వలన ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. అంబటి రాంబాబు, జోగి రమేష్ కుటుంబాలకు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ నిజాం, జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ మహమ్మద్ ఆరిఫ్, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఇబ్రహీంబాషా,జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ మస్తాన్ బేగ్, జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ మీరావలి తదితరులు పాల్గొన్నారు.

దళితవాడలో సంత శిరోమణి

## గురు రవి దాసు జయంతి వేడుకలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు తగరం సురేష్ ఆధ్వర్యంలో సంత్ శిరోమణి గురు శ్రీ రవిదాస్ జి 649 జయంతి ఉత్సవాల ఘనంగా నిర్వహించారు. స్థానిక చర్చ్‌పేటలో గల చర్మకారుని గృహములో తేనేటి విందు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు విచ్చేశారు. దళితవాడలో సంత శిరోమణి గురు రవి దాసు జయంతి వేడుకలు చేసి ఆయన చిత్రపటానికి చరిత్రను 15వ శతాబ్దంలో కుల వివక్ష అంటరానితన నిర్మూలన దళితుల యొక్క హక్కులు కోసం ఆయన చేసిన పోరాటాలు త్యాగాలను గుర్తు చేసి, చర్మ కార్మికులను గుర్తించి వారిని సన్మానించి వారికి సంత్ రవి దాస్ చిత్రపటాన్ని బహుకరించి నూతన వస్త్రాలు ఇవ్వటం జరిగింది.రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్, అలాగే ఎస్సీ మోర్చా అధ్యక్షులు పనతల సురేష్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండల గ్రామాలలో ఈ కార్యక్రమం చేస్తూ దళితుల గొప్ప చరిత్రను సమాజానికి పరిచయం చేసే విధంగా యోజన చెయ్యటం జరిగింది.అనంతరం చారిత్రాత్మక బడ్జెట్ ఇచ్చినందుకు ప్రధాని మోదీ కి మరియు నిర్మల సీతారామన్ కి పాలాభిషేకం చేయటం జరిగింది.ఈ కార్యక్రమం జిల్లా ప్రెసిడెంట్ పిక్కి నాగేంద్ర,రాష్ట్రా ఎస్సీ మోర్చా కార్యదర్శి మట్టాది రమణ,ఎస్సీ మోర్చా గోదావరి జోనల్ ఇంచార్జి సుమన్,రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కాలేపు సాయి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పన్నాల సంతోషి పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ సేవలు మరింత విస్తరించాలి

**స్వర్ణాంధ్ర రాంబాబుకి దేవుడు శక్తి సామర్థ్యాలు ఇవ్వాలి**
**22వ వార్షికోత్సవంలో స్వర్ణాంధ్ర సేవలను ప్రశంసించిన దాతలు - ఘనంగా 22వ వార్షికోత్సవ వేడుకలు**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్వర్ణాంధ్ర సేవా సంస్థ అంటే వృద్ధులు నిరాశ్రయుల పాలిట ఒక బ్రాండ్‌గా మారిందని రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పీవీ రామ లింగేశ్వర్ అన్నారు. ఆ సంస్థను గత 22 సంవత్స రాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహ కులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబుకి ఆ భగవంతుడు మరింత శక్తి సామర్థ్యాలు ఇవ్వాలని ఆకాంక్షించారు. స్థానిక లాలాచెరువు స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ ప్రాంగణంలో మంగళవారం సంస్థ 22వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, తూర్పుగోదావరి జిల్లా మెప్మా పీడీ టి.కనకరాజు తదితరులు కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గుబ్బల రాంబాబు స్వర్ణాంధ్ర సేవా సంస్థను నిర్వహించినట్టుగా మరెవరు నిర్వహిం చలేరని ప్రశంసించారు. సేవా సంస్థతో పాటు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కంబాల చెరువు వద్ద నడుస్తున్న నైట్ షెల్టర్ ను కూడా స్వర్ణాంధ్ర నిర్వహించడం అభినందనీ యమన్నారు. గత 22 సంవత్సరాలుగా వృద్ధుల సేవకు అంకితమై నిరాదరణకు గురైన వారిని అన్ని విధాలుగా ఆదరిస్తూ స్వర్ణాంధ్ర సేవా సంస్థ తరఫున వారికి అండగా నిలబడుతున్న రాంబాబును వారు మన స్ఫూర్తిగా అభినందించారు. స్వర్ణాంధ్ర సేవలు భవిష్యత్తులో మరింత విస్తరించాలని ఇంకా ఎక్కువ మందికి సేవలదించేలా దాతలు తమ దాతృత్వాన్ని చాటుకుంటూ రాంబాబుకి సహకరించాలని ఆకాంక్షించారు. ఎన్నో కోట్ల మందికి సేవలందించిన విశ్వమాత మదర్ తెరిసాను స్ఫూర్తిగా తీసుకుని స్వర్ణాంధ్ర సేవా సంస్థను నిర్వహించడం గుబ్బల రాంబాబు దార్శనికతకు నిదర్శనమని కొనియా డారు. స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకులు గుబ్బల రాంబాబు మాట్లాడుతూ 22 సంవత్సరాలుగా వృద్ధులకు ఆశ్రయం కల్పించడంతోపాటు వారి ఆకలి తీర్చి ఆరోగ్య పరిరక్షణ చేసే భాగ్యం దక్కిందని పేర్కొ న్నారు. స్వర్ణాంధ్ర సేవా సంస్థ 2018 లోనే ఉత్తమ సేవలకు గాను అవార్డు పొందిందని, ఇటీవల స్వచ్ఛ ఎన్జీవో అవార్డును కూడా పొందడం గర్వ కారణం అన్నారు. ఈ సేవలు అందించేందుకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అందరు సహకారంతో స్వర్ణాంధ్రను విజయవంతంగా నడుపుతున్నామని భవిష్యత్తులో మరింతగా ముందుకు తీసుకుని వెళ్లేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథు లకు గుబ్బల రాంబాబు చేతుల మీదుగా దుశాలువ, జ్ఞాపికతో చిరు సత్కారం చేశారు. స్వర్ణాంధ్ర సేవలను అభినందిస్తూ గుబ్బల రాంబాబుకు చిరు సత్కారం చేశారు. అనంతరం వృద్ధులకు దుస్తులు, చేతి కర్రలు వంటి ఉపకారణాలు పంపిణీ చేశారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ దాతలకు సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ డిజిఎం పివి చలపతిరావు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కే. సత్యనారాయణరాజు, భీమశంకరం, డాక్టర్ ఎం ప్రసాద్ రావు, డాక్టర్ బల్ల శ్రీనివాస్, దేవానంద్, సత్యనారాయణ, స్వర్ణాంధ్ర సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్ కం రైలు వంతెనపై

# రోడ్డు ప్రమాదం చాలా దారుణం

**ముగ్గురు దుర్మరణం అందులో ఇద్దరు 20 సంవత్సరాల యువకులు.. మిగిలిన ఒక వ్యక్తి హాస్పటలో చికిత్స..**
**- బ్రిడ్జి మీద రోడ్ అధ్వాన్న స్థితిలో, లైట్లు కూడా సరిగా వెలగక అనేక ప్రమాదాలు.**
**- రోడ్ ప్రమాద మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలిపిన మార్గాని భరత్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గత రాత్రి రాజమండ్రి కొవ్వూరు మధ్య గల రోడ్ కం రైలు వంతెన మీద జరిగిన రోడ్ ప్రమాదం పైన వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ భరత్ రామ్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. చనిపోయిన బాధితుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కొన్ని ఏళ్ల నుంచి ఒకప్పటి తూర్పు పశ్చిమ జిల్లాలను కలిపే పేరు ప్రఖ్యాతలు గాంచిన ఈ వంతెన తూర్పు గోదావరి జిల్లాల ప్రజలతో నిత్యం ఎప్పుడూ రద్దీగా ఉండే మార్గం, గత జగన్ ప్రభుత్వంలో ఈ వంతెన మరమత్తులు చేయడానికి రైల్వే శాఖ వారు రహదారుల శాఖ వారితో మాట్లాడి పనులు ప్రారంభించడం జరిగింది. కానీ కూటమి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా గుంతలు పడిన రోడ్ ను కానీ, భద్రతపరంగా బారికేడ్లను ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు. ఆ పనులను గాలికి వదిలేసి ఈ రోజున ప్రమాదాలకు కారణం ఈ కూటమి ప్రభుత్వ తీరు అని భరత్ మండిపడ్డారు. అప్పట్లో భారీ వాహనాలను ఈ బ్రిడ్జి మీద అనుమతి లేకుండా బారికేడ్లను ఏర్పాటు చేసాము ఎందుకని అంటే ఎన్నో ఏళ్ల క్రితం నిర్మితమైన ఈ రహదారి భారీ వాహనాల నిత్యం రద్దీతో ఉంటే ఆ బరువుని తట్టుకునే అవకాశం తక్కువ ఉంటుంది అలాగే భారీ ప్రమాదాలకు దారి తీయవొచ్చునే ముందు చూపుతో చేపట్టిన చర్య అని దానిని కూడా గాలికి వదిలేసి ప్రజల ప్రాణాలు అంటే విలువ లేకుండా ప్రవర్తిస్తున్న ఈ కూటమి ప్రజా ప్రతినిధులు అని భరత్ అన్నారు. రహదారి గోతులతో, సరి అయిన విద్యుత్ దీపాలు లేకుండా నిత్యం రద్దీగా ఉండే ప్రాముఖ్యమైన రహదారిని అలా వదిలెయ్యడం ప్రజల ప్రాణాలతో చెలగాటం అడటమే!! ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కనులు తెరిచి తక్షణమే రహదారి మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని భరత్ డిమాండ్ చేశారు.

విద్యార్థి సంఘం నేతలను

## కిడ్నాప్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యార్థి నాయకులను కిడ్నాప్ చేసిన తిరుపతి చెందిన యూనివర్సిటీ యాజమాన్యంపైన క్రిమినల్ కేసులు నమోదు బౌన్సర్లను అరెస్టు చేయాలని పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ కిరణ్ కుమార్ ఓ ప్రకటన ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్ మాట్లాడుతూ తిరుపతి నగరంలో ఉన్న ఈ యూనివర్సిటీలో అక్రమంగా ఫీజుల దోపిడీ అరికట్టాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద శాంతియుతంగా ఆందోళన చేపట్టి వెళ్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ జిల్లా నాయకులు వినోదులను బౌన్సర్లు 40 మంది విద్యార్థి నాయకుల పైన దాడి చేసి కిడ్నాప్ చేయడానికి తీవ్రంగా ఖండించారు. తక్షణమే బౌన్సర్ల పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి ఈ సంఘటనకు బాధ్యులైన యూనివర్సిటీ నిర్వాహకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ఎస్ఎఫ్ఐ నాయకులను కిడ్నాప్ చేసిన

## రౌడీలపై క్రిమినల్ కేసులు పెట్టాలి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తిరుపతికి చెందిన ఓ యూనివ ర్సిటీలో ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడు తున్న ఎస్.ఎఫ్.ఐ నాయకులను కిడ్నాప్ చేయించినందుకు గాను యూని వర్సిటీ నిర్వాహకుడు దిష్టి బొమ్మను రాజమండ్రి వై జంక్షన్ లో తగలబెట్టిన ప్రజా సంఘాలు.ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ఎన్. రాజా, సి.ఐ.టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. పవన్, డి.వై.ఎఫ్.ఐ జిల్లా కన్వీనర్ వి. రాంబాబు, జనవిజ్ఞాన వేదిక నాయకులు తాతారావు మాట్లాడుతూ ఈ యూనివర్సిటీలో ఫీజులు దోపిడీ అరికట్టాలన్నారు. విద్యార్థులకు న్యాయం చేయాలని ఎస్.ఎఫ్.ఐ నాయకత్వం అధికారులకు అనేక మార్లు వినతిపత్రాలు అందజేసిన ఉపయోగం లేకపోవటంతో ఎస్.ఎఫ్.ఐ ఈ రోజు తిరుపతి కలెక్టరేట్ వద్ద ధర్నాకు పిలుపు నిచ్చారని దీంతో సహించలేని యూనివర్సిటీ యాజమాన్యం కలెక్టరేట్ కి వెళ్తున్న ఎస్.ఎఫ్.ఐ తిరుపతి జిల్లా కార్యదర్శి అక్బర్, జిల్లా ఉపాధ్యక్షుడు వినోద్ ని 40 మంది కార్ల మీద వచ్చి దురుషుగా దాడి చేసి కిడ్నాప్ చేయటం దుర్మార్గమని, తక్షణమే రౌడీ మూకలను అరెస్టు చేసి క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు.ఈ అక్రమాల యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలని, ఫీజుల దోపిడీ నుంచి విద్యార్థులను కాపాడాలని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనపై స్పందించాలన్నారు. అలాగే ఫీజు రీయంబర్స్మెంట్ రాక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, పెండింగులో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ యూనివర్సిటీలో విచ్చల విడిగా ఫీజులు దోపిడీ చేస్తున్నాయని, ఈ దోపీడిని అరికట్టడం లో విద్యాశాఖ విఫలం అయిందని. ప్రైవేట్ యూనివర్సిటీల్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు వై. భాస్కర్ జిల్లా కమిటీ సభ్యులు కె. జ్యోతి, ఎస్. కనక, శివబాలాజీ, సౌమ్య, లహరి, నాగ చైతన్య ఎస్.ఎఫ్.ఐ నాయకులు సంధ్య, అఖిల్, మౌళి, తేజ, సత్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఢిల్లీ రిపబ్లిక్ పేరేడ్లో పాల్గొన్న

## హరిప్రియకు అభినందన సత్కారం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపాన ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన తృతీయ బీకాం చదువుతున్న ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ ఎం.హరిప్రియ ఢిల్లీ నుండి రిపబ్లిక్ డే పెరేడ్ లో పాల్గొని విజయవంతంగా తిరిగి వచ్చిందనీ ఆదిత్య ఎన్. ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జి.వి.ఎస్.నాగేశ్వర రావు ఓప్రకటనలో తెలిపారు.భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో, ఎన్.ఎస్.ఎస్.నేషనల్ అధికారులతో ఏపీ అధికారులతో కలిసి , ఈమె సాంస్కృతిక కార్యక్రమాల లో పాల్గొన్న పలు చిత్రాలను డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి, ప్రిన్సిపాల్స్ ఎస్. కె. ఎన్.రెహమాన్,సిహెచ్ ఫణి కుమార్,వైస్ ప్రిన్సిపాల్ ఆనంద్ లు చూసి,అభినందనలతో పాటు బొకేలు,జ్ఞాపిక ఇచ్చి సత్కరించారు.డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి మాట్లాడుతూ హరిప్రియ వాలంటీర్లు ఆదిత్య కీర్తిని శిఖరాయమానం చేస్తున్నారని ప్రస్తుతించారు.ఆదిత్య ఎన్. ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జి. వి.ఎస్.నాగేశ్వరరావు అకుంఠిత దీక్ష,కృషి ఆమెను ఈ దిశగా నడిపించాయని డాక్టర్ బి.హెచ్.వి.రమాదేవి చెప్పారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన పోలుకొండ సాయి,బి.విమల తమ అభినందనలు తెలియజేశారు.

### మతమార్పిడి నిరోధక చట్టాలపై

# సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు..

## సమాధానం కోరుతూ కేంద్ర, రాష్ట్రాలకు సమన్లు



మతమార్పిడి నిరోధక చట్టాల రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ చర్చెస్ ఇన్ ఇండియా దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం (ఫిబ్రవరి 2) విచారించింది. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాజస్థాన్, అరుణాచల్ ప్రదేశ్ సహా 12 రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలకు వారి కౌంటర్-అఫిడవిట్‌లను దాఖలు చేయడానికి కోర్టు నాలుగు వారాల సమయం ఇచ్చింది. మతమార్పిడి నిరోధక చట్టాల రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ చర్చెస్ ఇన్ ఇండియా దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం (ఫిబ్రవరి 2) విచారించింది. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాజస్థాన్, అరుణాచల్ ప్రదేశ్ సహా 12 రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలకు వారి కౌంటర్-అఫిడవిట్‌లను దాఖలు చేయడానికి కోర్టు నాలుగు వారాల సమయం ఇచ్చింది. సీనియర్ న్యాయవాది మీనాక్షి అరోరా ద్వారా NCCI దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం, మతమార్పిడి నిరోధక చట్టాల అమలుపై వెంటనే స్టే ఇవ్వాలని కోరింది. CJI సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం NCCI వాదనలను పరిగణనలోకి తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం తోపాటు 12 రాష్ట్ర ప్రభుత్వాల నుండి నాలుగు వారాల్లోగా స్పందనలు తెలియజేయాలని సమన్లు జారీ చేసింది. కొత్త పిల్‌ను అదే కేసులో దాఖలైన ఇతర పిటిషన్లతో జతచేయాలని, ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం వాటన్నింటినీ కలిపి విచారిస్తుందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశించారు. ఈ కేసుకు సంబంధించిన సారూప్య పిటిషన్లన్నింటినీ కలిపి జతచేయాలని కోర్టు ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు హాజరై ప్రభుత్వ వాదనలు వినిపించారు. రాష్ట్ర చట్టాలను సవాలు చేస్తూ దాఖలైన ఇలాంటి పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని మెహతా కోర్టుకు తెలిపారు. వారి స్పందన సిద్ధంగా ఉందని, త్వరలో దాఖలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. అయితే NCCI న్యాయవాది మీనాక్షి అరోరా కోర్టులో వాదిస్తూ, ఒడిశా, రాజస్థాన్ కూడా తమ సొంత చట్టాలను రూపొందించుకున్నాయని, వీటిని మునుపటి పిటిషన్లలో సవాలు చేయలేదన్నారు. ఇతర చట్టాలకు కూడా సవరణలు చేశామని, వీటిని సవాలు చేయలేదని ఆమె అన్నారు. అన్ని స్టాండింగ్ కౌన్సెల్‌లకు నోటీసులు అందించాలని తాను భావిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఇరు పక్షాల వాదనలు విన్న తర్వాత, నోటీసులు జారీ చేయాలని ధర్మాసనం ఆదేశించింది. ప్రతి నోటీసు కాపీని రాష్ట్ర అటార్నీ జనరల్‌కు పంపాలని కోర్టు ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం తోపాటు 12 రాష్ట్రాలు నాలుగు వారాల్లోపు కౌంటర్ అఫిడవిట్‌లు దాఖలు చేయాలి. ప్రతివాదులు ఉమ్మడి కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలి. కేసు ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, దానిని ముగ్గురు న్యాయమూర్తుల బెంచ్ ముందు సమర్పించాలని ధర్మాసనం పేర్కొంది. క్రైస్తవ సంస్థ తరపు న్యాయవాది మీనాక్షి అరోరా వాదిస్తూ, కొన్ని రాష్ట్ర చట్టాలు మత మార్పిడులకు వ్యతిరేకంగా ఫిర్యాదులు దాఖలు చేయమని గ్రూపులను ప్రోత్సహిస్తాయని, దీనివల్ల అనేక ఫిర్యాదులు వస్తున్నాయని వాదించారు. అనేక రాష్ట్రాల్లో ఈ చట్టాలు విస్తృతంగా దుర్వినియోగం అవుతున్నాయని, పౌరుల ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తున్నాయని పిటిషనర్లు ఆరోపించారు. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అరోరా వాదనలను వ్యతిరేకిస్తూ, ఈ చట్టాలు సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం నిర్ణయం పరిధిలోకి వస్తాయని వాదించారు. కేంద్రంతో పాటు, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, అరుణాచల్ ప్రదేశ్, గుజరాత్, జార్ఖండ్, ఉత్తరాఖండ్, హర్యానా, మధ్యప్రదేశ్, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్‌లకు కూడా సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. గతంలో, సెప్టెంబర్ 16, 2025న, అనేక రాష్ట్రాలు ఆమోదించిన మతమార్పిడి నిరోధక చట్టాలపై స్టే విధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ఆయా రాష్ట్రాల నుండి స్పందనలు కోరింది. ప్రతిస్పందనలు అందుకున్న తర్వాత అటువంటి చట్టాల అమలును నిలిపివేయాలనే అభ్యర్థనను పరిశీలిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. అనేక రాష్ట్రాలు ఆమోదించిన మతమార్పిడి నిరోధక చట్టాల రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు విచారిస్తోంది. ఈ కేసులో కమ్యూనికేషన్‌ను క్రమబద్ధీకరించడానికి, సుప్రీంకోర్టు పిటిషనర్ల తరపున న్యాయవాది సృష్టిని, ప్రతివాద రాష్ట్రాల తరపున న్యాయవాది రుచిరను నోడల్ న్యాయవాదులుగా నియమించింది.

# దేశం నుంచి వెళ్లిపోండి..

## వాట్సప్‌కు సుప్రీంకోర్టు స్ట్రాంగ్ వార్నింగ్




వాట్సప్‌కు సుప్రీంకోర్టు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. వినియోగదారుల డేటాను వ్యాపార ప్రయోజనాలకు ఉపయోగించుకోవడానికి అనుమతించాలని కోరుతూ వేసిన పిటిషన్‌పై సీరియస్ అయింది. దేశ పౌరుల డేటాను దోపిడీ చేసే చర్యలకు తాము అనుమించేదే లేదని తెలిపింది. ఎట్టి పరిస్థితుల్లోనూ అది జరగదని స్పష్టం చేసింది. ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజ సంస్థ మోటా, వాట్సాప్‌కు సుప్రీంకోర్టు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. వాట్సప్ గోపత్యా విధానంపై మోటాను హెచ్చరించింది. నిబంధనలు పాటించకపోతే భారతదేశం నుంచి వెళ్లిపోవచ్చంటూ సీరియస్ అయింది. వాట్సప్ గోప్యతా విధానం 2021కి సంబంధించిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జిస్టిస్ సూర్య నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా తమ దేశ ప్రజల గోప్యతో మీరు ఆటలాడుకోలేరని, తమ డేటాలో ఒక్క అంకెను కూడా మీరు పంచుకోవడానికి అనుమతించేలేది లేదని తేల్చేసింది. భారతీయుల డేటాను దోపిడీ చేయడానికి కుదరదని, అవసరమైతే భారత్ నుంచి వెళ్లిపోవచ్చంటూ సుప్రీంకోర్టు సీరియస్ అయింది. నిబంధనలు పాటించనందుకు కంపెనీ లాం ట్రిబ్యునల్ కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా విధించిన రూ.213 కోట్ల జరిమానాను అత్యున్నత ధర్మాసనం సమర్థించింది.

**దేశం విడిచి వెళ్లిపొవచ్చు**

పిటిషన్‌పై విచారణ సందర్భంగా ప్రభుత్వ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మోహతా వాదనలు వినిపించారు. వ్యాపార ప్రకటనల కోసం వినియోగదారుడి డేటాను వాట్సప్ ఇతరులతో పంచుకోవడం దోపిడీగా విమర్శించారు. దీంతో ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ.. తమ రాజ్యాంగాన్ని అనుసరించకపోతే దేశం విడిచి వెళ్లిపోవచ్చని, పౌరుల గోప్యతకు భంగం కలిగించే పనులు చేయడానికి తాము అనుమతించేది లేదని హెచ్చరించారు. కొన్నిసార్లు మీ విధానాలను అర్థం చేసుకోవడంలో కూడా తమకు ఇబ్బంది ఉంటుందని, దేశంలోని లక్షలాది పేదలు, చదువురాని ప్రజలు వీటిని అర్థం చేసుకోగలరా అంటూ ప్రశ్నించింది. పేద మహిళ లేదా రోడ్డు పక్కన వ్యాపారులు అర్థం చేసుకోగలరా అంటూ ప్రశ్నలు కురిపించింది.

**ఎండ్ టూ ఎండ్ క్రిప్ట్**

మోటా, వాట్సప్ తరపు తరపు న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపిస్తూ.. వాట్సప్‌లో అన్ని మెస్సేజ్‌లు ఎండ్ టూ ఎండ్ ఎన్‌క్రిప్ట్ చేయబడి ఉన్నాయని, కంపెనీలు కూడా కంటెంట్‌ను చూడలేవంటూ తెలిపారు. కాగా తమ డేటాను షేర్ చేయడానికి అనుమతించాల్సిందిగా కొంతమంది వినియోగదారులకు వాట్సప్ బలవంతం చేస్తోంది. డేటా షేరింగ్‌ను అనుమతించాల్సిందిగా వినియోగదారులకు చెప్పడానినని సీసీఐ వ్యతిరేకించింది. దీంతో వాట్సప్‌కు జరిమానా విధించింది.దీనిని సవాల్ చేస్తూ 2025లో మోటా, వాట్సప్ సుప్రీంకోర్టును సంప్రదించాయి. ఈ క్రమంలో సీసీఐ నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీం.. వాట్సప్ యాజమాన్యంపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది.

### ఇది కదా కావాల్సింది..

# భారత్-అమెరికా డీల్ ఎఫెక్ట్..

## భారీ లాభాల్లో దూసుకెళ్తున్న స్టాక్ మార్కెట్లు..




ఇక కుదరదు అనుకున్న డీల్, అలా కుదిరిపోయింది. మొండిఘటంలా కనిపించిన ట్రంప్, తానే దిగివచ్చారు. భారత్‌పై సుంకాలు బాదేసి, సంబరపడిన పెద్దాయన, అనర్థాన్ని గ్రహించి, దారికొచ్చారు. భారత్-అమెరికా బిగ్ అనౌన్స్‌మెంట్ తర్వాత.. స్టాక్‌మార్కెట్లలో జోష్ కనిపిస్తోంది. భారీ లాభాలతో ప్రారంభయ్యాయి.. అంతేకాకుండా గోల్డ్, సిల్వర్ ధరలు తగ్గాయి. వాణిజ్యరంగంలో మోదీ సర్కార్‌కు అతిపెద్ద విజయం దక్కింది. వారం రోజుల్లో రెండు చరిత్రాత్మక డీల్స్ కుదుర్చుకుంది భారత్. గతవారం యూరోపియన్ యూనియన్‌తో మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌పై భారత్ సంతకాలు చేసింది. జుఖ డీల్ తర్వాత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిగివచ్చారు... భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి ఆయనే ముందుకొచ్చారు. భారత్‌పై సుంకాలను 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గించింది అమెరికా... 2 విడతలుగా విధించిన చెరో 25 శాతం ప్రతీకార సుంకాల్లో కీలకమార్పులు చేసింది. రష్యా ఆయిల్ కొనుగోళ్లపై విధించిన 25 శాతం సుంకం ఎత్తేసింది అమెరికా. మరో విడతలో 25 శాతం సుంకాన్ని 18 శాతానికి పరిమితం చేసింది... అమెరికా సుంకాలు భారీగా తగ్గడంతో భారత ఎగుమతులకు మళ్లీ గిరాకీ మొదలవుతుంది. అయితే భారత్ కూడా తమ వస్తువులపై సుంకాలను తొలగిస్తుందని ట్రంప్ తన పోస్ట్‌లో చెప్పుకున్నారు. ఇందులో భాగంగా అమెరికా నుంచి 500 బిలియన్ డాలర్ల విలువైన ఇంధనం, టెక్నాలజీ, వ్యవసాయం, బొగ్గును భారత్ కొనుగోలు చేస్తుందని ట్రంప్ వివరించారు. వాణిజ్య ఒప్పందంపై ట్రంప్ ప్రకటనను స్వాగతించారు ప్రధాని మోదీ.. అమెరికా వస్తువులపై భారత్ సుంకాలను తొలగిస్తుందన్న ట్రంప్ ప్రకటనపై మోదీ స్పందించలేదు. 140 కోట్లమంది భారతీయుల తరపున ట్రంప్‌కి ధన్యవాదాలు తెలిపారు మోదీ.. రెండుపెద్ద ఆర్థికవ్యవస్థలు, రెండు అతిపెద్ద ప్రజాస్వామిక దేశాలు కలిసి పనిచేస్తే అపారమైన అవకాశాలతో పరస్పర ప్రయోజనాలు కలుగుతాయన్నారు మోదీ.

**భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌తో మార్కెట్లలో జోష్**

భారత్-అమెరికా ట్రేడ్ డీల్ ప్రకటన తర్వాత స్టాక్‌మార్కెట్లలో జోష్ కనిపిస్తోంది. భారీ లాభాల్లో దేశీయ స్టాక్‌మార్కెట్లు కొనసాగుతున్నాయి. ట్రేడింగ్ ప్రారంభంలోనే బుల్స్ జోరు కనిపించింది. 2300 పాయింట్లకు పైగా లాభంలో సెన్సెక్స్ సూచీ ట్రేడవుతోంది. 700 పాయింట్లకు పైగా లాభంలో నిఫ్టీ కొనసాగుతోంది. భారత్‌తోపాటు ఆసియా దేశాల మార్కెట్లు లాభాల బాటలో కొనసాగుతున్నాయి.. ఈ డీల్ ప్రభావంతో భారీగా బలపడింది రూపాయి విలువ. డాలర్‌తో పోల్చితే 1.2 శాతం బలపడింది భారత కరెన్సీ. 90 రూపాయల 40 పైసల దగ్గర డాలర్ మారకం ట్రేడవుతోంది. అంతేకాకుండా.. బంగారం, వెండి ధరలు కూడా భారీగా పడిపోయాయి.. దీంతో ఇన్వెస్టర్లలో ఆసక్తి పెరిగింది.

# క్యాన్సర్ బాధితులకు ఉపశమనం..

## చౌకగా మారిన 17 రకాల మందులు.. పూర్తి జాబితా ఇదిగో..!

2026-27 బడ్జెట్‌లో క్యాన్సర్ రోగులకు పెద్ద ఉపశమనం లభించింది. రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, రక్త క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ తోపాటు కొన్ని రకాల అరుదైన క్యాన్సర్‌ల చికిత్సలో ఉపయోగించే 17 ముఖ్యమైన ఔషధాలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మెడిసిన్స్‌పై ప్రాథమిక కస్టమ్స్ సుంకం నుండి మినహాయింపును ప్రకటించింది. ఈ నిర్ణయం దీర్ఘకాలిక, ఖరీదైన చికిత్సపై ఆధారపడిన రోగులకు ఉపశమనం కలిగించింది. ఈ మందులలో ఎక్కువ భాగం ఆధునిక క్యాన్సర్ చికిత్సలో భాగం. వీటిలో ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, సెల్ ఆధారిత చికిత్సకు సంబంధించిన మందులు ఉన్నాయి. 2026-27 బడ్జెట్‌లో తీసుకున్న ఈ నిర్ణయం ఆరోగ్య సంరక్షణను మరింత సరసమైనదిగా చేయడానికి, దిగుమతి చేసుకునే ప్రాణాలను రక్షించే మందులపై రోగులపై ఆర్థిక భారాన్ని తగ్గించడానికి ఒక ముఖ్యమైన అడుగుగా పరిగణిస్తున్నారు.

**కస్టమ్ సుంకం మినహాయింపు అంటే ఏమిటి?**

కస్టమ్స్ సుంకం అనేది భారతదేశంలోకి దిగుమతి చేసుకునే వస్తువులపై విధించే పన్ను. క్యాన్సర్ మందుల నుండి ఈ పన్నును తొలగించినప్పుడు, వాటి మొత్తం ఖర్చు తగ్గుతుంది. సరళంగా చెప్పాలంటే, ఈ మందులను దిగుమతి చేసుకునే ఆసుపత్రులు, కంపెనీలు ఇకపై ప్రాథమిక కస్టమ్స్ సుంకం చెల్లించాల్సిన అవసరం లేదు. దీని వలన రోగులు ఈ మందులను మునుపటి కంటే తక్కువ ధరకు పొందగలుగుతారు.

**క్యాన్సర్ చికిత్సకు అధిక ఖర్చు**

క్యాన్సర్ చికిత్స తరచుగా దీర్ఘకాలికంగా ఖరీదైనదిగా ఉంది. అటువంటి పరిస్థితిలో, మందుల ధరలో స్వల్ప తగ్గింపు కూడా రోగులకు, వారి కుటుంబాలకు గణనీయమైన ఉపశమనం కలిగిస్తుంది. 2026-27 బడ్జెట్‌లో క్యాన్సర్‌తో పాటు, మానసిక ఆరోగ్యం కూడా దేశ ఆరోగ్య విధానంలో కేంద్రంగా ఉందని ఈ ప్రభుత్వ చర్యలు నిరూపిస్తున్నాయి.



**ఏ మందుల ధరలు తగ్గాయి?**

1. రిబోసిక్లిబ్, 2. అబెమాసిక్లిబ్, 3. టాలైక్యాబ్టజీన్ ఆటోల్యూసెల్, 4. ట్రెమెలిముమాబ్, 5. వెనెటోక్లాక్స్, 6. సెరిటినిబ్, 7. బ్రిగాటినిబ్, 8. డారోలుటామైడ్, 9. తోరిపలిమాబ్, 10. సెర్ప్లులిమాబ్, 11. టిస్లెలిజుమాబ్, 12. ఇనోటుజుమాబ్ ఓజోగామిసిన్, 13. పొనాటినిబ్, 14. ఇబ్రూటినిబ్, 15. డబ్రాఫెనిబ్, 16. ట్రామెటినిబ్, 17. ఇపిలిముమాబ్

**ఈ మందుల ధరలు తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి?**

ఈ మందులు అధునాతన క్యాన్సర్ చికిత్సలో విస్తృతంగా ఉపయోగపడుత్నున్నాయ .చాలా సందర్భాలలో, రోగులకు ప్రాణాలను కాపాడేవిగా నిరూపించబడ్డాయి. ఈ ఔషధాలపై కస్టమ్స్ సుంకాలను తొలగించడం ద్వారా, ఆరోగ్య సంరక్షణ ఖర్చులను తగ్గించడం ప్రాధాన్యత అని కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా సూచించిందంటున్నారు నిపుణులు. మొత్తంమీద క్యాన్సర్ చికిత్స ఖరీదైనదిగా ఉన్నప్పటికీ, ఈ నిర్ణయం రోగులకు జేబులోంచి ఖర్చులను తగ్గించే దిశగా సానుకూల అడుగుగా భావిస్తున్నారు.

# రైతులకు అలర్ట్.. పీఎం కిసాన్ 22వ విడత వచ్చేది అప్పుడేనా..?

కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తోంది. అందులో పీఎం కిసాన్ స్కీమ్ ఒకటి. ఇప్పటి వరకు రైతులు 21వ విడత డబ్బులు అందుకున్నారు. ఇప్పుడు 22వ విడత రావాల్సి ఉంది.. దేశంలోని రైతులను ఆర్థికంగా సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజనను అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా లక్షలాది మంది రైతులు సాయం పొందుతున్నారు. ఈ పథకం కింద అర్హత కలిగిన రైతులు సంవత్సరానికి రూ.6,000 నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి సహాయం అందుకుంటున్నారు. దీనిని మూడు సమాన వాయిదాలలో రైతు ఖాతాల్లో జమ చేస్తోంది కేంద్రం రూ.2 వేల చొప్పున జమ చేస్తోంది. ఇప్పటివరకు మొత్తం 21 వాయిదాలు విడుదల అయ్యాయి. ఇప్పుడు 22వ విడత కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. అయితే 22వ విడత ఫిబ్రవరి నెల చివరలో వచ్చే అవకాశం ఉందని సమాచారం. దీనిపై ప్రభుత్వం నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. నివేదిక ద్వారా అందుతున్న సమాచారం మాత్రమే. అయితే కేంద్రం ఎప్పుడు కూడా ముందస్తుగా ప్రకటన చేయలేదు. అయితే ఈ డబ్బులు అందాలంటే మీ కేవైసీ వివరాలను అప్‌డేట్ చేసి ఉండటం చాలా ముఖ్యం. లేకుంటే మీ వాయిదా నిలిచిపోయే అవకాశం ఉందని గుర్తించుకోండి.

**ఇంట్లో కూర్చొని మీ స్థితిని ఇలా తనిఖీ చేయండి:**

మీరు మీ ఇంటి నుండే కిసాన్ యోజన కింద మీ స్థితిని తనిఖీ చేయవచ్చు. దీని కోసం ముందుగా అధికారిక వెబ్‌సైట్ జూఎనిఅయిఖఅ.స్త్రశీజ.ఱఅ ని ఓపెన్ చేయండి. హోమ్ పేజీలో "ఖఅశీష్‌శీబతీ శ్ఛీబం"ను ఎంపికపై క్లిక్ చేయండి.



ఇక్కడ మీరు మీ రిజిస్ట్రేషన్ నంబర్‌ను నమోదు చేయాలి. మీకు మీ రిజిస్ట్రేషన్ నంబర్ గుర్తులేకపోతే, "మీ రిజిస్ట్రేషన్ నంబర్ తెలుసుకోండి" అనే ఆప్షన్‌పై క్లిక్ చేయడం ద్వారా మీ మొబైల్ నంబర్ లేదా ఆధార్ నంబర్‌ను ఉపయోగించి మీరు దానిని కనుగొనవచ్చు. తరువాత స్క్రీన్‌పై క్యాప్చా కోడ్‌ను నమోదు చేసి వివరాలను పొందండిపై క్లిక్ చేయండి. కొన్ని సెకన్లలో మీరు పూర్తి సమాచారాన్ని అందుకుంటారు. ఇది మీ ప్రొఫైల్ అప్‌డేట్ అయ్యిందా? లేదా, మీ తదుపరి వాయిదాను స్వీకరించడంలో మీకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని నిర్ణయించడంలో మీకు సహాయపడుతుంది. ఇప్పుడు రైతులు 22వ విడతపై దృష్టి సారించారు. వాయిదా విడుదలయ్యే ముందు మీ రికార్డులు పూర్తిగా ఖచ్చితమైనవని నిర్ధారించుకోవడం చాలా ముఖ్యం. కొన్నిసార్లు ఒక చిన్న పొరపాటు కూడా మీ డబ్బును అందుకోవడంలో ఆలస్యం కావచ్చు.

## బిజినెస్ వాయిస్

రోజుకు కేవలం రూ.100

# ఈ పోస్టల్ స్కీమ్‌లో సేవ్ చేయండి!

### 5 ఏళ్ల తర్వాత ఎంత వస్తుందో తెలుసా?



ఆర్థిక సమస్యలు లేని జీవితానికి ఆర్థిక భద్రత కీలకం. ఇటీవలి మోసాలను నివారించడానికి, పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ ఉత్తమ ఎంపిక. ఈ ప్రభుత్వ పథకం రోజుకు రూ.100 పెట్టుబడితో, 6.7 శాతం వడ్డీతో ఐదేళ్లలో రూ.2 లక్షల పైగా అందిస్తుంది. ఆర్థిక సమస్యలు లేని జీవితాన్ని గడపాలంటే ఆర్థిక భద్రత చాలా ముఖ్యం. ఆర్థిక భద్రత సాధించడానికి, పొదుపు చేయడం లేదా పెట్టుబడి పెట్టడం అవసరం. అయితే ఇటీవలి కాలంలో పొదుపు, పెట్టుబడులకు సంబంధించిన మోసాలు పెరుగుతున్నాయి. ఇలాంటి మోసాల బారిన పడకుండా పెట్టుబడి పెట్టడానికి పోస్టల్ సేవింగ్స్ పథకాలు ఉత్తమ మార్గం. ప్రభుత్వం పోస్టల్ సేవింగ్స్ పథకాల ద్వారా అనేక రకాల పొదుపులు, పెట్టుబడి పథకాలను అమలు చేస్తోంది. ఆ విషయంలో మీరు రోజుకు రూ.100 పెట్టుబడి పెట్టడం ద్వారా రూ.2 లక్షలు సంపాదించడానికి సహాయపడే పథకాన్ని వివరంగా పరిశీలిద్దాం. పోస్ట్ ఆఫీస్ ఆర్డీ అనేది ప్రభుత్వం పోస్ట్ ఆఫీస్ ద్వారా అమలు చేసే గొప్ప పథకం. ఈ పథకం ఐదు సంవత్సరాల కాలపరిమితి కలిగి ఉంటుంది. సంవత్సరానికి 6.7 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా, సురక్షితమైన ఆదాయాన్ని పొందవచ్చు. మీరు ఈ పథకంలో రోజుకు రూ.100 పెట్టుబడి పెడితే, నెలలో రూ.3,000 అవుతుంది. మీరు ఈ రూ.3,000 పోస్టల్ ఆర్‌టి పథకంలో పెట్టుబడి పెట్టాలి. మీరు ఒక సంవత్సరంలో రూ.36,000 పొదుపు చేసినట్టు. ఈ విధంగా మీరు ఈ పెట్టుబడిని ఐదు సంవత్సరాలు కొనసాగిస్తే, మీరు మొత్తం రూ.1,80,000 అవుతుంది. ఈ మొత్తంపై ప్రతి సంవత్సరం చెల్లించే వడ్డీతో ప్లాన్ చివరిలో మీకు వడ్డీతో సహా రూ.2,14,097 లభిస్తుంది.

రైల్వే ప్రయాణికులకు

# దక్షిణ మధ్య రైల్వే గుడ్‌న్యూస్..!

### ఆ రూట్‌లో స్పెషల్ ట్రైన్స్..




దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కాకినాడ టౌన్ - తిరువణ్ణామలై మధ్య ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. రైలు నంబర్లు 07617 (ఫిబ్రవరి 14, 2026), 07618 (ఫిబ్రవరి 16, 2026) తేదీల్లో నడుస్తాయి. ఈ స్పెషల్ ట్రైన్స్ సామర్లకోట, విజయవాడ, తిరుపతి వంటి ప్రధాన స్టేషన్లలో ఆగుతాయి. మన దేశంలో రైళ్లలో ప్రతి రోజు కొన్ని లక్షల మంది ప్రయాణిస్తుంటారు. ముఖ్యంగా పండగలు, సెలవుల సీజన్‌లో రైళ్లలో భారీ రద్దీ ఉంటుంది. ఇలా రద్దీ ఎక్కువ ఉన్న సమయంలో రైల్వేలు ప్రత్యేక రైళ్లను నడుపుతూ ఉంటాయి. తాజాగా దక్షిణ మధ్య రైల్వే కాకినాడ టౌన్, తిరువణ్ణామలై మధ్య స్పెషల్ ట్రైన్స్ నడపనున్నట్లు తెలిపింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను నడపనుంది. వాటి వివరాలు ఇలా ఉన్నాయి.. రైలు నంబర్ 07617, కాకినాడ టౌన్ నుంచి తిరువణ్ణామలైకు శనివారం(14.02.2026) సాయంత్రం 4 గంటలకు బయలుదేరి మరసటి రోజు ఉదయం 6.30 గంటలకు చేరుకుంటుంది. రైలు నంబర్ 07618 తిరువణ్ణామలై నుంచి కాకినాడ టౌన్ సోమవారం (16.02.2026) ఉదయం 3 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి 8.30 గంటలకు చేరుకుంటుంది. ఈ ప్రత్యేక రైళ్లు సామర్లకోట, రాజమండ్రి, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట, తిరుపతి, పాకాల, చిత్తూరు, కాట్పాడి, వెల్లూరు కాంట్ స్టేషన్లు రెండు దిశలలో ఆగుతాయి. ఈ ప్రత్యేక రైళ్లలో 1AC కమ్ 2AC, 2AC, 3AC, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయి.

బడ్జెట్‌లో సీనియర్ సిటిజన్స్‌కు

# ఏవైనా ప్రయోజనాలు ఉన్నాయా?

బడ్జెట్ 2026 సీనియర్ సిటిజన్లకు కొత్త పన్ను మినహాయింపులు, అదనపు ఆరోగ్య తగ్గింపులు లేదా ద్రవ్యోల్బణ సంబంధిత ఉపశమనం అందించలేదు. వైద్య ఖర్చుల కోసం సెక్షన్ 80ఊఊదీ మారలేదు. లేదా పెన్షనర్లకు లేదా స్థిర ఆదాయం ఉన్నవారికి ఎటువంటి కొత్త.. బడ్జెట్ 2026-27లో సీనియర్ సిటిజన్లకు కొత్త పన్ను మినహాయింపులు లేదా ప్రత్యేక సడలింపులు ఏవీ ప్రకటించలేదు. పాత పన్ను విధానంలో 60-79 ఏళ్ల వారికి రూ.3 లక్షలు, 80 ఏళ్లు పైబడిన వారికి రూ.5 లక్షల వరకు పాత మినహాయింపు పరిమితులు యథావిధిగా కొనసాగుతాయి. క్యాన్సర్ మందులపై డ్యూటీ మినహాయింపు వంటి వైద్య సదుపాయాలు ఉన్నప్పటికీ, ఆదాయపు పన్నులో ప్రత్యక్ష ఉపశమనం లేదు.కేంద్ర ప్రభుత్వం వృద్ధుల కోసం పన్ను వ్యవస్థలో ఎటువంటి పెద్ద మార్పులు చేయలేదు. బడ్జెట్‌లో ప్రయోజనాలు ఉంటాయని భావించినప్పటికీ ఎటువంటి పెద్ద ప్రయోజనాలను అందించలేదు. అదనపు ఉపశమనం కోసం వారి ఆశలు నెరవేరలేదు. ఇంకా ఆరోగ్య రంగంలో నిమ్హాన్స్ 2.0, ప్రాంతీయ మానసిక ఆరోగ్య సంస్థల అప్‌గ్రేడ్ ప్రకటించారు. ఇది చికిత్స, మానసిక ఆరోగ్య సేవలను అందించడం ద్వారా దీర్ఘకాలంలో సీనియర్లకు ప్రయోజనం చేకూరుస్తుంది. సీనియర్ సిటిజన్లకు వడ్డీ ఆదాయంపై మూలం వద్ద పన్ను మినహాయింపు పరిమితులకు బడ్జెట్ 2026 ఎటువంటి మార్పులు చేయలేదు. బ్యాంక్ డిపాజిట్ ఆదాయాలపై ప్రస్తుత తగ్గింపు పరిమితులు అలాగే ఉన్నాయి. అంటే సెక్షన్ 80ఖదీ కింద రూ. 50,000 కంటే ఎక్కువ వడ్డీ ఇప్పటికీ ఞణాని ఆకర్షిస్తుంది. అద్దె ఆదాయం టీడీఎస్ నిబంధనలు కూడా అలాగే ఉంటాయి. పరిమితులు దాటిన తర్వాత అద్దెదారులు పన్నును తగ్గించడం కొనసాగిస్తారు. ఏప్రిల్ 1, 2026 నుండి అమలులోకి వచ్చే కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని అమలు చేయడం. పన్ను దాఖలును సులభతరం చేయడం, వాపసులను వేగవంతం చేయడం, వివాదాలను తగ్గించడం దీని ఉద్దేశ్యం. డిజిటల్ పన్ను ప్రక్రియను అర్థం చేసుకోవడంలో ఇబ్బంది పడుతున్న సీనియర్ సిటిజన్లకు ఈ చర్య సహాయకరంగా ఉండనుంది. అయితే, ఈ ప్రయోజనం ప్రక్రియకు సంబంధించినది. దీనిని ప్రత్యక్ష పన్ను ఆదా లేదా అదనపు మినహాయింపుగా చూడలేము.



**బడ్జెట్ 2026లో సీనియర్ సిటిజన్లకు ఏమి లభించలేదు?**

బడ్జెట్ 2026 సీనియర్ సిటిజన్లకు కొత్త పన్ను మినహాయింపులు, అదనపు ఆరోగ్య తగ్గింపులు లేదా ద్రవ్యోల్బణ సంబంధిత ఉపశమనం అందించలేదు. వైద్య ఖర్చుల కోసం సెక్షన్ 80DDB మారలేదు. లేదా పెన్షనర్లకు లేదా స్థిర ఆదాయం ఉన్నవారికి ఎటువంటి కొత్త ప్రయోజనాలను ప్రవేశపెట్టలేదు. వడ్డీ, అద్దె ఆదాయంపై TDS నియమాలు మారలేదు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, వైద్య ఖర్చుల దృష్ట్యా, ఈ బడ్జెట్‌లో సీనియర్ సిటిజన్ల అంచనాలు చాలా వరకు నెరవేరలేదు.

# ఇక ఆ ఆదాయాలపై రూ.60 వేల ప్రయోజనం లభించదు..!



కొత్త పన్ను విధానం కింద మాత్రమే జీరో పన్ను ప్రయోజనం లభిస్తుందని ఆదాయపు పన్ను శాఖ స్పష్టంగా పేర్కొంది. ఇది డిఫాల్ట్ పన్ను విధానం. ఈ రాయితీని సద్వినియోగం చేసుకోవడానికి పన్ను రిటర్న్ దాఖలు చేయడం తప్పనిసరి. రిటర్న్.. కొత్త పన్ను విధానంలో రూ.60,000 సెక్షన్ 87ఎ రిబేట్ గురించి ఆదాయపు పన్ను శాఖ స్పష్టతనిచ్చింది. ఈ రిబేట్ అన్ని ఆదాయ రకాలకు వర్తించదని శాఖ పేర్కొంది. ప్రత్యేకంగా ఈక్విటీ నుండి వచ్చే మూలధన లాభాలకు ఇది వర్తించదు. పన్ను చెల్లింపుదారులు చాలా కాలంగా దీని గురించి గందరగోళంలో ఉన్నారు. ఇది పెట్టుబడి, పన్ను ప్రణాళిక రెండింటినీ ప్రభావితం చేస్తుంది.

**సెక్షన్ 87ఎ రిబేట్ అంటే ఏమిటి?**

సెక్షన్ 87ఎ రిబేట్ అనేది తక్కువ, మధ్యతరగతి ఆదాయం కలిగిన వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులకు ఆదాయపు పన్ను చట్టం కింద లభించే పన్ను మినహాయింపు. కొత్త, పాత పన్ను విధానంలో వార్షిక ఆదాయాలపై ఈ రిబేట్ ద్వారా జీరో ట్యాక్స్ చెల్లించవచ్చు. అయితే ఇప్పుడు మార్పులు చేశారు.

**ప్రభుత్వం వివరణ జారీ:**

ఆదాయపు పన్ను శాఖ సెక్షన్ 87ఎ రిబేట్ స్లాబ్ రేట్లతో కూడిన ఆదాయంపై మాత్రమే అందుబాటులో ఉంటుందని పేర్కొంది. చట్టం ప్రత్యేక పన్ను రేటును ఏర్పాటు చేసిన ఆదాయాలకు ఈ రిబేట్ వర్తించదు. అంటే ప్రతి పన్ను చెల్లింపుదారుడు దీని నుండి ప్రయోజనం పొందదు. ఈ నియమం కొత్త పన్ను విధానంలో వర్తిస్తుంది.

**LTCG, STCGలపై ఎందుకు రాయితీ ఉండదు?**

ఈక్విటీ షేర్లు, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ల నుండి వచ్చే దీర్ఘకాలిక, స్వల్పకాలిక మూలధన లాభాలు ప్రత్యేక పన్ను రేటు పరిధిలోకి వస్తాయని ఆ శాఖ తెలిపింది. అందువల్ల వీటిపై సెక్షన్ 87ఎ రిబేట్ అందుబాటులో ఉండదు. లాటరీ, వేరే పన్ను రేటు ఉన్న ఇతర ఆదాయాలకు కూడా ఇదే నియమం వర్తిస్తుంది.

**అందుబాటులో ఉన్న గరిష్ట ఆదాయ రాయితీ ఎంత?**

కొత్త పన్ను విధానం ప్రకారం.. గరిష్టంగా రూ.60,000 రాయితీని మంజూరు చేయవచ్చు. ఈ రాయితీ రూ.12 లక్షల వరకు పన్ను విధించదగిన ఆదాయం ఉన్న పన్ను చెల్లింపుదారులకు అందుబాటులో ఉంటుంది. అంటే స్లాబ్ రేటు ప్రకారం పన్నును తగ్గించిన తర్వాత రాయితీ పన్నును సున్నాకి తగ్గించవచ్చు.

**జీతం పొందే తరగతికి ఎంత ప్రయోజనం లభిస్తుంది?**

జీతం పొందే ఉద్యోగులకు ఈ పరిమితి రూ. 12.75 లక్షల వరకు పెరుగుతుంది. ఇది రూ. 75,000 ప్రామాణిక తగ్గింపు కారణంగా ఉంది. అయితే ఈ ప్రయోజనం మూలధన లాభాలను మినహాయించి స్లాబ్-రేటు ఆదాయంపై మాత్రమే అందుబాటులో ఉంటుందని గుర్తుంచుకోండి.

**మీరు సున్నా పన్ను ప్రయోజనాన్ని ఎప్పుడు పొందుతారు?**

కొత్త పన్ను విధానం కింద మాత్రమే జీరో పన్ను ప్రయోజనం లభిస్తుందని ఆదాయపు పన్ను శాఖ స్పష్టంగా పేర్కొంది. ఇది డిఫాల్ట్ పన్ను విధానం. ఈ రాయితీని సద్వినియోగం చేసుకోవడానికి పన్ను రిటర్న్ దాఖలు చేయడం తప్పనిసరి. రిటర్న్ దాఖలు చేయకుండా ఈ ప్రయోజనం అందుబాటులో ఉండదు.

# గౌతమ్ అదానీ మరో భారీ డీల్.. కీలక ఒప్పందంపై సంతకాలు!

ఈ ప్రాజెక్టు క్రమంగా స్వదేశీకరణ, పైలట్ శిక్షణ, బలమైన సరఫరాలపై దృష్టి సారిస్తుందని కంపెనీలు తెలిపాయి. భవిష్యత్తులో ఈ వ్యవస్థను పౌర హెలికాప్టర్ అవసరాలు, అంతర్జాతీయ సరఫరా కోసం ఉపయోగించవచ్చు. అదానీ డిఫెన్స్, ఏరోస్పేస్ ప్రకారం.. ఈ భాగస్వామ్యం భారతదేశాన్ని.. గౌతమ్ అదానీ కంపెనీ అదానీ ఏరోస్పేస్ త్వరలో హెలికాప్టర్ తయారీలో నిమగ్నం కానుంది. ఇటాలియన్ రక్షణ దిగ్గజం లియోనార్డోతో ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. భారతదేశంలో హెలికాప్టర్ తయారీని బలోపేతం చేయడానికి అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్, ప్రపంచ రక్షణ దిగ్గజం లియోనార్డో వ్యూహాత్మక భాగస్వామ్యంలోకి ప్రవేశించాయి. రెండు కంపెనీలు ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి. ఈ భాగస్వామ్యం భారతదేశంలో పూర్తి హెలికాప్టర్ డిజైన్, తయారీ, నిర్వహణ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేస్తుంది. భారత సాయుధ దళాల పెరుగుతున్న అవసరాలను తీర్చడం దీని ప్రాథమిక దృష్టి. ప్రత్యేకంగా లియోనార్డో AW169M, AW109 ట్రెక్కర్‌ఎమ్ హెలికాప్టర్ల ఉత్పత్తి, మద్దతు వ్యవస్థల కోసం స్వదేశీంగా అభివృద్ధి చేయనుంది. ఈ ప్రాజెక్టు క్రమంగా స్వదేశీకరణ, పైలట్ శిక్షణ, బలమైన సరఫరాలపై దృష్టి సారిస్తుందని కంపెనీలు తెలిపాయి. భవిష్యత్తులో ఈ వ్యవస్థను పౌర హెలికాప్టర్ అవసరాలు, అంతర్జాతీయ సరఫరా కోసం ఉపయోగించవచ్చు.



అదానీ డిఫెన్స్, ఏరోస్పేస్ ప్రకారం, ఈ భాగస్వామ్యం భారతదేశాన్ని హెలికాప్టర్ తయారీలో స్వావలంబన చేయడానికి ఒక ప్రధాన అడుగు, దేశంలో అధిక నైపుణ్యం కలిగిన ఉద్యోగాలకు కొత్త అవకాశాలను సృష్టిస్తుంది. భారత సాయుధ దళాలకు రాబోయే 10 సంవత్సరాలలో 1,000 కి పైగా హెలికాప్టర్లు అవసరమవుతాయి. అలాగే ఈ భాగస్వామ్యం దేశీయంగా ఆ డిమాండ్‌ను తీర్చడంలో సహాయ పడుతుంది. లియోనార్డో హెలికాప్టర్స్ వీణ జియాన్ పియరో కుటిల్లో ప్రకారం.. భారతీయ రక్షణ సంస్థతో పనిచేయడం భారతదేశ హెలికాప్టర్ పరిశ్రమకు అత్యాధునిక సాంకేతికత, ప్రపంచ సామర్థ్యాలను అందించడంలో ఒక ముఖ్యమైన అడుగు. ఈ భాగస్వామ్యం భారతదేశ రక్షణ సామర్థ్యాలు, పారిశ్రామిక సామర్థ్యం రెండింటినీ బలోపేతం చేస్తూ, స్వావలంబన భారతదేశం వైపు ఒక ముఖ్యమైన అడుగుగా పరిగణిస్తున్నారు.

భారత చరిత్రలోనే మొట్టమొదటిసారి..!

# ఒకే ఏడాదిలో ఎన్ని కీలక ఒప్పందాలంటే..?

ఈ ఏడాది భారత్ ఐదు కీలక వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేసింది, ఇది దేశ ఆర్థిక చరిత్రలో ఒక మైలురాయి. అమెరికా, యూరోపియన్ యూనియన్‌లతో సహా ఈ ఒప్పందాలు ప్రపంచ GDPలో 50 శాతానికి పైగా వాటాను కలిగి ఉన్నాయి. ఇది ప్రపంచ వాణిజ్యంలో భారత్ స్థానాన్ని బలోపేతం చేస్తుంది. భారతదేశ ఆర్థిక చరిత్రలో తొలిసారిగా దేశం కొన్ని రోజుల్లోనే రెండు ప్రధాన వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేసింది. ఈ ఏడాది మొత్తం ఐదు వాణిజ్య ఒప్పందాలపై భారత్ సంతకం చేసింది. ఇది ప్రపంచ GDPలో 50 శాతం కంటే ఎక్కువ వాటాను కలిగి ఉంది. గత కొన్ని నెలలుగా భారత్, అమెరికా మధ్య వాణిజ్యపరంగా ఉద్రిక్తత నెలకొన్న విషయం తెలిసిందే. తాజాగా అమెరికాతో కూడా భారత్ ట్రేడ్ డీల్‌ను సెట్ చేసుకుంది. గత ఆర్థిక సంవత్సరంలో (2025) భారత్ మొత్తం ఎగుమతుల్లో సుమారు 20 శాతం, భారతదేశ దిగుమతుల్లో 6.3 శాతం వాటాను కలిగి ఉన్న అమెరికా భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది.

**ఒక ఏడాదిలో 5వ వాణిజ్య ఒప్పందం**

కొద్ది రోజుల క్రితం భారత్, యూరోపియన్ యూనియన్ కూడా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని ఆమోదించాయి. భారతదేశ ఆర్థిక చరిత్రలో ప్రపంచంలోని రెండు అతిపెద్ద వాణిజ్య కూటములతో వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడం ఇదే మొదటిసారి. దీనితో గత సంవత్సరంలో భారతదేశం మొత్తం వాణిజ్య ఒప్పందాల సంఖ్య ఐదుకు చేరుకుంది. ఖా, యూరోపియన్ యూనియన్ కంటే ముందు, భారత్ యునైటెడ్ కింగ్‌డమ్, ఒమన్, న్యూజిలాండ్‌లతో కూడా వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేసింది.

**ప్రపంచ GDPకి 50 శాతం కంటే ఎక్కువ**

2025 నాటికి ప్రపంచ GDPలో భారత్ వాటాను పరిగణనలోకి తీసుకుంటే.. భారత్, యునైటెడ్ స్టేట్స్, యూరోపియన్ యూనియన్ (27 దేశాలు), యునైటెడ్ కింగ్‌డమ్, ఒమన్, న్యూజిలాండ్‌ల సంయుక్త వాటా 50 శాతం నుండి 55 శాతం వరకు ఉంటుంది. జుఖ, ప్రపంచ +ఞాలో భారతదేశం వాటాను కలిపితే, అది దాదాపు 25 శాతం అవుతుంది. బంగ్లాదేశ్ (20 శాతం), వియత్నాం (20 శాతం), థాయిలాండ్ (19 శాతం) వంటి దేశాలపై అమెరికా సుంకాలు ఇప్పుడు భారతదేశంపై ఉన్న సుంకాలను మించిపోతున్నందున అమెరికాతో వాణిజ్య ఒప్పందం మరింత ముఖ్యమైనది.

**ప్రపంచ వాణిజ్యంలో భారత్ భాగం**

ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అమెరికా, చైనా, యూరోపియన్ యూనియన్, తర్వాత భారత్ నాల్గవది. ఇటీవలి వరకు బ్రిటన్ టాప్ ఐదు ఆర్థిక వ్యవస్థలలో ఒకటి. అందువల్ల ప్రపంచంలోని అత్యంత ప్రభావవంతమైన ఆర్థిక వ్యవస్థలలో ఒక పెద్ద సమూహం ఇప్పుడు వాణిజ్యం ద్వారా భారత్ బలంగా ముడిపడి ఉంది. ప్రపంచ వాణిజ్యంలో వారి సంయుక్త వాటా 38 నుండి 40 శాతం వరకు ఉంటుందని అంచనా.



# అచ్చం అహ్మదాబాద్ లాంటి ఘటన..

## పైలట్ల అప్రమత్తంతో తప్పిన పెను ప్రమాదం!



అహ్మదాబాద్ ఎయిరిండియా విమానం మిగిల్చిన విషాదం అంతా ఇంత కాదు. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలి దాదాపు 270 మంది ప్రాణాలు కోల్పోయారు. తాజాగా మరో ఎయిరిండియా విమానానికి అటువంటి పరిస్థితే ఏదురైంది. అయితే, పైలట్లు సకాలంలో అప్రమత్తంగా వ్యవహరించడంతో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. లండన్‌లోని హీత్రూ విమానాశ్రయం నుంచి బెంగళూరుకు రావాల్సిన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం ఎఐ132లో సాంకేతికలోపం తలెత్తింది. ఇంజిన్ స్టార్ట్ చేసే సమయంలో సమస్యలను పైలట్లు ముందే గుర్తించారు. దీంతో ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో లండన్ - బెంగళూరు ఎయిరిండియా విమానాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇంజిన్ ఇంధన నియంత్రణ స్విచ్‌లో సమస్య ఉందని పైలట్ గుర్తించడంతో తమ బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్‌ను నిలిపి వేసినట్లు ఎయిర్ ఇండియా సోమవారం (ఫిబ్రవరి 02) ప్రకటించింది. ఈ విమానం లండన్ నుండి బెంగళూరుకు ఎగరాల్సి ఉంది. ఈ బోయింగ్ డ్రీమ్‌లైనర్‌లో రెండు ఇంజన్లు ఉన్నాయి. ప్రతి ఇంజన్‌కు ఒక స్విచ్ ఉంటుంది. అహ్మదాబాద్ ప్రమాదంపై ప్రాథమిక దర్యాప్తులో రెండు స్విచ్‌లు టేకాఫ్ అయిన ఒక సెకనులోనే అకస్మాత్తుగా రన్ నుండి కటాఫ్ మోడ్‌కి మారాయని తేలింది. అయితే తాజాగా ఈ విమానంలో అలాంటి సమస్యే తలెత్తింది. ఇంజిన్ స్టార్ట్ చేసే సమయంలో ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్ ఆన్ కాకపోవడాన్ని పైలట్లు గుర్తించారు. ఎడమవైపు ఉన్న స్విచ్ రన్ పొజిషన్‌లో ఉండకుండా.. ఆటోమేటిక్‌గా రెండుసార్లు కటాఫ్ పొజిషన్‌కు మారిపోయినట్లు గమనించారు. భద్రతా కారణాల దృష్ట్యా విమానాన్ని వెంటనే నిలిపివేసినట్లు ఎయిరిండియా ప్రకటించింది. టేకాఫ్‌కు సిద్ధమవుతున్న సమయంలో, ఇంధన నియంత్రణ స్విచ్ స్థానంలో లేకపోవడం, పదే పదే కట్ అవుతుండటం పైలట్ గమనించాడని ఎయిర్ ఇండియా ప్రకటనలో తెలిపింది. భద్రతా కారణాల దృష్ట్యా విమానాన్ని వెంటనే నిలిపివేసినట్లు తెలిపింది. సర్వీసు తొలగించినట్లు ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపారు. ఈ సమస్యను దర్యాప్తు చేయడానికి కంపెనీ అసలు విమాన తయారీదారును పిలిపించింది. ఈ మొత్తం సంఘటన గురించి ఏవియేషన్ రెగ్యులేటర్ DGCAకి సమాచారం అందించింది. భద్రతను నిర్ధారించడానికి, ఎయిర్ ఇండియా తన బోయింగ్ 787 విమానాలన్నింటిలోని స్విచ్‌లను తనిఖీ చేసింది. అయితే ఇతర విమానాల్లో లోపాలు ఏవీ కనుగొనలేదని అధికారులు తెలిపారు. ప్రయాణీకులు, సిబ్బంది భద్రత తమకు అత్యంత ముఖ్యమైనదని ఎయిర్ ఇండియా పేర్కొంది. స్వల్పంగా అనుమానం ఉన్నప్పటికీ ఈ కఠినమైన చర్య తీసుకోవడం జరిగిందని ఎయిరిండియా తెలిపింది. ఇక ఈ విమానంలో టిక్కెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎయిరిండియా తెలిపింది.

# రేట్లు పెంచి అమ్మితే ఊరుకునేది లేదు..

## ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాస్ వార్నింగ్..



ఆంధ్రప్రదేశ్‌లో లిక్కర్ అమ్మకాల విషయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీరియస్ అయ్యారు. ఈ మేరకు లిక్కర్ షాప్ యజమానులకు ఆయన వార్నింగ్ ఇచ్చారు. అధిక ధరలకు మద్యం విక్రయించడం నిబంధనలకు విరుద్ధం.. మద్యం దుకాణదారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దు అంటూ.. పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. లిక్కర్ షాపుల్లో మద్యం బాటిళ్లు వీ౩ా కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదు అందిందని.. ఇకనైనా జాగ్రత్తగా ఉండాలంటూ హెచ్చరించారు. కాకినాడ జిల్లాతోపాటు రాష్ట్రం నలుమూలల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని.. మద్యం విక్రయాల వ్యవహారంలో దుకాణదారులు.. ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని పవన్ కల్యాణ్ సూచించారు. ఎక్సైజ్ శాఖ అధికారులు మద్యం దుకాణాలపై నిఘా పెట్టి.. అధిక ధరలకు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో పవన్ కల్యాణ్ స్పందించడం చర్చనీయాంశంగా మారింది.

**చర్యలు తీసుకోండి..**

ఫిర్యాదులపై స్పందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా ఇలా పోస్ట్ చేశారు. "రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాల్లో ఎం.ఆర్.పి కంటే అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నట్టు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఫిర్యాదు అందింది. కాకినాడ జిల్లాతోపాటు రాష్ట్రం నలుమూలల నుంచి ఈ తరహా ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ ఫిర్యాదులను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 'అధిక ధరలకు మద్యం విక్రయాలు చేపట్టడం నిబంధనలకు విరుద్ధం. అది ప్రభుత్వానికి చెడ్డ పేరు కూడా తెస్తుంది. మద్యం విక్రయాల వ్యవహారంలో దుకాణదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని.." స్పష్టం చేశారు. సంబంధిత శాఖ అధికారులు మద్యం దుకాణాలపై నిరంతర నిఘా ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు.

# 'కల్కి' సినిమాలో మ్యాజిక్ చేసిన ఆలయం ఇదే..



వందల ఏళ్ల చరిత్రను తనలో దాచుకున్న ఒక ఆలయం.. ఊరంతా పూజలు అందుకున్న దేవుడు కాలగర్భంలో కలిసిపోవడంతో ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో మిగిలిపోయిన గ్రామస్తులు.. ఇక ఆ ఆలయాన్ని చూడలేమని అనుకున్న సమయంలో, మళ్లీ వెలుగులోకి వచ్చిన అరుదైన దేవాలయం ఇది. పెన్నా నదీ ఒడ్డున ఉన్న ఈ ఆలయానికి వందల ఏళ్ల చరిత్ర ఉందని స్థానికులు చెబుతారు. పరశురాముడు ప్రతిష్టించాడని విశ్వాసం. అయితే పురావస్తు నిపుణుల వాస్తవిక అంచనాల ప్రకారం, ఇది 19వ శతాబ్దానికి చెందిన ఆలయంగా నిర్ధారించారు. నెల్లూరు జిల్లా చేజర్ల మండలం పెరుమాళ్లపాడు గ్రామ పరిధిలో ఉన్న ఈ నాగేశ్వర స్వామి ఆలయం.. ప్రకృతి వైపరీత్యాల కారణంగా సుమారు వందేళ్ల క్రితం గ్రామంతో పాటు ఇసుకలో పూడిపోయిందని స్థానికుల మాట. ఆ తర్వాత గ్రామస్తులు ఆలయానికి దాదాపు మూడు కిలోమీటర్ల దూరంలో కొత్తగా గ్రామాన్ని ఏర్పాటు చేసుకున్నారు. 2020 కరోనా లాక్‌డౌన్ సమయంలో, గ్రామ యువకులు కొంతమంది కలిసి ఇసుక మేటలలో కూరుకుపోయిన ఆలయాన్ని గుర్తించి, తవ్వకాలు చేసి వెలుగులోకి తీసుకువచ్చారు. ఈ ఘటన అప్పట్లో ఆసక్తిని రేపింది. ఎంతో మంది ఈ ప్రాంతానికి వచ్చి, ఇసుక తిన్నెల నుంచి బయటపడిన ఆలయాన్ని చూసి వెళ్లారు. ఈ క్రమంలోనే 'కల్కి' సినిమా షూటింగ్ కూడా ఇక్కడ జరగడంతో, ఆలయానికి మరింత ప్రాధాన్యం దక్కింది. అయితే అప్పట్లో పురావస్తు శాఖ, దేవాదాయ శాఖలు కొంత హడావుడి చేసి ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో, మళ్లీ వచ్చిన వరదల కారణంగా ఆలయం తిరిగి ఇసుక మేటలలో కప్పబడిపోయింది. ఆ ప్రాంతమంతా నిర్మానుష్యంగా మారిపోయింది. ఈ పరిస్థితిని గమనించిన గ్రామ పెద్దలు, యువకులు కలిసి విషయం స్థానిక ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అప్పటికి ఆయనే దేవాదాయ శాఖ మంత్రిగా ఉండటంతో వెంటనే స్పందించారు. గ్రామస్తులకు ఇచ్చిన హామీ మేరకు, పురాతన ఆలయ నమూనాలను అనుసరించి నూతన ఆలయ నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో పురాతన ఆలయాన్ని పూర్తిగా వెలికితీయడంతో, మరోసారి ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది. ఎత్తైన ప్రాంతంలో, పాత దేవాలయాన్ని పోలిన విధంగానే నాగేశ్వర స్వామి ఆలయాన్ని పునర్నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. కాలగర్భంలో కలిసిపోయిన ఒక ఆలయం.. గ్రామస్తుల విశ్వాసం, పోరాటంతో మళ్లీ జీవం పోసుకుంటోంది.

# తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం ఎలా ఉంటుంది..

## ఇదిగో 3 రోజుల వెదర్ రిపోర్ట్..

తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత తగ్గినట్లే తగ్గి.. మళ్లీ కొంచెం పెరిగింది.. కేవలం తెల్లవారుజామున వేళల్లో మాత్రమే.. చలి తీవ్రత ఉంటోంది.. కానీ.. పగటి ఉష్ణోగ్రతలు మాత్రం పెరుగుతున్నాయి.. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వాతావరణ పరిస్థితులపై వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత తగ్గినట్లే తగ్గి.. కొంచెం పెరిగింది.. కేవలం తెల్లవారుజామున వేళల్లో మాత్రమే.. చలి తీవ్రత ఉంటోంది.. కానీ.. పగటి ఉష్ణోగ్రతలు మాత్రం పెరుగుతున్నాయి.. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వాతావరణ పరిస్థితులపై వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. ఈశాన్య, తూర్పు దిశగా గాలులు వీస్తున్నాయని.. దీని ప్రభావంతో వచ్చే మూడు రోజులు పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్, యానములో దిగువ ట్రోపో ఆవరణములో ఈశాన్య, తూర్పు దిశగా గాలులు వీస్తున్నాయి.

**వీటి ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు :-**

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్:-**

మంగళవారం, బుధవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. పొగమంచు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశము ఉంది.

గురువారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది.

**రాయలసీమ:-**

మంగళవారం, బుధవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. పొగమంచు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశము ఉంది.




గురువారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది.


**తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ విశ్లేషణ, వాతావరణ హెచ్చరికలు:**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం.. తెలంగాణ రాష్ట్రంలో క్రింది స్థాయి గాలులు ప్రధానముగా ఆగ్నేయ/తూర్పు దిశ నుండి వీస్తున్నవి.. వీటి ప్రభావంతో మంగళవారం, బుధవారం, గురువారం రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది.

### రైతు బజార్ల నుంచి

# చవక ధరకే ఇంటికి సరుకులు..

## ప్రభుత్వం నుంచి సరికొత్త యాప్.. రాష్ట్రవ్యాప్తంగా లాంచ్..!




ఏపీ ప్రభుత్వం సరికొత్త ఆలోచన చేసింది. స్థానిక రైతుల బజార్ల ద్వారా ప్రజలకు తక్కువ ధరకే కూరగాయలు, పండ్లు ఇంటికి డోర్ డెలివరీ చేయనుంది. ఆన్‌లైన్‌లో ఆర్డర్ పెట్టుకుంటే నేరుగా ఇంటికే డెలివరీ చేయనుంది. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఈ సేవలను ప్రారంభించనుంది. ఇంట్లోకి అవసరమయ్యే కూరగాయలు, పండ్లు ఆన్‌లైన్‌లో ఆర్డర్ పెడితే ఇంటికే వచ్చేస్తున్నాయి. ఇందుకోసం స్విగ్గీ ఇన్‌స్టామార్ట్, జెప్టో, బ్లింకిట్, బిగ్ బాస్కెట్ లాంటి అనేక యాప్‌లు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. వీటి ద్వారా ఆర్డర్ చేస్తే దగ్గర్లోని స్టోర్స్ నుంచి కేవలం 10 నిమిషాల్లోనే మీ ఇంటికి నిత్యావసర సరుకులన్నీ వచ్చేస్తున్నాయి. ఇవి ప్రైవేట్ కంపెనీల యాప్స్ కాగా.. వీటిల్లో ధరలు అధికంగా ఉంటున్నాయి. ఇక మెయింటెన్స్ ఛార్జీలు ముక్కుపిండి కస్టమర్ల గురించి వసూలు చేస్తున్నాయి ఈ క్విక్ కామర్స్ యాప్స్. కేవలం మెట్రో సిటీలలోనే కాకుండా ఇటీవల పట్టణాల్లో కూడా ఇవి సేవలు అందిస్తున్నాయి. కేవలం నిమిషాల్లోనే ఇంటికే సరుకులన్నీ డోర్ డెలివరీ వస్తుండటంతో వీటికి జనాలు తెగ అలవాటు పడిపోయారు.

**ఏపీ ప్రభుత్వం కొత్త యాప్**

అయితే ప్రైవేట్ యాప్స్‌తో సంబంధం లేకుండా ఏపీ ప్రభుత్వం సరికొత్త వెబ్‌సైట్, యాప్ ప్రారంభించింది. డిజీ రైతు బజార్ పేరుతో యాప్, పోర్టల్ లాంచ్ చేసింది. వీటి ద్వారా తక్కువ ధరకే కూరగాయలు, పండ్లను స్థానిక రైతు బజార్ల ద్వారా ప్రజలకు డోర్ డెలివరీ చేస్తుంది. మీరు ఆర్డర్ చేసిన కొన్ని నిమిషాల్లోనే నేరుగా ఇంటికే నిత్యావసర సరుకులను డెలివరీ చేస్తోంది. స్థానిక రైతు బజార్లలో ఎంత ధరలు ఉన్నాయే అవే ధరలు మీకు వర్తిస్తాయి. దీని వల్ల అత్యంత తక్కువ ధరకే నాణ్యమైన, తాజా కూరగాయాలు, పండ్లు నేరుగా మీ ఇంటికే వచ్చేస్తాయి. అంతేకాకుండా ఆన్‌లైన్‌లోనే మీరు పేమెంట్ చేసే సౌకర్యం కూడా కల్పిస్తోంది. ప్రస్తుతం విశాఖపట్నంలోని కొన్ని రైతు బజార్ల ద్వారా 5 కిలోమీటర్లలోపు ప్రజలకు ఈ సేవలు అందిస్తోంది. ప్రస్తుతం పైలట్ ప్రాజెక్టుగా దీనిని అమలు చేస్తుండగా.. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఈ సేవలను ప్రారంభించనున్నారు.

**యాప్ ఎలా వాడాలి..?**

https://digirythubazaarap.com వెబ్‌సైట్ లేదా యాప్‌లోకి వెళ్లండి -మీ మొబైల్ నెంబర్, ఈమెయిల్, మీ పేరు, పాస్‌వర్డ్ నమోదు చేసి రిజిస్టర్ చేసుకోండి -ఆ తర్వాత మీ మొబైల్ నెంబర్, పాస్ వర్డ్‌తో లాగిన్ అవ్వండి -లొకేషన్ పర్మిషన్ ఇస్తే మీ దగ్గరల్లోని రైతు బజార్లు కనిపిస్తాయి -రైతు బజార్లను సెలక్ట్ చేసుకోండి -మీకు కావాల్సిన సరుకులను సెలక్ట్ చేసుకుని కార్ట్‌లో యాడ్ చేసుకోండి -మీ అడ్రస్ వివరాలను ఎంటర్ చేయండి -ఆ తర్వాత క్యాష్ ఆన్ డెలివరీ లేదా క్రెడిట్, డెబిట్, నెట్ బ్యాంకింగ్, యూపీఐ ఆప్షన్‌ను ఎంచుకోండి -పేమెంట్ చేశాక ప్లేస్ ఆర్డర్‌పై క్లిక్ చేయండి -కొన్ని నిమిషాల్లోనే రైతు బజార్ నుంచి మీకు డోర్ డెలివరీ చేస్తారు.

క్రీడా వాయిస్

# ఒక్క పాయింట్ తేడా..

### ఆస్ట్రేలియా స్టార్‌ను వెనక్కి నెట్టి అగ్రస్థానం కైవసం చేసుకున్న భారత బౌలర్



అంతర్జాతీయ మహిళల క్రికెట్‌లో భారత స్టార్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఐసీసీ తాజాగా విడుదల చేసిన టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో దీప్తి శర్మ ప్రపంచ నంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకుంది. తన కెరీర్‌లో ఈ అరుదైన మైలురాయిని అందుకోవడం ఇదే తొలిసారి. మరోవైపు టీమిండియా ఓపెనర్ స్మృతి మంధానకు వన్డే ర్యాంకింగ్స్‌లో నిరాశ ఎదురైంది. అంతర్జాతీయ మహిళల క్రికెట్‌లో భారత స్టార్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఐసీసీ తాజాగా విడుదల చేసిన టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో దీప్తి శర్మ ప్రపంచ నంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకుంది. తన కెరీర్‌లో ఈ అరుదైన మైలురాయిని అందుకోవడం ఇదే తొలిసారి. మరోవైపు టీమిండియా ఓపెనర్ స్మృతి మంధానకు వన్డే ర్యాంకింగ్స్‌లో నిరాశ ఎదురైంది. విశాఖపట్నంలో శ్రీలంకతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో దీప్తి శర్మ అద్భుత ప్రదర్శన చేసింది. కేవలం 20 పరుగులు ఇచ్చి ఒక కీలక వికెట్ పడగొట్టడంతో పాటు పొదుపుగా బౌలింగ్ చేసింది. ఈ ప్రదర్శనతో ఆమెకు 737 రేటింగ్ పాయింట్లు లభించాయి. తద్వారా ఆస్ట్రేలియా పేసర్ అనాబెల్ సదర్‌ల్యాండ్ (736)ను ఒక్క పాయింట్ తేడాతో వెనక్కి నెట్టి దీప్తి అగ్రస్థానానికి చేరుకుంది. 2025 వన్డే ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచిన దీప్తి, ఇప్పుడు టీ20ల్లోనూ తన ఆధిపత్యాన్ని చాటుకుంది.వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన తన అగ్రస్థానాన్ని కోల్పోయింది. సౌతాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్డ్, ఐర్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో వరుస సెంచరీలు బాది 820 రేటింగ్ పాయింట్లతో నంబర్-1 స్థానానికి చేరుకుంది. దీనితో స్మృతి 811 పాయింట్లతో రెండో స్థానానికి పడిపోయింది. అయితే టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో మాత్రం స్మృతి మూడో స్థానంలో కొనసాగుతూ తన సత్తా చాటుతోంది. టీ20 బ్యాటింగ్ విభాగంలో జెమీమా రోడ్రిగ్స్ భారీగా పుంజుకుంది. శ్రీలంకపై 44 బంతుల్లో 69 పరుగులతో అజేయంగా నిలిచి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్?గా ఎంపికైన జెమీమా, ఏకంగా ఐదు స్థానాలు ఎగబాకి 9వ ర్యాంకుకు చేరుకుంది. ప్రస్తుతం టీ20 బ్యాటింగ్ టాప్-10లో స్మృతి మంధాన (3), జెమీమా రోడ్రిగ్స్ (9), షెఫాలీ వర్మ (10) ముగ్గురు భారత క్రీడాకారిణులు ఉండటం విశేషం. భారత పేసర్ అరుంధతి రెడ్డి కూడా తన ర్యాంకింగ్‌ను మెరుగుపరుచుకుంది. ఐదు స్థానాలు మెరుగుపరుచుకుని 36వ ర్యాంకుకు చేరుకుంది. ఇక ఆల్‌రౌండర్ విభాగంలో దీప్తి శర్మ మూడో స్థానంలో ఉండగా, వెస్టిండీస్ కెప్టెన్ హేలీ మాథ్యూస్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. సౌతాఫ్రికా ప్లేయర్ సునే లూస్ కూడా బ్యాటింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో గణనీయమైన వృద్ధిని సాధించింది.

# వికెట్ పడిన తర్వాత పెవీలియన్‌కు వెళ్తానంటే ఇక కుదరదు..




క్రికెట్ నిబంధనలను రూపొందించే అత్యున్నత సంస్థ మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ 2026 ఏడాదికి గానూ సంచలన నిర్ణయాలు తీసుకుంది. ఆటలో మరింత పారదర్శకత, ఉత్కంఠను పెంచేందుకు టెస్ట్ క్రికెట్‌తో పాటు మహిళల క్రికెట్‌లోనూ కీలక మార్పులు చేస్తూ కొత్త చట్టాలను ప్రకటించింది. క్రికెట్ నిబంధనలను రూపొందించే అత్యున్నత సంస్థ మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ 2026 ఏడాదికి గానూ సంచలన నిర్ణయాలు తీసుకుంది. ఆటలో మరింత పారదర్శకత, ఉత్కంఠను పెంచేందుకు టెస్ట్ క్రికెట్‌తో పాటు మహిళల క్రికెట్‌లోనూ కీలక మార్పులు చేస్తూ కొత్త చట్టాలను ప్రకటించింది. ముఖ్యంగా టెస్ట్ మ్యాచ్‌లలో ఆఖరి నిమిషం వరకు డ్రామా కొనసాగేలా ఎంసీసీ తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు క్రీడాలోకంలో చర్చనీయాంశంగా మారింది. టెస్ట్ క్రికెట్‌లో ఇప్పటిదాకా ఒక ఆనవాయితీ ఉండేది. అదేంటంటే రోజు ఆట ముగిసే సమయానికి (చివరి ఓవర్లో) ఏదైనా వికెట్ పడితే, వెంటనే ఆ రోజు ఆటను ముగించేసేవారు. దీనివల్ల బ్యాటింగ్ చేసే జట్టుకు ఒక వెసులుబాటు ఉండేది. వారు మరుసటి రోజు ఉదయం తమ వ్యూహానికి తగ్గట్టుగా కొత్త బ్యాటర్‌ను పంపేవారు. కానీ, ఎంసీసీ కొత్త చట్టం 12.5.2 ప్రకారం.. ఇకపై చివరి ఓవర్లో వికెట్ పడినా సరే, ఆ ఓవర్ పూర్తి కావాల్సిందే. అంటే, కొత్త బ్యాటర్ వెంటనే క్రీజులోకి వచ్చి ఆ ఓవర్లో మిగిలిన బంతులను ఎదుర్కోవాలి. దీనివల్ల ఫీల్డింగ్ టీమ్‌కు బ్యాటర్‌పై ఒత్తిడి పెంచే అవకాశం దక్కుతుంది. మహిళల క్రికెట్‌ను మరింత వేగవంతం చేసేందుకు ఎంసీసీ బంతి బరువు,సైజులో మార్పులు చేసింది. ఇప్పటివరకు మహిళల క్రికెట్‌లో బంతి బరువు 140 నుండి 151 గ్రాముల మధ్య ఉండేది. ఇప్పుడు దాన్ని 140 నుండి 149 గ్రాములకు తగ్గించారు. అలాగే బంతి పరిమాణం కూడా 21.5 నుండి 22 సెంటీమీటర్లుగా నిర్ణయించారు. దీనివల్ల బౌలర్లు మరింత వేగంతో బంతులు విసరడానికి, అలాగే బ్యాటర్లు భారీ షాట్లు కొట్టడానికి వీలవుతుందని భావిస్తున్నారు. కేవలం అంతర్జాతీయ క్రికెట్ మాత్రమే కాకుండా, పునాది స్థాయి క్రికెట్‌లోనూ మార్పులు తెచ్చారు. అండర్-13 జూనియర్ క్రికెట్‌లో వాడే బంతి బరువును 140-144 గ్రాములుగా స్థిరీకరించారు. దీని సైజు కూడా 20.5 నుంచి 21 సెంటీమీటర్ల మధ్య ఉండేలా నిబంధనలు మార్చారు. వర్ధమాన క్రీడాకారులు సరైన బరువున్న బంతితో ప్రాక్టీస్ చేయడం వల్ల భవిష్యత్తులో వారు సీనియర్ లెవల్‌కు వెళ్ళినప్పుడు ఇబ్బంది పడకుండా ఉంటారని ఈ నిర్ణయం తీసుకున్నారు.

**ఎప్పటి నుంచి అమల్లోకి వస్తాయి?**

ఈ కొత్త నిబంధనలు 2026 జనవరి నుంచి ప్రపంచవ్యాప్తంగా జరిగే అన్ని అధికారిక క్రికెట్ మ్యాచ్‌లకు వర్తిస్తాయి. దీనివల్ల టెస్ట్ క్రికెట్‌లో ఆఖరి ఓవర్లలో వికెట్ పడితే వచ్చే ఉత్కంఠ మరింత పెరుగుతుంది. ముఖ్యంగా డ్రా అయ్యే స్థితిలో ఉన్న మ్యాచ్‌లలో ఈ రూల్ గేమ్ ఛేంజర్‌గా మారే అవకాశం ఉంది. ఎంసీసీ తీసుకున్న ఈ చారిత్రక నిర్ణయం పట్ల మాజీ క్రికెటర్లు మరియు విశ్లేషకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఇక స్థానికంగా తయారు చేసిన బ్యాట్లతో కూడా ఆడొచ్చు..

### క్రికెట్ రూపురేఖలు మార్చేస్తున్న ఎంసీసీ




ప్రస్తుతం ప్రొఫెషనల్ క్రికెట్‌లో వాడే ఇంగ్లీష్ విల్లో బ్యాట్ల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. దీనివల్ల దిగువ స్థాయి క్రికెటర్లకు, గల్లీ క్రికెట్ ఆడేవారికి క్వాలిటీ బ్యాట్లను కొనుగోలు చేయడం భారంగా మారింది. ఈ సమస్యను గుర్తించిన ఎంసీసీ, ఇకపై లోకల్ లీగ్స్, కింది స్థాయి మ్యాచ్‌లలో టైప్-డి లేదా లామినేటెడ్ బ్యాట్లను వాడొచ్చని స్పష్టం చేసింది. క్రికెట్ ఆటకు సంబంధించి నిబంధనలు రూపొందించే మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు క్రికెట్ మైదానంలో నిషిద్ధంగా ఉన్న కొన్ని రకాల బ్యాట్లకు ఇప్పుడు అనుమతినిచ్చింది. ఫిబ్రవరి 3, మంగళవారం నాడు ఎంసీసీ ఏకంగా 73 రకాల మార్పులను ప్రకటించగా, అందులో బ్యాట్లకు సంబంధించిన నిబంధన ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది. సామాన్యులకు, వర్ధమాన క్రీడాకారులకు క్రికెట్ ఆ ఆటను మరింత చేరువ చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రొఫెషనల్ క్రికెట్‌లో వాడే ఇంగ్లీష్ విల్లో బ్యాట్ల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. దీనివల్ల దిగువ స్థాయి క్రికెటర్లకు, గల్లీ క్రికెట్ ఆడేవారికి క్వాలిటీ బ్యాట్లను కొనుగోలు చేయడం భారంగా మారింది. ఈ సమస్యను గుర్తించిన ఎంసీసీ, ఇకపై లోకల్ లీగ్స్, కింది స్థాయి మ్యాచ్‌లలో టైప్-డి లేదా లామినేటెడ్ బ్యాట్లను వాడొచ్చని స్పష్టం చేసింది. ఇప్పటివరకు ఈ బ్యాట్లను కేవలం అండర్-13 జూనియర్ క్రికెట్‌లో మాత్రమే అనుమతించేవారు, కానీ ఇప్పుడు అన్ని వయసుల వారు లోకల్ క్రికెట్‌లో వీటిని వాడవచ్చు. ఈ కొత్త నిబంధనలు 2026 అక్టోబర్ 1 నుంచి అమలులోకి రానున్నాయి.

**ఏమిటీ టైప్-డి బ్యాట్ ఎందుకంత స్పెషల్?**

క్రికెట్ నిబంధనల ప్రకారం బ్యాట్లను నాలుగు రకాలుగా విభజించారు. ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్‌లో కేవలం టైప్-ఏ బ్యాట్లను మాత్రమే వాడుతున్నారు. ఇవి ఒకే చెక్క ముక్కతో తయారవుతాయి. అయితే ఇప్పుడు అనుమతినిచ్చిన టైప్-డి బ్యాట్లు మూడు వేర్వేరు చెక్క ముక్కలను కలిపి తయారు చేస్తారు. దీని ముందు భాగంలో ఇంగ్లీష్ విల్లో ఉన్నా, వెనుక వైపు తక్కువ ధరలో దొరికే కాశ్మీరీ విల్లో వంటి వాటిని వాడుతారు. దీనివల్ల బ్యాట్ నాణ్యత తగ్గకుండానే ధర గణనీయంగా తగ్గుతుంది.

**అంతర్జాతీయ క్రికెట్‌లో పరిస్థితి ఏంటి?**

ఎంసీసీ నిబంధనలు మార్చినప్పటికీ, అంతర్జాతీయ క్రికెట్, ఫస్ట్ క్లాస్, లిస్ట్ ఏ క్రికెట్‌లో మాత్రం ఇప్పటికీ టైప్-ఏ బ్యాట్లను మాత్రమే వాడాలి. టైప్-డి బ్యాట్లను ఏ స్థాయిలో అనుమతించాలనేది ఆయా దేశాల క్రికెట్ బోర్డులు (ఉదాహరణకు బీసీసీఐ) నిర్ణయించుకోవచ్చు. అయితే ఈ మార్పు వల్ల దేశీయ క్రికెట్‌లో చిన్న స్థాయి క్రీడాకారులకు ఆర్థిక భారం తగ్గి, మరింత మంది ఆట వైపు మొగ్గు చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. కేవలం బ్యాట్లే కాకుండా, క్రీడలో పారదర్శకత కోసం ఎంసీసీ మొత్తం 73 నిబంధనలను సవరించింది. క్రికెట్ సామగ్రి ధరలు పెరుగుతున్న తరుణంలో, సామాన్యులకు ఆటను దూరం చేయకూడదనే ఉద్దేశంతోనే ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. 2026 చివరి నాటికి గల్లీ క్రికెట్ నుంచి డిస్ట్రిక్ట్ లెవల్ క్రికెట్ వరకు ఈ టైప్-డి బ్యాట్ల హడావుడి కనిపించబోతోంది. ఇది ఖచ్చితంగా క్రికెట్ పరికరాల మార్కెట్‌లో పెను మార్పులకు దారితీస్తుందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# అమెరికా, కెనడా జట్లలో అంతా మనోళ్లే..

### 40 మంది ప్లేయర్లతో మినీ ఇండియాగా మారిన వరల్డ్ కప్




ప్రపంచ క్రికెట్ పండుగ టీ20 వరల్డ్ కప్ 2026 మరికొద్ది రోజుల్లోనే (ఫిబ్రవరి 7 నుంచి) ప్రారంభం కానుంది. ఈసారి టోర్నమెంట్‌లో ఒక విచిత్రమైన పరిస్థితి కనిపిస్తోంది. టీమిండియా తరఫున ఆడే 15 మంది ఆటగాళ్లు కాకుండా, ఇతర దేశాల జట్లలో కూడా భారీ సంఖ్యలో భారతీయులు కనిపిస్తున్నారు. ప్రపంచ క్రికెట్ పండుగ టీ20 వరల్డ్ కప్ 2026 మరికొద్ది రోజుల్లోనే (ఫిబ్రవరి 7 నుంచి) ప్రారంభం కానుంది. ఈసారి టోర్నమెంట్‌లో ఒక విచిత్రమైన పరిస్థితి కనిపిస్తోంది. టీమిండియా తరఫున ఆడే 15 మంది ఆటగాళ్లు కాకుండా, ఇతర దేశాల జట్లలో కూడా భారీ సంఖ్యలో భారతీయులు కనిపిస్తున్నారు. అమెరికా నుంచి ఒమన్ దాకా.. దాదాపు 40 మంది భారతీయ మూలాలున్న క్రికెటర్లు విదేశీ జెండాల కింద మైదానంలోకి దిగబోతున్నారు. ఈసారి వరల్డ్ కప్‌లో ఒక ఆసక్తికరమైన గణాంకం బయటపడింది. అమెరికా, కెనడా, యూఏఈ, ఒమన్ జట్లలో భారతీయ మూలాలున్న ఆటగాళ్లు మెజారిటీ సంఖ్యలో ఉన్నారు. కెనడా జట్టులో ఏకంగా 11 మంది భారతీయులు ఉండగా, యూఎస్ఏ జట్టులో 9 మంది, ఒమన్ మరియు యూఏఈ జట్లలో తలో ఏడుగురు చొప్పున ఆడుతున్నారు. అంటే కేవలం ఈ నాలుగు దేశాల జట్లలోనే 34 మంది భారతీయులు ఉండటం విశేషం. మిగిలిన ఇతర దేశాల జట్లను కూడా కలుపుకుంటే ఈ సంఖ్య 40 దాటుతోంది. ముంబైలో పుట్టి పెరిగిన అమెరికా ఫాస్ట్ బౌలర్ సౌరభ్ నేత్రవల్కర్ వంటి ఆటగాళ్లకు ఇది ఒక భావోద్వేగమైన టోర్నమెంట్. తన సొంత నగరమైన ముంబైలోని వాంఖడే స్టేడియంలో, తన పుట్టిన దేశమైన భారత్‌కు వ్యతిరేకంగా అతను బంతిని విసరబోతున్నాడు. ఇలాంటి ఆటగాళ్లు భారత్‌లో సరైన అవకాశాలు రాక విదేశాలకు వెళ్లి, అక్కడ తమ టాలెంటును నిరూపించుకుని ఇప్పుడు ప్రపంచకప్ ఆడే స్థాయికి చేరుకున్నారు. ఈసారి టీ20 ప్రపంచకప్‌లో మొత్తం 20 జట్లు పాల్గొంటున్నాయి. వీటిని నాలుగు గ్రూపులుగా విభజించారు. ప్రతి గ్రూపులో ఐదు జట్లు ఉంటాయి. లీగ్ దశ ముగిసిన తర్వాత టాప్-8 జట్లు సూపర్-8 దశకు చేరుకుంటాయి. అక్కడి నుంచి సెమీఫైనల్స్, ఆపై మార్చి 8న గ్రాండ్ ఫైనల్ జరుగుతుంది. ఈ టోర్నీలో బంగ్లాదేశ్ స్థానంలో ఐసీసీ స్కాట్లాండ్‌కు అవకాశం ఇచ్చింది. మరోవైపు, ఫిబ్రవరి 15న భారత్‌తో జరగాల్సిన మ్యాచ్‌ను పాకిస్థాన్ బహిష్కరించే యోచనలో ఉండటం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. విదేశీ జట్లలో మన వాళ్లు కేవలం ఆటగాళ్లుగానే కాదు, స్పాన్సర్లుగా కూడా కనిపిస్తున్నారు. అమెరికా, యూఏఈ జట్లకు ప్రధాన స్పాన్సర్లుగా భారతీయ కంపెనీలే ఉన్నాయి. ఇది అంతర్జాతీయ క్రికెట్ మీద భారత్‌కు ఉన్న పట్టును చూపిస్తోంది. ఏదేమైనా, ఈ ప్రపంచకప్‌లో ఎవరు గెలిచినా.. మైదానంలో ఏదో ఒక రూపంలో భారతీయుల భాగస్వామ్యం ఉండటం మనకు గర్వకారణమే.

# పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లుంది..

### ఐసీసీ రూల్ బుక్ చూస్తే పాక్ గుండె ఆగాల్సిందే..



పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆవేశంతో తీసుకున్న నిర్ణయం ఇప్పుడు ఆ దేశానికే శాపంగా మారబోతోంది. 2026 టీ20 వరల్డ్ కప్‌లో భారత్‌తో మ్యాచ్ ఆడబోమని పాక్ ప్రభుత్వం ప్రకటించడంపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) సీరియస్ అవుతోంది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆవేశంతో తీసుకున్న నిర్ణయం ఇప్పుడు ఆ దేశానికే శాపంగా మారబోతోంది. 2026 టీ20 వరల్డ్ కప్‌లో భారత్‌తో మ్యాచ్ ఆడబోమని పాక్ ప్రభుత్వం ప్రకటించడంపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) సీరియస్ అవుతోంది. రూల్ బుక్ చదవకుండా పాక్ చేసిన ఈ సాహసం వల్ల ఆ దేశం కేవలం పాయింట్లే కాదు, వందల కోట్ల ఆదాయాన్ని, చివరకు ఐసీసీ సభ్యత్వాన్ని కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. అసలు ఐసీసీ నిబంధనలు ఏం చెబుతున్నాయి? పాక్‌కు జరగబోయే ఆ భయంకర నష్టాలేంటో ఈ కథనంలో చూద్దాం. ఐసీసీ నిబంధనల ప్రకారం.. షెడ్యూల్ చేసిన సమయానికి ఒక జట్టు మైదానంలోకి రాకపోతే వ్యాక్ ఓవర్ నిబంధన వర్తిస్తుంది. ఫిబ్రవరి 15న కొలంబోలో జరగాల్సిన మ్యాచ్‌కు పాక్ రాకపోతే, టీమిండియా గ్రౌండ్‌లో హాజరైతే చాలు.. భారత్‌కు నేరుగా 2 పాయింట్లు ఇస్తారు. దీనివల్ల పాక్ కేవలం పాయింట్లే కాదు, నెట్ రన్-రేట్ పరంగా కూడా తీవ్రంగా దెబ్బతింటుంది. పాక్ జట్టు 20 ఓవర్లు ఆడి సున్నా పరుగులు చేసిందనే ప్రాతిపదికన రన్-రేట్ లెక్కిస్తారు, ఇది ఆ జట్టును టోర్నీ నుంచి నిష్క్రమించేలా చేస్తుంది. భారత్-పాక్ మ్యాచ్ అంటే బ్రాడ్‌కాస్టర్లకు కాసుల వర్షం. ఒకవేళ ఈ మ్యాచ్ జరగకపోతే జియో-హాట్ స్టార్ వంటి సంస్థలకు దాదాపు 25 నుంచి 30 మిలియన్ డాలర్ల (సుమారు రూ.250 కోట్లు) నష్టం వాటిల్లుతుంది. ఈ నష్టాన్ని భర్తీ చేయాలని బ్రాడ్‌కాస్టర్లు ఐసీసీని డిమాండ్ చేస్తారు. ఐసీసీకి ఉన్న అధికారాల ప్రకారం, ఈ మొత్తం నష్టాన్ని పాకిస్థాన్ బోర్డు నుండే వసూలు చేస్తుంది. పాక్‌కు ఐసీసీ నుంచి అందే వార్షిక నిధులను నిలిపివేసి, ఆ డబ్బును పెనాల్టీగా మళ్లించే అవకాశం ఉంది. ఐసీసీ రాజ్యాంగంలోని ఆర్టికల్ 2.4 ఐ ప్రకారం.. ఏ దేశ క్రికెట్ బోర్డులోనైనా ప్రభుత్వం జోక్యం చేసుకోకూడదు. కానీ ఇప్పుడు పాక్ ప్రభుత్వం అధికారికంగా మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. గతంలో శ్రీలంక, జింబాబ్వే బోర్డులపై ఇలాంటి కారణాలతోనే ఐసీసీ నిషేధం విధించింది. ఇప్పుడు పాక్ విషయంలో కూడా అదే జరిగితే, ఆ దేశం అంతర్జాతీయ క్రికెట్ ఆడే అర్హతను కోల్పోతుంది. శ్రీలంక అనేది తటస్థ వేదిక కాబట్టి, అక్కడ భద్రతా పరమైన సాకులు చెప్పడానికి కూడా పాక్‌కు ఆస్కారం లేదు. పాక్ తీసుకున్న ఈ మొండి నిర్ణయం వల్ల 2026 వరల్డ్ కప్ తర్వాత జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ లేదా ఇతర ఐసీసీ టోర్నీలకు కూడా పాక్ దూరం కావాల్సి రావచ్చు. ఐసీసీ నిబంధనల ప్రకారం ఒక్క మ్యాచ్‌ను బహిష్కరించడం అనేది ఉండదు, అది మొత్తం టోర్నీని ప్రభావితం చేస్తుంది కాబట్టి కఠిన చర్యలు తప్పవు. ఈ పరిస్థితుల్లో పాక్ బోర్డు తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే, పాక్ క్రికెట్ చరిత్రలో ఇది ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోతుంది.

సినీ వాయిస్ CINEMA

# సీన్ సీన్‌కు సితారే..!

## ఓటీటీలో ఈ ఐదు థ్రిల్లర్ సినిమాలు అస్సలు మిస్ అవ్వకండి



థియేటర్స్ లో కొత్త సినిమాలు సందడి చేస్తుంటే ఓటీటీలో ప్రతి శుక్రవారం పదుల సంఖ్యలో సినిమాలు విడుదలవుతూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రతి శుక్రవారం పదుల సంఖ్యలో సినిమాలు, వెబ్ సిరీస్‌లు ఓటీటీలోకి అడుగుపెడుతున్నాయి. వీకెండ్స్‌లో ప్రేక్షకులు ఓటీటీలతో ఫుల్ టైం పాస్ చేస్తున్నారు. ఓటీటీల్లో సినిమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. వారం వారం పదుల సంఖ్యలో సినిమాలు విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అలాగే రకరకాల జోనర్స్ ప్రేక్షకులను మెప్పిస్తూ ఓటీటీల్లో దూసుకుపోతున్నాయి. కేవలం తెలుగు సినిమాలే కాదు డబ్బింగ్ సినిమాలు కూడా ఓటీటీలో దుమ్మురేపుతున్నాయి. ఇక రీసెంట్ డేస్‌లో మలయాళ సినిమాలకు కూడా విపరీతమైన క్రేజ్ పెరిగిపోయింది. మలయాళ ఇండస్ట్రీలో తెరకెక్కిన చాలా సినిమాలు తెలుగులో డబ్ అయ్యి ఓటీటీలో ఆకట్టుకుంటున్నాయి. థ్రిల్లర్, హారర్, రొమాంటిక్స్ సినిమాలు ఓటీటీల్లో మెప్పిస్తున్నాయి. ఇక ఇప్పుడు ఓ ఐదు మలయాళ థ్రిల్లర్ సినిమాలు ఓటీటీలో దుమ్ము రేపుతున్నాయి ఆ సినిమాలు ఏంటో ఓ లుక్కేద్దాం..! మొదటిది కిష్కింధ కాండం ప్రముఖ ఓటీటీ సంస్థ జియో సినిమాలో ఈ సినిమా అందుబాటులో ఉంది. ఇది ఓ థ్రిల్లర్. సినిమాలో సీన్స్ ఉత్కంఠ కలిగిస్తాయి. సైకలాజికల్ టెన్షన్‌ను క్రియేట్ చేయడంలో ఈ సినిమా సక్సెస్ అయింది. అలాగే రెండో సినిమా డొమినిక్ అండ్ ది లేడీస్ పర్స్. ఈ సినిమాలో మలయాళ స్టార్ హీరో మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటించారు. ఈ సినిమా జీ 5లో అందుబాటులో ఉంది. ఈ సినిమా ఓ మర్డర్ మిస్టరీ. కథ చాలా ఇంట్రెస్టింగ్‌గా సాగుతుంది. అలాగే ట్విస్ట్ లు ఆకట్టుకుంటాయి. ఇక మూడో సినిమా ఎకో.. ఇది ఒక మిస్టరీ థ్రిల్లర్ సినిమా. ఈ సినిమాలో కథ చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఒక్కసారి మొదలు పెడితే సినిమా చివరి వరకూ చూస్తూనే ఉంటాం.. ఈ సినిమా నెట్ ఫ్లిక్స్ లో అందుబాటులో ఉంది. అలాగే మరో సినిమా జోసెఫ్.. అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ అవుతుంది ఈ సినిమా. ఈ మూవీ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్. ఈ సినిమా కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇక ఐదో సినిమా.. అంజామ్ పాతిరా. ఈ మూవీ ఆహా, సన్ నెక్స్ట్ లో అందుబాటులో ఉంది. ఈ సినిమా రేస్ ఎగైనెస్ట్ టైమ్ క్రైమ్ థ్రిల్లర్. ఈ ఐదు థ్రిల్లర్ సినిమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. వీటిని ఓటీటీల్లో అస్సలు మిస్ అవ్వకండి.

### ఆమె వల్లే ఇప్పుడు ఈ స్థాయిలో ఉన్నా..

# ఎమోషనలైన సారా అర్జున్



సినిమా ప్రపంచంలో హీరోయిన్లుగా గుర్తింపు తెచ్చుకోవడం అంత సులభం కాదు. ఒక్క సినిమాతో సకట్సస్ అయినవారు చాలా మంది ఉన్నారు. కానీ మొదటి సినిమా ఫలితం కాస్త అటు ఇటు అయితే పరిస్థితి మొత్తం మారిపోతుంది. కొన్నిసార్లు తారల జీవితాలు కూడా మారిపోతుంటాయి. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ సైతం ఆ జాబితాలోకి చెందినవారే. బాలనటిగా సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టి ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించింది సారా అర్జున్, నాన్న పొన్నియిన్ సెల్వన్ వంటి భారీ చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది సారా అర్జున్. ఇటీవలే ధురంధర్ సినిమాలోనూ నటించి మెప్పించింది. ఇక ఇప్పుడు తెలుగులో యుఫోరియా అనే సినిమా చేస్తుంది. ఈ సినిమాకు గుణశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానింది. ఈ సినిమాలో భూమిక కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్ జెట్ స్పీడ్ లో జరుగుతున్నాయి. తాజాగా ఈ సినిమా ప్రమోషన్స్ లో సారా అర్జున్ మాట్లాడుతూ.. ఆసక్తికర విషయాలను పంచుకుంది. యుఫోరియా వంటి కథను ఒక నటిగా, ముఖ్యంగా యువతలో ఒకరిగా, ప్రేక్షకులకు అందించాలనే బలమైన కోరిక కలిగిందని సారా తెలిపింది. అయితే యుఫోరియా చిత్రీకరణ సమయంలోనే ఆమె ధురంధర్ కు సంతకం చేయడం విశేషం. యుఫోరియాలో చైత్రా అనే కీలక పాత్రను పోషించిన సారా, ఈ పాత్ర గురించి తెలిపింది. ఈ పాత్రను ఎంపిక చేయడానికి నీలిమ, రాగిణి ఎంతగానో కృషి చేశారట. పొన్నియిన్ సెల్వన్ లో సారా నటనను చూసి, ఈ వయసు, పాత్రకు సరిపోయే నటి సారా అర్జునే అని ఫిక్స్ అయ్యారట. ఈ పాత్రలో సారా అద్భుతంగా నటించారని చిత్ర బృందం ప్రశంసించింది. సినీ పరిశ్రమ వాతావరణంలో పెరగడం, కుటుంబ సభ్యులు కూడా ఇదే వృత్తిలో ఉండటం ఆమెకు కలిసి వచ్చింది. ఆమె తండ్రి రాజ్ అర్జున్ కథల ఎంపికలో కీలక పాత్ర పోషిస్తారని, సరైన కథలను ఎంచుకోవడంలో ఆయన చాలా కఠినంగా ఉంటారని సారా తెలిపింది. ఆయనను ఒప్పించడం అంత సులభం కాదని, కానీ యుఫోరియా కథ సారా, రాజ్ అర్జున్ ఇద్దరికీ బాగా నచ్చిందని మూవీ టీమ్ తెలిపింది. అలాగే, తన తల్లి నిరంతరం తన వెంట ఉండి, ప్రతి క్షణం మద్దతుగా నిలిచిందని, మానసిక స్థైర్యాన్ని ఇచ్చే స్తంభంలా ఉన్నారని సారా తెలిపింది. ఆమె వల్లే ఇప్పుడు ఈ స్థాయిలో ఉన్నా అని ఎమోషనల్ గా తెలిపింది సారా. అలాగే తల్లిదండ్రుల అండదండలు, వారి పేరెంటింగ్ ఈ కథకు, అందులోని యువత పాత్రలకు, సినిమాలోని కొన్ని అంశాలకు చాలా ఉపయోగపడ్డాయని చిత్ర బృందం చెప్పుకొచ్చింది.

# ఎల్లమ్మ మూవీ ఫస్ట్ ఛాయిస్ నితిన్..

## కానీ తీసేయడానికి కారణం..



టాలీవుడ్ నటుడు హర్షవర్ధన్ ఎల్లమ్మ సినిమా కోసం నితిన్ ఎంపిక, ఆపై మార్పు, తన స్నేహితుడు రాజీవ్ కనకాలతో అనుబంధం, రాజమౌళి ప్రతిభను ముందుగానే గుర్తించడం లాంటి విషయాలు పంచుకున్నాడు. రచయితలకు గుర్తింపు కరువవడం, జూనియర్ ఆర్టిస్టుల నిస్వార్థ త్యాగాలను కదిలించేలా వెల్లడించారు. టాలీవుడ్ నటుడు హర్షవర్ధన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పలు కీలక విషయాలు వెల్లడించారు. ఎల్లమ్మ సినిమాకు సంబంధించి నితిన్‌ను మొదట హీరోగా అనుకున్నారని, టైటిల్ అనౌన్స్మెంట్ కూడా జరిగిందని, అయితే ఊహించని విధంగా దేవిశ్రీప్రసాద్ రావడానికి గల కారణాలు తనకు తెలియవని హర్షవర్ధన్ వెల్లడించారు. ఆ సమయంలో నితిన్‌తో తనకు పరిచయం లేదని, గత ఆరు-ఏడు నెలలుగా కలవలేదని చెప్పారు. తన మిత్రుడు రాజీవ్ కనకాలతో తరచుగా కలవకపోయినా, కలిసినప్పుడు గంటల తరబడి ముచ్చట్లు చెప్పుకుంటామని, తమ మధ్య బలమైన స్నేహం ఉందని పేర్కొన్నారు. 1997లో రాజీవ్ కనకాలతో కలిసి ఋతురాగాలు సీరియల్‌లో తన కెరీర్ మొదలైందని హర్షవర్ధన్ గుర్తు చేసుకున్నారు. దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి శాంతినివాసం లాంటి సీరియళ్లకు దర్శకత్వం వహించిన అప్పటి నుంచే ఆయన ప్రతిభను తాను గుర్తించానని అన్నారు. పాన్ వరల్డ్ అనే పదాలు తెలియకపోయినా, రాజమౌళి ఒక గొప్ప స్థాయికి ఎదుగుతారని అప్పుడే తనకు తెలుసని హర్షవర్ధన్ వివరించారు. "శిల్పులు ఎప్పుడూ ఆగరు. విజయం అనేది డీటెయిలింగ్‌లో ఉంటుంది" అని రాజమౌళి పనితీరును అభినందించారు. తన కెరీర్‌లో బాహుబలి సినిమాలో అవకాశం వచ్చినా, మనం సినిమాకు మాటలు రాయడం కోసం నెల రోజుల సమయం కేటాయించాల్సి రావడంతో దానిని చేయలేకపోయానని తెలిపారు. మనం సినిమాకు మొదట అవకాశం వచ్చి, తర్వాత కొన్ని కారణాల వల్ల కోల్పోయి, మళ్లీ అవకాశం దక్కించుకోవడం తనకు ఆశ్చర్యం కలిగించిందని చెప్పారు. ఒక రచయితగా పోస్టర్‌పై తన పేరును చూసుకోవడం తనకెంతో గుర్తింపునిచ్చిందని, నటులకే కాకుండా రచయితలకు కూడా పేరు రావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. గుండె జారి గల్లంతయ్యిందే, మనం, గురు లాంటి చిత్రాలకు తాను రచయితగా పని చేసినప్పటికీ, చాలా మందికి ఈ విషయం తెలియదన్నారు. జంధ్యాల, విశ్వనాథ్, రాఘవేంద్ర రావు వంటి దర్శకుల గురించి గతంలో చాలా మందికి తెలియదని, మీడియా ప్రాధాన్యత పెరిగిన తర్వాతే వారికి గుర్తింపు లభిస్తోందని అన్నారు. జూనియర్ ఆర్టిస్టులకు కావాల్సింది కేవలం ఒక అవకాశం, పొట్ట నింపుకోవడం అని, ప్రొడక్షన్ ఫుడ్ అనేది వారికి ఒక భావోద్వేగమని చెప్పారు. ఒక చిన్న డైలాగ్ చెప్పేందుకు కూడా వారు ఎంతగా భయపడతారో, ఆత్మవిశ్వాసం కోల్పోతారో వివరించారు. 30-40 ఏళ్లుగా జూనియర్ ఆర్టిస్ట్‌గా కొనసాగుతూ, ఇంటికి దూరంగా, ఒంటరిగా జీవిస్తూ, వచ్చే కొద్దిపాటి డబ్బుతో సినిమాలు చూస్తూ ఆనందించే ఒక వ్యక్తి గురించి ఆయన ఉదాహరించారు.

### ఆ సినిమా కోసం

# బిచ్చగాడిని మాంత్రికుడిగా మార్చా..

## స్టార్ హీరోకు రెండేళ్లు ఒకటే డ్రస్.. కోడిరామకృష్ణ చెప్పిన ఆసక్తికర విషయాలు



కోడి రామకృష్ణ పేరు తెలియని సగటు తెలుగు సినీ ప్రేక్షకుడు ఉండడనడంలో ఎలాంటి సందేహం ఉండదు. భక్తి ప్రధాన చిత్రాలకు తనదైన గ్రాఫిక్స్ సొబగులు అద్ది ఆ కాలంలోనే ప్రేక్షకులను మెస్మరైజ్ చేసిన దర్శకుడు కోడి రామకృష్ణ. కేవలం తెలుగుకే పరిమితం కాకుండా దాదాపు అన్ని భారతీయ భాషల్లో సినిమాకు దర్శకత్వం వహించి గొప్ప పేరు సంపాదించుకున్నారాయన. సినిమా ఇండస్ట్రీలో దివంగత దర్శకుడు కోడిరామకృష్ణ చెరగని ముద్ర వేశారు. ఎన్నో అద్భుతమైన సినిమాలు తెరకెక్కించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇక మెగాస్టార్ చిరంజీవి నటించిన అంజి చిత్రం దర్శకుడు కోడి రామకృష్ణ జీవితంలో ఒక గొప్ప స్మారకం అని, ఎప్పటికీ గుర్తుండిపోయే గొప్ప వెంచర్ అని కోడి రామకృష్ణ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ చిత్రం ఊహించినంత కమర్షియల్ విజయం సాధించనప్పటికీ, దాని నిర్మాణ విలువలు, కష్టం అసాధారణమైనవి అని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌కు ప్రధాన క్రెడిట్ నిర్మాత శ్యామ్ ప్రసాద్ రెడ్డికి దక్కుతుందని రామకృష్ణ అన్నారు.. చిరంజీవి డేట్స్ ఇచ్చినప్పుడు ఒక సాధారణ కమర్షియల్ సినిమా చేయమని సలహా ఇచ్చినా, శ్యామ్ మాత్రం చిరంజీవి గారిని గ్రాఫిక్స్ సినిమాకు ఒప్పించారని కోడిరామకృష్ణ తెలిపారు. గ్రాఫిక్స్ సినిమా చిరంజీవి లాంటి స్టార్‌తో చేయడం ఎంత కష్టమో వివరించినప్పుడు, చిరంజీవి స్వయంగా "నువ్వు కంగారు పడకు. నేను కొత్త ఆర్టిస్ట్ లా చేస్తాను, ఎన్ని రోజులైనా చేస్తాను, బట్ నా మీద గ్రాఫిక్స్ సినిమా తీయాలి" అని అన్నారు. ఈ సినిమా కథాంశం కూడా అత్యంత సంక్లిష్టమైనదని, కేవలం గ్రాఫిక్సే కాకుండా, కథాపరంగా కూడా చాలా శ్రమించి రూపొందించాం అని కోడి రామకృష్ణ వివరించారు. ఒక చిన్న షాట్‌లో 120 కాంప్లికేటెడ్ షాట్స్ ఉండేవని ఆయన తెలిపారు. అంజి సినిమా నిర్మాణానికి దాదాపు ఐదేళ్ల సుదీర్ఘ సమయం పట్టింది. గ్రాఫిక్స్ పనులు సింగపూర్, ఒడిశా, మలేషియా, అమెరికా వంటి వివిధ దేశాల్లో ఏకకాలంలో జరిగాయి. క్లైమాక్స్ సన్నివేశాల కోసం చిరంజీవి రెండేళ్లపాటు ఒకే డ్రెస్సును ధరించాల్సి వచ్చిందని, గ్రాఫిక్స్ మార్కులు మారకూడదనే ఉద్దేశంతో దుస్తులను ఉతకడానికి కూడా అవకాశం ఉండేది కాదని ఆయన అన్నారు. చిరంజీవి ప్రతి షాట్ కోసం కొత్త నటుడిలా సహకరించారని కోడిరామకృష్ణ అన్నారు. చిరంజీవిని ఒరేయ్ అని పిలిచే పాత్రకు నాగబాబును ఎంపిక చేసి, ఆయనకు వృద్ధుడి వేషం వేయించారు. అలాగే, సినిమాలో మాంత్రికుడి పాత్ర కోసం ఎల్.వి. ప్రసాద్ ఐ హాస్పిటల్ దగ్గర ఉండే ఒక బెగ్గర్‌ను ఎంపిక చేసి నటింపచేశారట. మహేష్ బాబు సతీమణిని (నమ్రతా శిరోద్కర్) ఈ చిత్రంలోనే తొలిసారిగా పరిచయం చేశామని దర్శకుడు పేర్కొన్నారు. సినిమా విడుదలైనప్పుడు భారీ అంచనాలకు తగ్గట్టుగా ఫలితాలు రాకపోయినా, కోడి రామకృష్ణకు దర్శకుడిగా మాత్రం ఈ సినిమా గొప్ప సంతృప్తినిచ్చిందని తెలిపారు. అంజి చిత్రం ప్రేక్షకుల మన్నన పొందిందని, చూడగా చూడగా చూడగా అంజి అనేది చరిత్రలో బెన్-హర్ లాగా, అలాంటి గొప్ప సినిమా అయ్యింది ఈ రోజు అని ఆయన అన్నారు.






VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com